సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
ఆదివారం, 18 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 139
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## నేడు జేఈఈ అడ్వాన్స్డ్ 2025 పరీక్ష

అడ్మిట్ కార్డు, ఒరిజినల్ ఐడీ ప్రూఫ్ తప్పనిసరి
ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ,మే17(సాక్ష్యం): దేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటీల్లో ప్రవేశానికి నిర్వహించే మెయిన్స్ పరీక్షలు ఇప్పటికే ముగిశాయి. ఇక అత్యంత కీలకమైన అడ్వాన్స్డ్ పరీక్ష రేపు జరగనుంది. ఇందులో ఉత్తీర్ణత ఆధారంగా బీటెక్, ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ కోర్సుల్లో ప్రవేశం ఉంటుంది. ఈ పరీక్ష నేడు జరగనుంది.

మిగతా 2 లో..



## నీట్ యూజీ 2025 ఫలితాలకు బ్రేక్..!

స్టే విధించిన మద్రాస్ హైకోర్టు

న్యూఢిల్లీ,మే17(సాక్ష్యం): దేశవ్యాప్తంగా లక్షలాది విద్యార్థులు ఎదురు చూస్తున్న నీట్ యూజీ 2025 పరీక్ష ఫలితాల విడుదలకు బ్రేక్ పడింది. మే 4వ తేదీన జరిగిన పరీక్ష ఫలితాల కోసం విద్యార్థులు ఎదురు చూస్తున్న తరుణంలో అటు ఇండోర్, ఇటు మద్రాస్ హైకోర్టు ఫలితాలు నిలుపుదల చేశాయి.

మిగతా 2 లో..

దేశానికి మహిళా శక్తి అంటే ఏంటో చూపించింది కాంగ్రెస్ పార్టీనేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాంకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలు సంస్థలతో వీహబ్ చేసుకున్న ఎంఓయూలకు సంబంధించిన పత్రాలను ఆయా కంపెనీల ప్రతినిధులకు అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ మహిళా శక్తిని తక్కువ అంచనా వేయదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భారత మహిళా శక్తి ఏంటో ఇందిరాగాంధీ చూపించారని, సోనియా గాంధీ సుదీర్ఘంగా పార్టీని నడిపి తన సమర్థతను నిరూపించుకున్నారని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల మహిళలు రాష్ట్రంలో ఎక్కడి వెళ్లాలన్నా, సునాయాసంగా వెళ్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. వారివల్ల ఆర్టీసీ లాభాల్లోకి వెళ్లిందన్నారు. పాఠశాలలు, పిల్లలకు యూనిఫాంలు ఇలా ప్రతీది మహిళల చేత సమర్థవంతంగా నడుస్తోందని వివరించారు.

# మహిళా శక్తి దేశానికి అండే

## మహిళలే దేశానికి ఆదర్శం

- అందుకు ఇందిరాగాంధీ నిదర్శనం
- దేశాన్ని గెలిపించిన శక్తి.. మహిళా శక్తి
- మహిళలకు అండగా నిలబడతా
- కోటీశ్వరులను చేయాలన్నదే నా లక్ష్యం
- మహిళలు ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నారు
- వీ హబ్ వుమెన్ యాక్సిలరేషన్‌లో సీఎం రేవంత్



హైదరాబాద్,మే17(సాక్ష్యం): మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్‌లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..కోటిమంది మహిళలు కోటీశ్వరులు అయితే, ఆర్థికంగా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసుకొచ్చాం. ఆడబిడ్డలకు రూ.500కే సిలిండర్ అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే

మిగతా 2 లో..

## పాక్ దుర్నీతిని ఎండగట్టేందుకు

# దౌత్యనీతి

- విదేశాలకు వివరించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం
- ఏడుగురు ఎంపీలతో ఏడు బృందాలు ఏర్పాటు
- శశిథరూర్, కనిమోళి, సుప్రియా సూలెలకు చోటు
- థరూర్ పేరును కావాలనే ఎంపిక చేసిన ప్రభుత్వం



న్యూఢిల్లీ,మే17(సాక్ష్యం): భారత్‌పై ఉగ్రవాదాన్ని ఉసిగొల్పుతోన్న పాకిస్థాన్‌ను అంతర్జాతీయంగా ఏకాకిని చేసేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్‌పై తీసుకుంటున్న దౌత్య చర్యల్లో భాగంగా విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం కొందరిని ఎంపిక చేసింది. వీరంతా వివిధ దేశాలకు వెళ్లి పాక్ ఉగ్ర కుట్రలను వివరిస్తారు. ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ ప్రతినిధుల బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు ఎంపీల పేర్లను శనివారం కేంద్రం ప్రకటించింది. వీరిలో కాంగ్రెస్ నుంచి సీనియర్ నాయకుడు శశిథరూర్ ఉన్నారు. ఈ ఏడుగురిలో ఎంపీలు శశిథరూర్ (కాంగ్రెస్),

మిగతా 2 లో..



## త్వరలో తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు

- సీఎంతో నోబెల్ గ్రహీత అభిజిత్ భేటీ
- బోర్డులో భాగస్వామి కావాలసిందిగా రేవంత్ అభ్యర్థన
- ఆదాయం పెంచే మార్గాలు చెప్పండి
- అభిజిత్ బెనర్జీ సలహాలు అడిగిన సీఎం

హైదరాబాద్,మే17(సాక్ష్యం): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆర్థికశాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. త్వరలో తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్టు- చెప్పారు. ఈ బోర్డులో భాగస్వామ్యం కావాలని అభిజిత్ బెనర్జీని కోరగా.. అందుకు ఆయన అంగీకరించారు. ఫ్యూచర్ సిటీలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని సలహా ఇచ్చారు.
ఆర్థిక శాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన పథకాలు, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై కాసేపు ముచ్చటించారు. శనివారం బంజారాహిల్స్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్

మిగతా 2 లో..

## డ్రగ్స్ కట్టడిలో తెలంగాణ అగ్రస్థానం

పోలీసులకు సీఎం రేవత్ అభినందనలు
సీపీ ఆనంద్‌కు సీఎం రేవంత్ అభినందనలు



హైదరాబాద్,మే17(సాక్ష్యం): డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం సాధించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉందని చెప్పారు. ఈ ఘనత సాధించిన హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్,

మిగతా 3 లో..




## ఆపరేషన్ సిందూర్ గ్రాండ్ సక్సెస్

- సైనికులకు సెల్యూట్ చేస్తున్నా..
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య
- హైదరాబాద్‌లో బీజేపీ తిరంగా యాత్ర

హైదరాబాద్,మే17(సాక్ష్యం): పాక్, పీవోకేలోని టెర్రరిస్టు స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. పహల్గాం టెర్రరిస్ట్ ఎటాక్‌కు ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గ్రాండ్ సక్సెస్ అయిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా తిరంగా విజయ యాత్ర చేపట్టాని బీజేపీ పిలుపునిచ్చింది. హై కమాండ్ పిలుపు మేరకు తెలంగాణ బీజేపీ యూనిట్ శనివారం హైదరాబాద్‌లో తిరంగా యాత్ర చేపట్టింది. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీకి హాజరైన వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. మనది శాంతి కోరుకునే దేశమని.. భారత్ ఎప్పుడూ ఏ దేశం మీద

మిగతా 3 లో..

### తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు

కరీంనగర్ వేదికగా కేసీఆర్ ఉద్యమ పిలుపు
అదో చారిత్రక సన్నివేశమన్న కేటీఆర్

2 లో

### త్వరలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ

- మెట్రో ఛార్జీల పెంపును పరిశీలిస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి
- హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్ష

3 లో



## రామోజీ ఫిల్మ్ సిటీలో ముద్దుగుమ్మల సందడి



హైదరాబాద్,మే17(సాక్ష్యం): ప్రపంచ ప్రఖ్యాతగాంచిన రామోజీ ఫిల్మ్ సిటీని ప్రపంచ సుందరీమణులు సందర్శించారు. వివిధ దేశాలకు చెందిన 108 మందితో కూడిన అందాలభామల బృందం ఫిల్మ్ సిటీలో పర్యటిస్తోంది. ముందుగా ఎంట్రన్స్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ సైనేజ్ వద్ద అందాలభామలు గ్రూప్ ఫొటో దిగారు. విదేశీ భామలకు రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రతినిధులు, అధికారులు సంప్రదాయ పద్ధతిలో ఘనస్వాగతం పలికారు. తెలుగువారి సంప్రదాయపద్ధతిలో గంధం పూసి, పన్నీరు చల్లి చిత్రనగరిలోకి ఆహ్వానించారు.అనంతరం ఫిల్మ్‌సిటీ అందాలను తిలకిస్తూ విదేశీ ముద్దుగుమ్మలు మైమరిచిపోతున్నారు. కనువిందు చేసే కమనీయ కట్టడాలు, ప్రకృతి రమణీయతకు నెలవైన రామోజీఫిల్మ్ సిటీలో భామలు సందడి చేస్తున్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పర్యాటకధామం రామోజీ ఫిల్మ్ సిటీలో మిస్ వరల్డ్ పోటీదారుల పర్యటనతో సందడి వాతావరణం నెలకొంది.అనంతరం ప్రత్యేక

మిగతా 3 లో..

# సంపాదకీయం

## పాక్ ఆక్రమి కాశ్మీర్ పోరు చేపట్టాలి !

కాశ్మీర్ లేకుంటే పాక్ బతుక జాలదు. రాజకీయాల్లో రాణించాలంటే కాశ్మీర్ అంశం కావాలి. కాశ్మీర్ అంశం లేకుంటే మిలిటరీని పట్టించుకోరు. కాశ్మీర్ లేకుంటే ఉగ్రవాదులు మనజాలరు. ఇన్నిరకాలుగా కాశ్మీర్‌తో పాక్ రాజకీయాలు ముడిపడి ఉన్నాయి. దీనంతటికీ విభజన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోక పోవడం, కాశ్మీర్ విషయంలో నెహ్రూ అనుసరించిన మెతకవైఖరి కూడా కారణం. ఆ తరవాత అధికారం చేపట్టిన కాంగ్రెస్ దీనిని కొనసాగించడం వల్ల కూడా కాశ్మీర్ రావణ కాష్టంలా మారింది. భారత్‌లో అలజడి సృష్టించేందుకు పాక్ చేస్తున్న ప్రయత్నాలు ఈ నాటివి కాదు. భారత్ నుంచి విడివడ్డ నాటి నుంచి అంటే 1947 నుంచి కుట్రలు పన్నుతూనే ఉంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించి తీవ్రవాదులను దేశం దాటించాలని అక్కడి సైన్యం చూస్తోంది. సరిహద్దుల్లో తీవ్రవాదలును చొప్పించేందుకు సిద్దంగా ఉన్న పాక్ సైన్యం కాల్పుల ద్వారా తరచూ దృష్టి మరల్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. సరిహద్దులో పాకిస్థాన్ పదేపదే కాల్పులకు తెగబడుతున్న తీరు దాని కుత్సిత బుద్దికి నిదర్శనంగా చెప్పుకోవాలి. పాక్‌కు మాటల తో సమాధానం చెప్పలేమని గతానుభవాలను బట్టి తెలుసుకోవాలి. పాక్‌లో అంతర్గ సంక్షోభాలు వచ్చిన ప్పుడల్లా ఇలా భార్‌తపైకి దాడులకు దిగుతారు. పాకిస్తాన్ ప్రజలను రెచ్చ గొట్టేందుకే కాశ్మీర్ విషయంలో ఎప్పుడూ వివాదం సృష్టిస్తూనే ఉంటారు. ఆక్రమిత కాశ్మీర్ ఇప్పటికీ ఈ సమస్య రాజుకుంటూనే ఉంది. దౌత్య పరంగా తప్పటడుగుల వేయడంతో భారత్‌కు తిప్పలు తప్పలేదు. ఇప్పటికైనా మోడీ దీని పరిష్కారాన్ని చేతల్లోకి తీసుకోవడం ద్వారా శాశ్వత పరిష్కారానికి తెగువ చూపారు. కాశ్మీర్‌లో జరుగుతన్న హింసాకాండ వెనక పాక్ ప్రోద్బలం నిరంతరాయంగా సాగడానికి కాంగ్రెస్ పాలకులు దోహదపడ్డారు. అందుకే 370 ఆర్టికల్ తరవాత కాశ్మీరీల్లో ఇప్పుడిప్పడే ఆత్మస్థయిర్యం వచ్చింది. బతకాడానికి అవకాశాలు వచ్చాయి. ఇంతకాలం ఉగ్రవాదులకు భయపడి బతికే వారు. ఇప్పుడే అక్కడా స్వేచ్ఛా పవనాలు వీచాయి. ఈ క్రమంలో దీనిని తట్టుకోలేని పాక్పహల్గామ్ దాడితో మళ్లీ చిచ్చు రగిల్చే ప్రయత్నం చేసింది. అయితే దీనికి ప్రభుత్వం దీటైన జవాబివ్వడం ద్వారా గతంలో లాగా మీ ఆటలు సాగవని మోడీ ప్రభుత్వం తేల్చిచెప్పింది. 370 ఆర్టికల్ రద్దు తరవాత ప్రశాంతంగా ఉంటున్న కాశ్మీర్‌లో ఈ మధ్యకాలంలో మళ్లీ ఉగ్రవాదుల బరితెగింపు మొదల య్యింది. పాక్‌లో ప్రభుత్వం మారినా పరిస్థితి మారలేదనడానికి ఇది నిదర్శనం. అడపాదడపా హిందువులు లక్ష్యంగా ఉగ్రమూకలు కాల్పులకు తెగబడుతూ ..పహల్గాం ద్వారా రక్తపుటేరులు పారించారు. కాశ్మీర్‌లో ప్రత్యేక హోదాను అడ్డం పెట్టుకుని అక్కడ రాచరికం అనుభవించిన అబ్దుల్లాలో, ముఫ్తీలు కూడా కాశ్మీర్‌లో తమ పెత్తనం కొనసాగేలా చూస్తుంటారు. కాశ్మీర్‌లో ఇప్పటికే 75శాతం పండిట్లను ఊచకోత కోసారు. ఉన్నవారు ఊరు విడిచి వెళ్లిపోయారు. దేశంలో ఎక్కడో ఓ చోట తలదాచుకుంటున్నారు. అయినా వారికి న్యాయం చేయాలన్న జ్ఞానం ఈ నేతలకు లేదు. కాశ్మీర్‌లో శాంతియుత పరిస్థితులు నెలకొనడం అత్యావశ్యకం. అక్కడి అమాయక ప్రజలు ఉగ్రమూకల కారణంగా జీవితాలు కోల్పోరాదు. వారు ఏ మతం వారైనా సామాన్యులే అన్న విషయం గుర్తించాలి. అందుకే ఇక కాశ్మీర్ విషయంలో తేలాల్సింది పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య మాత్రమే. దీనిని అంతర్జాతయ సమస్యను చేయడం ద్వారా పాక్ పీచమణచాలి. కాశ్మీర్‌పై నానాయాగీ చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటూ భారత్‌ను చికాకు పెట్టే పాక్ కుతంత్రాలకు దీటుగా కఠినంగా జవాబివ్వాలి. పాక్ ఆక్రమిత కాశ్మీరీలు కూడా అక్కడ అణచివేతకు వ్యతిరేకంగా పోరాడుతు న్నారు. తమను భారత్ కాశ్మీర్‌లో కలపాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ సమయంలో 370 ఆర్టికల్ రద్దు తరవాత పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజలు స్వచ్ఛందగా అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పారు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులకు కృషి చేస్తూనే ఆక్రమిత కాశ్మీర్ స్వాధీనానికి అడుగులు వేయాలి. పాక్‌ను దెబ్బ కొడుతూనే పివోకెను స్వాధీనం చేసుకోవాలి. ఆపరేషన్ సిందూర్ ఆగిపోలేదు కనుక ఏ మాత్రం తేడా వచ్చినా పాక్‌ను దెబ్బకొడుతూనే ఉండాలి. అలాగే దేశం యావత్తూ కేంద్రం తీసుకుంటున్న చర్యలు స్వాగతించాలి. జమ్మూ-కశ్మీర్ అంశంపై భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ స్వరాన్ని పెంచి, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లక్ష్యంగా నినదించాలి. నిజానికి తమ అజెండా ఇక పాక్ ఆక్రమిత కాశ్మీర్ అని చెప్పడం ద్వారా సమస్యపై పాక్‌కు సవాల్ విసిరారు. కేంద్రం ఈ విషయంలో స్పష్టత ఇచ్చింది. ఉగ్రవాదం, పివోకెలే తమ అజెండా అని తేల్చింది. ఇంతకాలం కాశ్మీర్ సమస్యను అడ్డుగా పెట్టి అరాచకం చేస్తున్న పాక్‌కు కనువిప్పు కలిగించాలి. ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని ఆపనంత కాలం పాకిస్థాన్‌తో చర్చలు అసాధ్యమని ఆపరేషన్ సిందూర్ తరవాత భారత్ స్పష్టం చేయడంతో పాటు, పాక్ కుతంత్రాలను ప్రపంచానికి తెలియచేసారు. ఒకవేళ పాక్‌తో చర్చలు జరపాల్సి వస్తే అవి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) పైనే ఉంటాయని తేల్చి చెప్పారు. ఇది కాక మరో అంశంపై సంప్రదింపులు ఉండబోవని కుండబద్దలు కొట్టారు. ఉగ్రవాదం ద్వారా భారత్‌ను అస్థిరపరిచి విచ్ఛిన్నం చేయాలని పాక్ కుట్ర పన్నుతోందని ప్రపంచం యావత్తూ గుర్తించిన నేపథ్యంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఎజెండాగా పనిచేయాలి. 370 రద్దు తర్వాత ఇప్పుడు పీవోకే ప్రజలు భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. పాక్ అక్రమ కబ్జా నుంచి పీవోకేకి విముక్తి కల్పించి, భారత్‌లో అంతర్భాగంగా మార్చాలన్న వారి కలను సాకారం చేయాలి. పీవోకే రాజధాని ముజఫరాబాద్‌ను మనం స్వేచ్ఛగా సందర్శించే రోజు రావాలని ప్రార్థిద్దాం. ఇదే క్రమంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజల అణచివేతపై పోరాడాలి. అలాగే మన కాశ్మీర్‌లో అశాంతి రాజేస్తున్న ఉగ్రమూకలను చీల్చి చెండాడాలి. పరిస్థితులు ఏమాత్రం చేయి దాటిపోకుండా భద్రతా బలగాలు కృషి చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా పాక్ తన ప్రేలాపనలు ఆపడం లేదు. మొత్తంగా కశ్మీర్‌లో పరిస్థితులను చక్కదిద్దేందుకు కొన్నేళ్లుగా కేంద్రం తీసుకున్న చర్యలు విఫలం అయ్యేలా స్థానిక నేతలు, పాక్ ప్రేరేపిత సంస్థలు పనిచేస్తూ వచ్చాయి. మరోమారు కాశ్మీర్‌లో వేలుపెట్టకుండా పాక్‌కు గట్టి బుద్ది చెప్పాలి. అలాగే కాశ్మీర్‌లో ఉగ్రమూకల ఏరివేతను మరింత సవాల్‌గా తీసుకోవాలి. అక్కడ ఉగ్రవాదులు కాలుపెట్టకుండా కఠినంగా వ్యవహరించాలి. ఉగ్రమూక లకు అండగా నిలుస్తున్న వారు ఎంతటి వారైనా బుద్ది చెప్పాలి. స్థానికమప్రజల అండ లేకుండా చేయాలి. నాయకులైతే కోర్టు బోనులో నిలబెట్టాలి. వారికి ఆశ్రయం కల్పిస్తున్న వారిని గుర్తించి వారిని కూడా ఏరిపడేయాలి.

# మహిళా శక్తి దేశానికి అండ

మొదటిపేజీ తరువాయి..

అప్పగించాం. ఈ నెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు. సెర్ప్ సభ్యుల సంఖ్యను కోటి మందికి ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కుకుంటే.. కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడి కార్డు కల్పించి మహిళలకు ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నజరానా అందించారని గుర్తుచేశారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తోందని చెప్పారు.





చేర్చాలి. కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని పలువురు దేశం విడిచి పారిపోతున్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. మహిళలే దేశానికి ఆదర్శం అని అన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలని, మహిళలకు అండగా నిలబడతానని, ఆర్థికంగా ఎదగండని రేవంత్ రెడ్డి సూచించారు. మహిళలు ఆర్థిక శిక్షణ పాటిస్తున్నారని, ఆడబిడ్డలను ప్రోత్సహించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఇస్తామని, మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడి కార్డు లభిస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశానికి మహిళలు ఆదర్శం%ొ% మహిళా శక్తి దేశానికి అండ అని నిరూపించినా ఘనత కాంగ్రెస్‌దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తికి చేయూతనిచ్చే చాలా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ఆడబిడ్డలకు అప్పగించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యార్థుల యునిఫార్మ్ కుట్టుపనిని మహిళా సంఘాలకు అప్పగించి వారికి భరోసా అందించాం. వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాలను చేసేందుకు మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నాం. అదానీ, అంబానీలకు పరిమితమైన వ్యాపారాలను మహిళలు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. శిల్పారామంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు స్టాల్స్‌ను కేటాయించాం. ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పురోగతి సాధిస్తుందని మేం నమ్ముతున్నాం. స్వయం సహాయక సంఘాల సభ్యుల సంఖ్యను కోటికి పెంచుకోవాలని కోరుతున్నా. మీ రేవంతన్నగా మీకు ప్రోత్సాహం అందిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.'దేశంలో రూ.16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టి దేశం విడిచి వెళ్లారు. కానీ ఆడబిడ్డలకు అప్పు ఇస్తే.. ఒక్క రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తున్నారు. ఆర్థిక క్రమశిక్షణ మా ఆడబిడ్డల సొంతం. ఇప్పటికే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని మహిళలకు అప్పగించాం. మీరు సమర్ధవంతంగా నిర్వహిస్తే అవసరమైతే మరో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్పత్తి చేసిన వాటినే రాష్ట్రానికి వచ్చే అతిథులకు బహుమతులుగా అందిస్తున్నాం. తెలంగాణ ఆడబిడ్డలను ప్రోత్సహించడమే మా ప్రభుత్వ విధానం. పట్టణ ప్రాంతాల్లోని మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నా. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం'అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## త్వరలో తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు

మొదటిపేజీ తరువాయి..

కంట్రోల్ సెంటర్లో జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, ఆదాయాన్ని పెంచేందుకు ఉన్న మార్గాలు, ఆర్థిక క్రమశిక్షణ, పట్టణాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టించడంతో పాటు తదితర అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. శతాబ్దాల చరిత్ర ఉన్న హైదరాబాద్ విజన్ ను, ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆయనకు వివరించారు. తెలంగాణకు సంబంధించిన విశిష్టతను, ఇక్కడున్న అనుకూలతలను ప్రపంచమంతటా చాటిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతుల సాధికారత, యువతకు ఉద్యోగాలతో పాటు స్కిల్ డెవెలప్మెంట్ దిశగా ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక చర్యలను ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు- చేయనున్న తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డులో భాగస్వామ్యం పంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అభిజిత్ బెనర్జీని ఆహ్వానించారు. భవిష్యత్తు విజన్ రూపకల్పనలో ఇతర ప్రముఖులతో పాటు- తమ అనుభవాలను పంచుకోవాలని కోరారు. గొప్ప విజన్ తో ముందుకు సాగుతున్నారని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు బోర్డులో చేరడానికి సమ్మతించారు. పోలీస్, మున్సిపల్ శాఖల్లో ట్రాన్స్జెండర్ల నియామకం, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెక్టార్ గా అభివృద్ధి చేసే ప్రణాళికను ఎంచుకోవటం, స్కిల్ యూనివర్సిటీ-, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయటం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతకు అద్దం పట్టిందని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రిని అభినందించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. అత్యాధునిక సాంకేతికత, సోషల్ మీడియా, మార్కెటింగ్ నైపుణ్యాలతో వారిని వృద్ధి చేయాలన్నారు.



## నేడు జేఈఈ అడ్వాన్స్డ్ 2025 పరీక్ష

మొదటిపేజీ తరువాయి..

దేశవ్యాప్తంగా వివిధ ఐఐటీల్లో ప్రవేశానికి జేఈఈ అడ్వాన్స్డ్ 2025 పరీక్ష అత్యంత కీలకం. దేశంలోని వివిధ నగరాల్లో జరగనుంది. ఈ పరీక్ష రెండు పేపర్లుగా ఉంటుంది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్ 1 ఉంటే మధ్యాహ్నం 2.20 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 2 ఉంటుంది. రెండు పేపర్లు తప్పనిసరిగా రాయాల్సి ఉంటుంది. ఈ



రెండు పరీక్షల్లో లభించిన పర్సెంటైల్ ఆఫ్ మార్క్స్ ఆధారంగా ఐఐటీల్లో అడ్మిషన్ ఉంటుంది. అయితే ఈ సందర్భంగా విద్యార్థులకు కొన్ని కఠినమైన నియమ నిబంధనలు ఉంటాయి. విద్యార్థులు ఈ నిబంధనలు తప్పకుండా పాటించాల్సి ఉంటుంది. అడ్మిట్ కార్డు, ఒరిజినల్ ఐడీ ప్రూఫ్ తప్పనిసరి. ఆధార్ కార్డు లేదా పాస్‌పోర్ట్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఓటర్ ఐడీ వంటివి అవసరం. ఈ గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి తీసుకెళ్లకపోతే అనుమతించరు. అంతేకాకుండా ఒక్క నిమిషం ఆలస్యమైనా లోపలకు అనుమతించరు. ఎన్టీఏ ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తుంటుంది. ఇది దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి.డిజిటల్ లేదా అనలాగ్ వాచీలు, రింగ్స్, ఇయర్ రింగ్స్, నోస్ రింగ్స్, చైన్లు, నెక్లెస్, పెండెంట్, బ్యాడ్జీలు, హెయిర్ పిన్నులు అనుమతించరు. అందుకే ఇవి ధరించకుండా ఉండాలి. పరీక్ష కేంద్రానికి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు తీసుకెళ్లకూడదు.

## నీట్ యూజీ 2025 ఫలితాలకు బ్రేక్..!

మొదటిపేజీ తరువాయి..

దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ప్రైవేటు వైద్య విద్యా కళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ యూజీ 2025 పరీక్ష మే 4న జరిగింది. అయితే ఓ పరీక్ష కేంద్రంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో అధికారులు విఫలం కావడంతో 13 మంది విద్యార్థులు మద్రాస్



హైకోర్టును ఆశ్రయించారు. పరీక్ష నిర్వహణ, నిజాయితీ, చిత్తశుద్ధి, సమగ్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పిటీషన్‌ను విచారణకు స్వీకరించిన మద్రాస్ హైకోర్టు తక్షణం నీట్ యూజీ 2025 ఫలితాలు నిలిపివేయాలని ఆదేశించింది. విచారణను జూన్ 2కు వాయిదా వేసింది. ఇటీవల మధ్యప్రదేశ్ హైకోర్టుకు చెందిన ఇండోర్ బెంచ్ కూడా నీట్ యూజీ 2025 ఫలితాలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. అటు మద్రాస్ హైకోర్టు, ఇటు ఇండోర్ హైకోర్టు నీట్ యూజీ 2025 ఫలితాలపై బ్రేక్ వేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది.

## పాక్ దుర్నీతిని ఎండగట్టేందుకు దౌత్యనీతి

మొదటిపేజీ తరువాయి..

రవిశంకర్ ప్రసాద్(భాజపా), బైజయంత్ పాండా (భాజపా) సంజయ్ కుమార్ ఝా(జేడీయూ), కనిమొళి (డీఎంకే), సుప్రియా సూలే (ఎన్సీపీ -ఎస్పీ), శ్రీకాంత్ శిందే (శివసే)లు ఉన్నారు. వీరంతా విదేశాల్లో భారత బృందాలకు నాయకత్వం వహించనున్నట్లు కేంద్రం వెల్లడించింది. వీరి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన మొత్తం ఏడు గ్రూపులు 10 రోజుల వ్యవధిలో ఐదు దేశాలకు వెళ్తాయి. ఈవిషయంపై కేంద్ర ప్రభుత్వం విపక్షాలతో చర్చలు జరిపి బృంద సభ్యులను ఎంపిక చేసింది. వీరు మే 22న విదేశాలకు బయలుదేరి జూన్ మొదటివారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని.. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నట్లు సమాచారం. ఈ బృందాలు ముఖ్యంగా ఐదు అంశాలను ప్రపంచ దేశాలకు వివరించ నున్నారు. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు, పాక్ బెదిరింపులకు ధీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ఎలా చేపట్టిందో వివరించడం, భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత ఇవ్వనున్నారు. అలాగే ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని స్పష్టతనివ్వడం చేస్తారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ..ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నో ఏళ్లుగా పాకిస్థాన్ అనుసరిస్తున్న పాత్రను.. దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును కూడా ఈ సందర్భంగా వివరించడం జరుగుతుంది. పహల్గాం



ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్.. పాక్‌పై అనేక దౌత్య చర్యలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం రద్దు, పాక్ పౌరులను తిరిగి స్వదేశానికి పంపడం, వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవడం వంటి చర్యలు చేపట్టింది. అనంతరం ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడులు చేసి, ధ్వంసం చేసింది. ఈ క్రమంలోనే ఆపరేషన్ సిందూర్‌పై కేంద్రం విదేశాల రాయబారులు, మంత్రులకు ప్రత్యేక వివరణ ఇచ్చింది. ఆ ప్రతినిధుల బృందాలకు ఏడుగురు ఎంపీలు నాయకత్వం వహిస్తుండగా.. వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశిథరూర్ కూడా ఉన్నారు. అయితే కాంగ్రెస్ పంపిన జాబితాలో అసలు థరూర్ పేరు లేకపోవడం గమనార్హం. పాక్‌ను ఎండగట్టేందుకు పంపే బృందం కోసం పేర్లు పంపాలని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మే 16న కాంగ్రెస్‌ను కోరగా, అదేరోజున కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ నాలుగు పేర్లు పంపారు. వారిలో కేంద్ర మాజీ మంత్రి ఆనంద్ శర్మ, రాజ్యసభ ఎంపీ డాక్టర్ సయ్యద్ నజీర్ హుస్సేన్, లోక్‌సభ ఎంపీ రాజా బ్రార్, మరో నేత గౌరవ్ గొగొయ్ ఉన్నారని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ జాబితాలో థరూర్ పేరు లేదు. అయితే శనివారం కేంద్రం విడుదల చేసిన తుది జాబితాలో వారి పేర్లేవీ లేవు. కానీ తిరువనంతపురం ఎంపీ శశిథరూర్‌కు మాత్రం అనూహ్యంగా చోటు- దక్కింది. ఇటీవలి పరిణామాలపై దేశం విధానాన్ని వివిధ దేశాలకు వివరించేందుకు వెళ్తున్న బృందానికి నాయకత్వం వహించడం గౌరవంగా భావిస్తున్నాను. దేశ ప్రయోజనాలతో ముడిపడిన సందర్భాల్లో అక్కడ నా అవసరం ఉంటే.. నేను అందుబాటులో ఉంటా. జైహింద్ అని థరూర్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.

## డ్రగ్స్ కట్టడిలో తెలంగాణ అగ్రస్థానం

మొదటిపేజీ తరువాయి..

ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు కృషి చేస్తున్న ప్రతి పోలీసుకు మద్దతుగా ఉంటామన్నారు. ప్రపంచానికే తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఎక్సలెన్స్ ఇన్ యాంటీ నార్కొటిక్స్ అవార్డును అందుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసారు. దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ పోలీస్ సమ్మిట్‌లో అవార్డు అందుకున్న సీపీ దానిని సిఎంకు వివరించారు.. 138 దేశాలతో పోటీ-పడి ప్రపంచంలోనే తెలంగాణ నంబర్ వన్ గా నిలవడంపై సీవీ ఆనంద్ ను సిఎం రేవంత్ అభినందించారు. ఈ సందర్భంగా నగర పోలీసులను సిఎం అభినందించారు. ఇలాగే ముందుకు సాగాలన్నారు.



## తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు

### కరీంనగర్ వేదికగా కేసీఆర్ ఉద్యమ పిలుపు

### అదో చారిత్రక సన్నివేశమన్న కేటీఆర్

హైదరాబాద్,మే17(సాక్ష్యం): దశాబ్దాలపాటు- దగాపడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా ప్రత్యేక రాష్ట్ర సాధనకు పునాది వేసిన తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. కరీంనగర్ వేదికగా ఉద్యమ రథసారథి కేసీఆర్ ఆనాడు పూరించిన సమరశంఖం ఢిల్లీ వరకూ ప్రతిధ్వనించిన అపూర్వ సందర్భమది అని పేర్కొన్నారు. తెలంగాణ నలువైపుల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన ఆ జనప్రవాహం.. ఓ సముద్రాన్నే తలపించిన చారిత్రక సన్నివేశమది. తెలంగాణ వచ్చేదా సచ్చేదా అని ఎంతో మంది అడుగడుగునా అవమానించినా, రకరకాలుగా అవహేళన చేసినా వెన్నుచూపని ఆ ధీరోదాత్తుడి సంకల్పం ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే ఓ చెరగని సంతకం. ఒక అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ, ఒక్కరితో మొదలైన ఆనాటి ప్రయాణం అనుకున్న గమ్యాన్ని ముద్దాడటమే ఒక చారిత్రక విజయమైతే.. ఇక ఉద్యమ నాయకుడే ఉత్తమ పాలకుడై, సాధించిన తెలంగాణను పదేళ్లలోనే దేశానికే దారిచూపి దీపస్తంభంలా తీర్చిదిద్దిన ఆ దార్శనికత.. ప్రతి తెలంగాణ బిడ్డకు ఎప్పటికీ గర్వకారణం అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. జై తెలంగాణ.. జై కేసీఆర్ అని కేటీఆర్ వివరించారు.



## ముంబైలో ఇద్దరు ఐసిస్ ఉగ్రవాదుల పట్టివేత

### ఛత్రపతి విమానాశ్రయంలో పట్టుకున్న ఎన్ఐఏ
### కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవేట

ముంబై,మే17(సాక్ష్యం): పహల్గాం ఘటన నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట కొనసాగుతోంది. తాజాగా ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇద్దరు ఐసిస్ అనుమానిత ఉగ్రవాదులను జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు అరెస్ట్ చేశారు. ఇండోనేషియాలోని జకార్తా నుంచి భారత్‌కు వచ్చిన ఐసిస్ సభ్యులు అబ్దుల్లా ఫయాజ్ షేక్ అలియాస్ డైపర్‌వాలా, తల్హా ఖాన్‌లను అరెస్టు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి విమానాశ్రయంలోని టెర్మినల్ 2 వద్ద వీరు అనుమానాస్పదంగా తచ్చాడుతుండడంతో ఇమిగ్రేషన్ బ్యూరో అధికారులు అడ్డుకున్నారు. ఐసిస్ స్లీపర్ సెల్ విభాగంతో వీరికి సంబంధాలు ఉన్నట్లు- గుర్తించామన్నారు. తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఇద్దరు నిందితులను ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరచనున్నారు. 2023లో మహారాష్ట్రలోని పుణేలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైసెస్ (ఐఈడీలు) తయారీ, పరీక్షలకు సంబంధించిన కేసులో స్థానిక పోలీసులు ఇప్పటికే వీరిని గాలిస్తున్నట్లు సమాచారం. అప్పట్లో వీరు భారత్‌లో ఉన్న స్లీపర్ సెల్స్‌తో దేశంలో ఉగ్ర కుట్రలకు ప్రణాళికలు రచించినట్లు వెల్లడించారు. అదే ప్రదేశంలో స్లీపర్ సెల్స్‌కు బాంబు తయారీ శిక్షణ వర్క్‌షాప్‌ను నిర్వహించారని అధికారులు తెలిపారు. వారిని పట్టుకోవడానికి సమాచారం ఇచ్చిన వారికి ఒక్కొక్కరికి రూ.3 లక్షల నగదు బహుమతిని కూడా ప్రకటించినట్లు- తెలుస్తోంది. గత రెండేళ్లుగా పరారీలో ఉన్న వీరు భారత్-పాక్ ఉద్రిక్తతల సమయంలో ముంబయికి రావడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్ఐఏ అధికారులు పేర్కొన్నారు. వీరితో కలిపి ఇప్పటివరకు 10మంది ఐసిస్ సభ్యులను అదుపులోకి తీసుకున్నట్లు- తెలిపారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలనే భారత ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చడం కోసం ఎన్ఐఏ తీవ్రంగా ప్రయత్నిస్తోందని అధికారులు పేర్కొన్నారు. భారత్‌లో ఐసిస్ కార్యకలాపాలను నిర్వీర్యం చేయడానికి ఏజెన్సీ చేస్తున్న ప్రయత్నాలలో ఈ అరెస్టులు ఒక ప్రధాన ముందడుగని తెలిపారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఎన్ఐఏ బృందాలు ఉగ్రవాదుల జాడ కోసం జమ్మూకశ్మీర్ అంతటా జల్లెడ పడుతున్నాయి. శనివారం స్థానిక అధికారులతో కలిసి ఉత్తరకశ్మీర్‌లోని కుప్వారా, శ్రీనగర్, గండర్‌బాల్, బారాముల్లా సహా 10 ప్రదేశాల్లో సోదాలు చేపట్టినట్లు- అధికారులు పేర్కొన్నారు. మరోవైపు పంజాబ్‌లోని బబ్బర్ ఖల్సా ఉగ్రవాద సంస్థకు చెందిన 15 ప్రదేశాలపై ఎన్ఐఏ బృందాలు దాడులు చేశాయి.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,మే17(సాక్ష్యం): పార్టీలకు అతీతంగా హైదరాబాద్ అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పనిచేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికలప్పుడు రాజకీయాలని, తరవాత అంతా అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. దేశాభివృద్ధికి ఇదే కీలకమని అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే పదవులు, రాజకీయ పార్టీలు శాశ్వతం కాదన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎస్పీఆర్ హిల్స్‌లో రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన రిజర్వాయర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ , మేయర్ విజయలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రం చెబుతోందన్నారు. మెట్రో డీపీఆర్‌ను పూర్తిస్థాయిలో కేంద్రానికి పంపలేదని.. సమగ్రంగా పంపిస్తే ఆలోచిస్తుందని చెప్పారు. ప్రజలకు ఎలా మేలు చేస్తున్నామనేది నేతలు ఆలోచించాలని తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.

## నెలాఖరులో బీఆర్ఎస్‌లో చీలిక

### ప్రతిపక్ష నేతగా హరీష్ రావును నియమిస్తారు
### జోస్యం చెప్పిన బీజేపీ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్,మే17(సాక్ష్యం): హరీష్ సహకారంతో బీఆర్ఎస్ ఎల్పీ లో చీలిక తెచ్చి ప్రతిపక్ష నేతగా కేసిఆర్ స్థానంలో హరీష్ ను నియమించడం %ౌ% ఇటు శాసనమండలిలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీల్లో చీలిక తెచ్చి మధుసూదనా చారి స్థానంలో కవితను ప్రతిపక్ష నేతను చేయడం అనే వ్యూహాలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని బీజేపీ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రకటించారు. బీఆర్ఎస్ లో తాము కేటిఆర్ చేతిలో పడుతున్న అవమానాలకు కౌంటర్ ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డితో హరీష్, కవిత చేతులు కలుపుతున్నారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ లో కీలక నేతల మధ్య రాజకీయ విభేదాలు కొద్ది రోజులుగా కొనసాగుతున్నాయే తప్ప కొలిక్కి రావడం లేదని.. రజతోత్సవ సభ నిర్వహణలో పెత్తనమంతా తండ్రీ, కొడుకులదే కావడం, కూతురు, మేనల్లుడు ప్రేక్షక పాత్రకే పరిమితమయ్యారన్నారు. కేసిఆర్ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత అనారోగ్యంతో పాటు ఇతరత్రా కారణాల వల్ల రాజకీయంగా క్రియాశీలకంగా లేరు. రజతోత్సవ సభలో మాట్లాడారే తప్ప అంత చురుగ్గా లేరు. పార్టీ నిర్వహణ బాధ్యతలను వర్కింగ్ ప్రసిడెంటు అయిన కేటిఆర్ చూస్తున్నారు. స్వయంగా కేసిఆరే పార్టీ నేతలకు కేటిఆర్ ను కలవండని చెప్తున్నారు. కవిత, హరీష్ రావులను పట్టించుకోవడం లేదని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ లో పెత్తనమంతా కేటిఆర్ దే అనే సంకేతాలను కేసిఆర్ తమ పార్టీ క్యాడరుకు ఇచ్చినట్లయింది. ఇలా అయితే పార్టీలో తమ పరిస్థితి ఏంటి అని హరీష్ రావు, కవితలు ఇద్దరూ కేసిఆర్ ను అడిగారట. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ లో అంతర్గత కుమ్ములాటలు సాగుతున్నాయని ... కవిత, హరీశ్ రావు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మీడియాలోకథనాలు వచ్చాయన్నారు. బీఆర్ఎస్ లో తనకు సరైన గుర్తింపు, గౌరవం దక్కడం లేదనేది ఎమ్మెల్సీ కవిత ఆరోపణ. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించడం, మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ప్రాంగణంలో పెట్టాలనే డిమాండుతో బీసీలను చేరదీసేలా ఎమ్మెల్సీ కవిత చేపట్టిన కార్యక్రమాలకు %దీ=ా% నుండి ఆమె ఆశించిన విధంగా మద్దతు రాలేదు. సామాజిక తెలంగాణ సాధన, మహిళా సమానత వంటి అంశాల్లో బీఆర్ఎస్ సర్కార్ విఫలమైందంటూ కవిత మాట్లడడం వ్యూహాత్మకమేనన్నారు. . కేసిఆర్ పదేళ్ల పాలనలో అవినీతి ద్వారా జమ చేసిన వేలకోట్ల సొమ్మును తన కుమారుడు కేటిఆర్ కే ఇస్తున్నారని, పదవులు, డబ్బులు అన్నీ ఆయనకే ఇవ్వడంతో కవిత తిరుగుబాటు జెండా ఎగరవేస్తున్నారని ఏలేటి చెప్పుకొచ్చారు. తన మీద కుట్రలు ఎవరు చేస్తున్నారో తెలుసని, ఆర్నెళ్లు జైల్లో ఉన్న తనను ఇంకా కష్టపెడతారా? అని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని బీఆర్ఎస్ పెద్దలు ఖండించాలని, నన్ను రెచ్చగొడితే ఇంకా గట్టిగా స్పందిస్తానని కవిత ఒక రేంజ్ లో మాట్లాడారు. కవిత మాటలను బట్టి ఆమెకు బీఆర్ఎస్ తగిన గుర్తింపు, గౌరవం దక్కడం లేదని, పార్టీలో ఇబ్బందిపడుతున్నట్టు స్పష్టమవుతోందన్నారు. తన సొంత పార్టీ బీఆర్ఎస్ పై కవిత అసంతృప్తి వ్యక్తం చేసిన మరుసటి రోజే అంటే మే 13న హరీష్ రావు తెలంగాణ భవనులోనే మీడియా సమావేశంలో బీఆర్ఎస్ అధ్యక్ష బాధ్యతలు కేటీఆర్ కు అప్పగించినా తనకు అభ్యంతరం లేదని ప్రకటించారు. కవిత చేసిన కామెంట్సుతో బీఆర్ఎస్ క్యాడరులో గందరగోళం నెలకొంటోందని గ్రహించిన కేసిఆర్, దానిని తగ్గించాలనే ఆలోచనతో, కవిత మాదిరిగా హరీష్ అసంతృప్తిగా లేడని బయటి ప్రపంచానికి చెప్పేందుకే హరీష్ రావుతో ఆ స్టేట్ మెంట్ ఇప్పించారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ శాసనసభాపక్షం చీలుతుందనే భయం కేటిఆర్ ను వెంటాడుతోంది. హరీష్ ను కాదని తాను ప్రతిపక్ష నేత పదవి తీసుకుంటే %దీ=ూ్రా%లో చీలిక వస్తుందేమో అనే ఆందోళన కేటిఆర్ ను వెంటాడుతోంది. ఇప్పటికే బీఆర్ఎస్ ను వీడి పది మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పంచన చేరారు. ఇపుడు హరీష్ వెంట 13 మంది కవిత వెంట నలుగురు మొత్తం 17 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, కాంగ్రెసులో చేరిన వారిని కూడా కలుపుకుంటే వీరంతా కలిసి 27 మంది ఎమ్మెల్యేలు ఉంటారు. ఇపుడు కాంగ్రెస్ సర్కారు సహకారంతో హరీష్ రావు %దీ=ూ్రా%ని చీల్చి ప్రతిపక్ష నేత అవుతారనేది పొలిటికల్ టాక్. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి కూడా పూర్తిగా సహకరిస్తారని అది ఒప్పందమని ఏలేటి అంటున్నారు. కౌన్సిల్ లో బీఆర్ఎస్ కు 25 మంది సభ్యులున్నారు. వీరిలో మూడింట రెండు వంతుల ఫార్ములా ప్రకారం ఎమ్మెల్సీ కవిత శిబిరానికి 17 మంది సభ్యులు అవసరం. ఆ మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీల్లో 17 మంది మద్దతు కవితకు దక్కే ఛాన్స్ ఉందని అంటున్నారు. మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు రాజకీయాల్లో కలకకలం రేపుతున్నాయి.

# త్వరలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ

### మెట్రో ఛార్జీల పెంపును పరిశీలిస్తాం
### మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి
### హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్ష

హైదరాబాద్,మే17(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు త్వరలో పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అలాగే, మెట్రో టికెట్ ధరల పెంపుపై కూడా తన దృష్టికి వచ్చిందని అన్నారు. వయబుల్ కాని కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్లుగా వారు చెబుతున్నారు.. దానిపై ప్రభుత్వం సమీక్ష చేస్తుంది.. హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రిగా తాను కూడా ఛార్జీలు తగ్గించమని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేస్తాను అని వెల్లడించారు. నగర అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన జీహెచ్ఎంసీ సమీక్ష సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధి పనులపై చర్చించాం అని తెలిపారు. ప్రాజెక్టులను వేగంగా ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించాను.. వర్షాకాలంలో వచ్చే సమస్యలను తగ్గించేలా క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించాం.. ఇక, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేస్తాం.. స్ట్రీట్ లైట్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం.. అలాగే, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఇప్పటి వరకు ఇంటిని ఆక్యూపై చేసుకొని వారి విషయంలో ఏం చేయాలనే అంశంలో ఆలోచిస్తున్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలో కొత్త టెక్నాలజీ అనుసంధానం చేస్తూ కోటి రేషన్ కార్డులన్నింటిని ఎటిఎం తరహా స్మార్ట్(చిప్) కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పం మరింత జాప్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసే చర్యల్లో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై గత కొన్ని నెలలుగా ఎంతో కసరత్తు చేసింది. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పలు రాష్ట్రాల్లో అమలు అవుతున్న తీరుతెన్నులను పరిశీలించింది. దాంతో వాటి కన్నా తెలంగాణ రాష్ట్రంలోనే మెరుగైన పరిస్థితులు ఉన్నాయన్న అభిప్రాయానికి వచ్చారు. దాంతో పటిష్టమైన నిబంధనలతో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల తయారీ ఏజెన్సీల ఖరారుకు ప్రభుత్వం -టెండర్లను పిలిచింది. పౌరసరఫరాల శాఖ ఇచ్చిన టెండర్ లో స్మార్ట్ కార్డు క్వాలిటీ నిబంధనలు నిర్దేశించారు. అంతే కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణకు వీలుగా -టెండర్‌లో పాల్గొనే సంస్థలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన కార్యాలయం లేదా బ్రాంచ్ ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం విధించింది. గతంలో అనుభవాలను దృష్టిలో పెట్టు-కుని ఏదైన న్యాయపరమైన వివాదాలకు తలెత్తినప్పుడు సదరు ఏజెన్సీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్పష్టంగా ఆ నిబంధనను పెట్టింది. రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ కార్డులు 90.42 లక్షలు ఉన్నాయి. వీటి ద్వారా 285.98 లక్షల మంది లబ్దిపొందుతున్నారు. ఇంకా అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండడంతో పేదలు కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజా పాలన కార్యక్రమంలో, మీ సేవ కేంద్రాల వద్ద కొత్త రేషన్ కార్డుల కోసం ఎక్కువ సంఖ్యలో ధరఖాస్తులు అందుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15లక్షల మేరకు కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన పేదలు ధరఖాస్తులు చేసుకున్నారు. వారంతా ప్రజాపాలన గ్రామసభలలో, మీ సేవ కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకున్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో 19,34,464 ధరఖాస్తులు అందాయి. వాటిలో 1,97.450 ధరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇంకా 17,37,014 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి. రాష్ట్రంలోని మీ సేవ కేంద్రాల్లో 12,56,719 ధరఖాస్తులు రేషన్ కార్డుల కోసం వచ్చాయి. వాటిల్లో 7,71,053 ధరఖాస్తులను పరిశీలించారు. ఇంకా 4,85,666 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి.



## ఆపరేషన్ సిందూర్ గ్రాండ్ సక్సెస్

మొదటిపేజీ తరువాయి..

ముందుగా దాడి చేయలేదని అన్నారు. పాక్‌తో ఉద్రిక్తతల వేళ ప్రధాని మోడీ ప్రదర్శించిన సమయస్ఫూర్తిని మెచ్చుకోవాలన్నారు. దేశ అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లితే ప్రజలు కుల, మత, భాష, ప్రాంతాలకు అతీతంగా ఉండాలని కోరారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని పురస్కరించుకొని, మన దేశ సైనికులకు సంఘీభావంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ రోడ్డులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న డాక్టర్. బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన 'తిరంగా ర్యాలీ'.. సచివాలయం జంక్షన్ మీదుగా సైనిక ట్యాంక్ వరకు కొనసాగింది.





## రామోజీ ఫిల్మ్ సిటీలో ముద్దుగుమ్మల సందడి

మొదటిపేజీ తరువాయి..

బస్సుల్లో రామోజీ ఫిల్మ్ సిటీ లోపలికి చేరుకున్న ముద్దుగుమ్మలు పర్యాటక నగరి అందాలు చూసి మంత్ర ముగ్ధులైపోయారు. తార, సితార హోటళ్లు, ఏంజెల్ ఫౌంటెన్, హవా మహల్, నర్తకి గార్డెన్, పామ్ స్ట్రీట్ అందాలను వీక్షిస్తూ పీఎస్‌టీ కన్వెన్షన్ హాల్‌కు చేరుకున్నారు. పీఎస్‌టీ కన్వెన్షన్ హాల్ వద్ద బ్యాండ్‌తో ముద్దుగుమ్మలకు స్వాగతం పలికారు. ఫిల్మ్ సిటీ ప్రతినిథులు వారి కోసం తేనీటి విందు ఏర్పాటు చేశారు. ప్రిన్స్ స్ట్రీట్ కన్వెన్షన్ హాల్ నుంచి ప్రత్యేక బస్సుల్లో బాహుబలి సెట్ వద్దకు చేరుకున్న ప్రపంచ సుందరీమణులు మాహిష్మతి సామ్రాజ్య అందాలను వీక్షించారు. బాహుబలి చిత్రం కోసం ఏర్పాటు వివిధ రకాల సెట్టింగ్‌లను ఎంతో ఆసక్తిగా తెలుసుకున్నారు. అక్కడే గ్రూప్ ఫోటో దిగి షాపింగ్ చేశారు. బాహుబలి సినీ నేపథ్యంలో ఏర్పాటుచేసిన నృత్య ప్రదర్శన వారిని మరింత ఆకట్టుకుంది.

## అడవిదొంగలపై కఠిన చర్యలేవీ?

### పోడుతో కోట్లాది వృక్ష సంపద ఖతం

ఆదిలాబాద్,మే17(సాక్ష్యం): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రతి రోజు లక్షలాది రూపాయల విలువ చేసే టేకు కలప అక్రమంగా తరలిపోతుంది. ఆదిలాబాద్ టేకు కలపకు ఇతర ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉండడంతో స్మగ్లర్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. కోట్లాది రూపాయల కలప అ క్రమంగా తరలిపోతుంటే లక్షలాది రూ పాయల అక్రమ కలపను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. కవ్వాల్ అభయారణ్యంతోపాటు జిల్లాలోని ఇతర అటవీ ప్రాంతాల నుంచి టేకుతోపాటు ఇసుక, రాయి, మొరం అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయం అంతా కింది స్థాయి నుంచి ఉన్నతాధి కారుల వరకు తెలిసినప్పటికీ మామూళ్లు తీసుకుని మౌనంగా ఉంటున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అటవీశాఖ చెక్‌పోస్టుల్లోని సిబ్బంది అడవుల నుంచి అక్రమ కలప, ఇసుక, రాయి, వన్యప్రాణుల మాంసాన్ని తరలించకుండా చర్యలు తీసుకోవాల్సి ఉండగా వాటిని ఆ వాహనాల నుంచి డబ్బులు తీసుకుని వదిలి పెట్టడంతోపాటు ఇతర వాహనాల నుంచి కూడా ఎంతో కొంత ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జింక, దుప్పులు, అడవి పంది తదితర వన్యప్రాణులను వేటగాళ్లు హతమార్చి మాంసాన్ని కరీంనగర్, వరంగల్, హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. జిల్లాలో కలప స్మగ్లర్లు, వన్యప్రాణుల వేటగాళ్లు ఎవరూ, వారు ఎక్కడికి సరఫరా చేస్తున్నారనే విషయాలు అటవీశాఖ అధికారులకు తెలిసినప్పటికీ వారు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి పట్టించుకోడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అటవీ ప్రాంతంలోని 2 వందల ఎకరాల్లోని కోట్లాది రూపాయల విలువ చేసే టేకు వృక్షాలను గిరిజనులు పోడు వ్యవసాయం పేరిట నరికివేశారు. వందలాది ఎకరాల్లోని వేలాది టేకు వృక్షాలను నరికి అక్రమంగా కలపను ఇతర ప్రాంతాలకు ఇప్పటికే తరలించుకు పోయారు. అటవీ సంపద నాశనం కావడానికి కారకులైన ఆ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అడవుల జిల్లా ఆదిలాబాద్‌ను అందిన కాడికి దోచుకుంటున్నారు. ఇప్పటికే స్మగ్లర్లు అడవులను పూర్తిగా ధ్వంసం చేశారు. వన్యప్రాణుల ను ఇష్టం వచ్చినట్లుగా వేటాడారు. ఆదిలాబాద్ జిల్లా అంటే దట్టమైన దండకారణ్యంతో ఒకప్పుడు అడవుల జిల్లాగా పేరు ఉండేది. ఆకాశాన్ని ముద్దాడే టేకు వృక్షాలతో కనుచూపు మేర పచ్చని చెట్లతో, పక్షుల కిలకిలరావాల, చెంగుచెంగున ఎగిరే జింకలతో అహ్లాదకరంగా ఉండేది. స్మగ్లర్ల, వేటగాళ్ల ధనదాహానికి అటవీశాఖ అధికారుల అవినీతి, అక్రమాలు తోడవడంతో అడవి తల్లి నేలకొరగగా, వన్యప్రాణులు అంతరించిపోయే దుర్భర పరిస్థితి దాపురించింది. రిజర్వు ఫారెస్టులో చెరువుల నిర్మాణాలు చేపట్టరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ పెంబి రిజర్వు ఫారెస్టులో చెరువులను నిర్మించారు. జిల్లా విస్తీర్ణంలో ఒకప్పుడు 40 శాతం ఉన్న అడవి ఇప్పుడు చాల తక్కువ శాతంలో ఉంది. అడవిని, కవ్వాల్ అభయారణ్యం నుంచి చిన్న కర్ర కూడా బయటకు వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. గతంతో పోలిస్తే భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. ఎలాంటి అక్రమాలకు పాల్పడ్డా కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట

### భూ సేకరణ పోరాట కేసు కొట్టివేత

హైదరాబాద్,మే17(సాక్ష్యం): మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట దక్కింది. ఆయనపై నమోదైన కేసును కోర్టు కొట్టివేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ అంశంలో మంత్రి శ్రీధర్‌బాబుపై సహా 13 మందిపై నమోదైన కేసును నాంపల్లి కోర్టు కొట్టివేసింది. 2017లో శ్రీధర్‌బాబుతోపాటు- పలువురు కాంగ్రెస్ నేతలపై అప్పటి ప్రభుత్వం కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కేసును కోర్టు కొట్టివేసిన అనంతరం శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. భూములు కోల్పోతున్న రైతుల తరపున పోరాడితే కేసులు పెట్టారని, చివరికి న్యాయమే గెలిచిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజా విచారణ చేస్తున్న సందర్భంగా రైతుల హక్కులను కాపాడేందుకు వినతిపత్రాన్ని ఇవ్వాలని వెళ్లాము. అధికారం అండతో మాపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఎనిమిదేళ్లపాటు ఈ కేసు నడిచింది. తాజాగా న్యాయస్థానం కొట్టివేసింది. ఇది ప్రజా విజయం. రైతుల విజయం. పేదరైతు ఘోషను న్యాయస్థానం విన్నది. అధికారం ఉందని నాడు కేసులు పెట్టారు. పోలీసులను అడ్డగోలుగా వినియోగించు కున్నారు. కానీ, ఇవాళ ప్రజాస్వామ్యం ఉంది. చట్టాలను నమ్ముతూ మేం ముందుకు వెళ్తున్నాం. మాకు అధికారం ఉందని ఎక్కడా దుర్వినియోగం చేయడం లేదు. భారాస ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూడా నిలవలేదు. దానిపైనా విచారణ జరుగుతోంది. తప్పు చేసిన వాళ్లు కచ్చితంగా శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు.

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PICO39179
రిజిష్టర్డ్ కార్యాలయం: IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పొరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. ఫోన్ నంబర్: 022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)
... /NLAP0072009403/ వరంగల్ ... 15-02-2025 & రూ. 826870/- ... 14-05-2025
తేది: 18 మే 2025 ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## నాచారంలో బండారి రాజిరెడ్డికి ఘన నివాళి

సికింద్రాబాద్, సాక్ష్యం:
బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేకర్ ఆధ్వర్యంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే దివంగత బండారి రాజిరెడ్డి సంతాప సభ కార్యక్రమాన్ని శనివారం నాచారంలోని ఏఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్, నాయకులు సాయి జన్ శేఖర్ రాజిరెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు అనంతరం సాయిజన్ శేఖర్ మాట్లాడుతూ రాజకీయంగా నాకు ఓనమాలు నేర్పింది



బండారి రాజిరెడ్డి అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. నిజాయితీకి నిలువుటద్దం బండారి రాజిరెడ్డి అంటూ రాజి రెడ్డి ని గుర్తు చేసుకుంటూ వారిని స్మరించటం జరిగింది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అన్న బండారి రాజారెడ్డి చూపిన బాటలోనే నడుస్తూ నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ నిజాయితీ గల పాలనా అందిస్తానని తెలియజేశారు .రాజకీయ నాయకులు ఎందరో పుడతారు పోతారు కానీ రాజి రెడ్డి గారి జననం ఒక చరిత్ర మరణం కూడా చరిత్రని అని పలువురు కొనియాడారు.రాష్ట్ర చరిత్రలోనే ఏ నాయకునికి ఇంత పెద్ద ఎత్తున సంతాప సభలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని గత వారం రోజులుగా ప్రతిరోజు రెండు మూడు కాలనీలలో సంతాప సభలు ఏర్పాటు చేయడం రాజిరెడ్డికే దక్కిందన్నారు.

## ప్రపంచ రక్త పాటు దినోత్సవం సందర్బంగా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అవగాహన సదస్సు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 17 ,(సాక్ష్యం న్యూస్):
మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోప్రపంచ




రక్త పోటు దినోత్సవం సందర్బంగా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని వైద్యధికారి డాక్టర్ రవి తెలిపారు.హైపర్‌టెన్షన్‌కు కొన్ని ప్రధాన కారణాలలో జీవనశైలి , రోజువారిగా తీసుకునే ఆహారం, వ్యాయామాలు చేయకపోవటం వంటివి చెప్పవచ్చు. అధిక రక్తపోటును సకాలంలో గుర్తించి చికిత్స అందించకుంటే చివరకు గుండె జబ్బులు లేదా స్ట్రోక్ వచ్చే ప్రమాదానికి దారి తీస్తుంది. హైపర్‌టెన్షన్ పై అవగాహన కల్పించటం ద్వారా పరిస్థితి తీవ్రతను ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేసేందుకు ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మే 17 ను ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు., మే 17న వరల్డ్ హైపర్‌టెన్షన్ డేగా పాటిస్తున్నారు. రక్తపోటు గురించి ప్రజల్లో సరైన అవగాహన లేకపోవటం వల్ల పరిస్థితి తీవ్రంగా మారుతుంది. దీనిని అరికట్టడమే ప్రపంచ హైపర్‌టెన్షన్ డే ప్రధాన లక్ష్యం. ప్రపంచ హైపర్‌టెన్షన్ డే ప్రాముఖ్యత ముఖ్యం గా రక్తపోటును ఖచ్చితంగా నిర్ధారించుకోండి, దానిని నియంత్రించండి, ఎక్కువ కాలం జీవించండి అన్న నినాధంతో ఈ ఏడాది ప్రపంచ హైపర్‌టెన్షన్ డే ప్రజల్లో హైపర్‌టెన్షన్‌పై అవగాహన కల్పించనుంది. హైపర్‌టెన్షన్‌ను క్రమం తప్పకుండా కొలుస్తూ, అదుపులో ఉంచుకోవటం ద్వారా దీర్ఘకాలిక అనారోగ్యాల ప్రమాదం తగ్గించుకోవచ్చు. అధిక కొవ్వు పదార్థాలను తీసుకోవడం, వ్యాయామం చేయకపోవడం, ఒత్తిడి, ఆందోళన ,డిప్రెషన్ వంటివి రక్తపోటుకు ప్రధాన కారణాలుగా నిపుణులు చెబుతున్నారు. వీటి విషయంలో తగిన జాగ్రత్తలు పాటించటం మంచిదని డాక్టర్ రవి తెలిపారు. అధిక రక్తపోటు యొక్క కొన్ని లక్షణాలు తలనొప్పి, వికారం, వాంతులు, తల తిరగడం , శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. ఈ లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా సత్వరం వైద్యులను సంప్రదించి చికిత్స పొందటం ఉత్తమని తెలిపారు. అంతేకాకుండా రక్తపోటు సమస్య దరిచేరకుండా ఉండాలంటే ఆరోగ్యకరమైన జీవనశైలి, రోజువారి వ్యాయామాలు వల్ల సమస్య దరిచేరకుండా చూసుకోవచ్చని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, హెల్త్ సూపెర్వైసోర్ కృష్ణ, నర్సింగ్ ఆఫీసర్ హుస్సిన, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## బ్రిటిష్ పార్లమెంట్ హౌస్‌లో ప్రపంచ సాంస్కృతిక వైవిధ్య దినోత్సవం

హైదరాబాద్,మే17(సాక్ష్యం):
లండన్‌లో ఉన్న ఒక కళా స్వచ్ఛంద








సంస్థ సంస్కృత సెంటర్ ఫర్ కల్చరల్ ఎక్సలెన్స్, అంతర్ సాంస్కృతిక సంభాషణను ప్రోత్సహించడానికి ఐక్యరాజ్యసమితి ఆచారం అయిన ప్రపంచ సాంస్కృతిక వైవిధ్య దినోత్సవాన్ని నిర్వహించింది. సౌహార్ద– బిల్డింగ్ బాండ్స్ ఫర్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ అనే శీర్షికతో, ఈ కార్యక్రమాన్ని హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో %ఖఖ% మాజీ అంతర్జాతీయ అభివృద్ధి మంత్రి మరియు ప్రస్తుతం రోహాంప్టన్ విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్ అయిన బారోనెస్ వర్మ నిర్వహించారు. పరస్పర అవగాహన, సామరస్యం యొక్క స్ఫూర్తిని పెంపొందించడంలో మరియు అవగాహన పెంచడంలో సంస్కృతి మరియు కళల పాత్రను చిలీ, బెలిజ్ మరియు జపాన్ రాయబారులు, రాయబారులు మరియు హైకమిషనర్ హాజరైన సందర్భంగా హైలైట్ చేశారు. విలువైన వ్యక్తుల మధ్య సంబంధాన్ని ఉమ్మడి లక్ష్యంగా నిర్మించాలనే

లక్ష్యంతో, ఈ కార్యక్రమంలో విభిన్న సాంస్కృతిక వ్యక్తీకరణలు, సంప్రదాయాలు మరియు భారతీయ కళారూపాలను ప్రదర్శించారు. తెలుగు మూలానికి చెందిన యువ ప్రదర్శనకారులచే ఆహ్వాన నృత్యం, మోహినియాట్టం, కరగట్టం, మిథిలా యొక్క జిజియా నృత్యం మరియు గోవా పాటలు ఈ సందర్భంగా ప్రదర్శించబడ్డాయి.
చిలీ దేశానికి చెందిన డేనియల్ పెరెజ్ మున్జర్– క్యూకా అనే సాంప్రదాయ నృత్యాన్ని చిలీ రాయబార కార్యాలయం అధికారులు ప్రదర్శించారు. హైదరాబాద్‌కు చెందిన రాగసుధ వింజమూరి, మడగాస్కర్‌కు భారత మాజీ రాయబారి అభయ్ కుమార్ రాసిన భరతనాట్యం ఆన్ ఎర్త్ గీతాన్ని ప్రదర్శించారు.

తన ప్రారంభ మాటలలో, బారోనెస్ వర్మ సాంస్కృతిక వైవిధ్యాన్ని అర్థం చేసుకోవడం మరియు శాంతిని పెంపొందించడంలో దాని పాత్రను నొక్కి చెప్పారు. వివిధ దేశాలు

మరియు సమాజాలతో పరస్పర చర్య చేయడంలో, వైవిధ్యాన్ని అర్థం చేసుకోవడం మరియు ప్రశంసించడం కోసం వాటిని ఏకతాటిపైకి తీసుకురావడంలో సంస్కృత కేంద్రం చేస్తున్న కీలకమైన పనిని ఆమె ప్రశంసించారు. ఈ సందర్భంగా బెలిజ్ హైకమిషనర్ హర్ ఎక్సలెన్సీ థెరిస్ రాత్ మాట్లాడుతూ, ఒప్పంద శ్రామిక శక్తి వారి దేశ వైవిధ్యానికి ఎలా దోహదపడిందో హైలైట్ చేశారు.

%ఖఖ%లోని చిలీ రాయబారి మరియు చిలీ మాజీ విదేశాంగ మంత్రి హర్ ఎక్సలెన్సీ ప్రొఫెసర్ జిమెనా ఫ్యూంటెస్ తన దేశం గురించి అనేక ఆసక్తికరమైన అంశాలను ప్ర□□□తించారు. ఆమె తన ప్రసంగంలో, "ఈ రోజు చిలీ యొక్క బహుళ సాంస్కృతిక సమాజాన్ని, మన గురించి అంతగా తెలియని మనోహరమైన వాస్తవాలను ప్రదర్శించడానికి ఒక ఉల్లాసమైన మరియు ముఖ్యమైన సందర్భం. ప్రజాదరణ పొందిన నమ్మకానికి

విరుద్ధంగా, అటకామా ఎడారిలో కనుగొనబడిన ప్రపంచంలోనే పురాతనమైన మమ్మీలు చిలీలోనే ఉన్నాయి.
స్థానిక జనాభా మరియు అనేక జాతీయతలను కలిగి ఉన్న అత్యంత సన్నని మరియు పొడవైన దేశం చాలా వైవిధ్యమైనది మరియు ప్రత్యేకమైనది" అని అన్నారు. డాక్టర్ రోసాలిన్ పటాసాని మిశ్రా ఒడిశా యొక్క శతాబ్దాల నాటి పవిత్ర సంప్రదాయం మహారి,

అంతరించిపోతున్న కళారూపం గురించి మాట్లాడారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్‌లో రీసెర్చ్ ఫెలో డాక్టర్ శ్రీనివాస్ యనమండ్ర భాష, అలవాట్లు, శుద్ధి చేసిన ప్రసంగం మరియు ప్రతిస్పందనలను సంస్కృతిలో అంతర్భాగంగా హైలైట్ చేస్తూ ముగింపు గమనిక ఇచ్చారు.కార్యక్రమాన్ని రాధిక జోషి నిర్వహించి ధన్యవాదాలతో ముగించారు.

## హబ్సిగూడ స్ట్రీట్ 8 లో లెక్డా డిజైన్ స్టూడియో' రెండో బ్రాంచ్ ఆవిష్కరించిన హీరోయిన్ అనన్య నాగళ్ల

### వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

సికింద్రాబాద్, సాక్ష్యం:
మహిళల కలలకు రూపమిచ్చే డిజైన్స్‌తో, ఫ్యాషన్ ప్రపంచాన్ని



కలర్‌ఫుల్‌గా మార్చుతున్న 'లెగ్డా డిజైన్ స్టూడియో' ఇప్పుడు మరింత విస్తృత రూపంలో ముందుకొస్తోంది. ఈ స్టూడియో రెండో బ్రాంచ్‌ను టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ అనన్య నాగళ్ల హబ్సిగూడలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ ప్రారంభోత్సవంలో ఫ్యాషన్ డిజైనర్ దివ్య కర్నాటి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు దర్గా దయాకర్, బీఆర్ఎస్ నాయకులు మంద సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన

ఫ్యాషన్ స్ట్రీట్ వాక్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మోడల్స్ ఫ్యాషన్ డిజైన్లను ఆహ్లాదకరంగా ప్రదర్శించి, ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.ఈ సందర్భంగా టాలీవుడ్ నటి అనన్య నాగళ్ల మాట్లాడుతూ "మహిళలు తమ కలల డిజైన్‌లు ధరించి స్వయం ప్రతిష్టను పొందడానికి లెగ్డా డిజైన్ స్టూడియో చేస్తున్న ఈ ప్రయత్నం ఎంతో అభినందనీయమైనది అన్నారు. ఈ బ్రాంచ్ ద్వారా మరెందరో మహిళలు తమ ఫ్యాషన్ కలలను నిజం చేసుకుంటారనే విశ్వాసం ఉందన్నారు.మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. "అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్‌లో ఫ్యాషన్ స్టూడియో ఏర్పాటు చేయడం అభినందనీయం.



ఎంతో మందికి ఉపాధి కల్పించేలా దివ్య కర్నాటి.. లెగ్డా డిజైన్ స్టూడియో ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.. "మహిళా సాధికారత సాధిస్తేనే దేశం ముందుకు వెళుతుంది.
ఆధునిక యువత మెచ్చే ఫ్యాషన్స్ అందించేందుకు దివ్య కర్నాటి తన స్వయంకృషితో 'లెగ్డా డిజైన్ స్టూడియో' ప్రారంభించడం అభినందనీయం అన్నారు.
'లెగ్డా డిజైన్ స్టూడియో' నిర్వహకురాలు దివ్య కర్నాటి మాట్లాడుతూ %–% "ఈ తరం యువతకు, పిల్లలకు, వైవిధ్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి సృజనాత్మకతను జత చేస్తూ 'లెగ్డా డిజైన్ స్టూడియో అందమైన ఆధునిక డిజైన్‌లు అందిస్తోంది. మా కస్టమర్‌ల నుంచి వస్తున్న అద్భుత స్పందన మాకు ఈ రెండవ బ్రాంచీకి శ్రీకారం చుట్టేలా చేసింది. మా రెండవ బ్రాంచీని ప్రారంభించడానికి వచ్చిన

ప్రతి ఒక్కరికి మా హృదయపూర్వక ధన్యవాదాలు." అని అన్నారు.
2015లో కేవలం ఇద్దరు ఉద్యోగులతో ప్రారంభమైన ఈ స్టూడియోను దివ్య కర్నాటి స్థాపించారు. ఫ్యాషన్ డిజైనింగ్‌లో పట్టాభిషేకం పొందిన దివ్య కర్నాటి నేడు 30 మందికి పైగా నిపుణులతో కలిసి 'లెగ్డా'ను మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ లక్షలాది కస్టమర్ల విశ్వాసాన్ని పొందిన ఈ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే ప్రయత్నాలు చేస్తున్నారు. 30 మంది పిల్లల డ్రెస్ డిజైన్ చేసినందుకు బెస్ట్ ఫ్యాషన్ డిజైనర్ అవార్డు, మరో సంస్థ ద్వారా నంది అవార్డు అందుకోవడం ఆమె ప్రతిభకు నిదర్శనం.ఈ కొత్త బ్రాంచ్‌లో కేవలం డ్రెస్‌లు మాత్రమే కాకుండా, మహిళలు, పురుషులు, పిల్లలందరికీ అనుగుణంగా మ్యాచింగ్ అయ్యే వన్ గ్రాము గోల్డ్ ఆభరణాలు, అలంకరణ సామాగ్రి, ట్రెండింగ్

వస్త్రాలు అందుబాటులో ఉన్నాయి. వివిధ శుభకార్యాల కోసం కావలసిన అన్ని రకాల ఆకర్షణీయ వస్తువులు వినియోగదారులను అలరిస్తాయి.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హీరోయిన్ అనన్య నాగళ్ల, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు దర్గా దయాకర్, బీఆర్ఎస్ నాయకులు మంద సంజీవరెడ్డి, గౌడ హాస్టల్ ప్రెసిడెంట్ మోతె చక్రవర్తి గౌడ్, నాగోల్ సుప్రజ హాస్పిటల్ ఎండి. సిగా విజయకుమార్ గౌడ్, ఎలికట్టె విజయ్ కుమార్ గౌడ్, జి బి ఎన్ ఫౌండర్, ప్రెసిడెంట్ చీకటి ప్రభాకర్ గౌడ్, పలువురు ప్రముఖులు,సంజయ్ జైన్, దర్గా దయాకర్ రెడ్డి, ఎం.నరేష్ గౌడ్ రాజకీయ నాయకులు, మోడల్స్, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను కలర్‌ఫుల్‌గా మార్చారు.

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 17 (సాక్ష్యం న్యూస్):
ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీ తో కలిసి మే – 2025 ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే – 2025 ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు (థియరీ) ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు

నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి ఏడాది పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12

గంటల వరకు, రెండో ఏడాది పరీక్షలు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల




వరకు జరగనున్నాయన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన (14) పరీక్ష కేంద్రాల్లో (2539) మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, (1594) రెండవ సంవత్సరం విద్యార్థులతో కలిపి మొత్తం (4133) మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని వెల్లడించారు. ఈ మేరకు (14) మంది చీఫ్ సూపరింటెండెంట్లు, (14) మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, (01) అదనపు చీఫ్ సూపరింటెండెంటు, (01) కస్టోడియన్,(1) ఫ్లయింగ్ స్క్వాడ్, (1) ను నియమించామన్నారు. నిర్దేశించిన మార్గాల ద్వారా ప్రశ్నపత్రాలను ఆయా పరీక్ష కేంద్రాలకు పటిష్ట భద్రత నడుమ చేరవేయాలన్నారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో నిఘా నేత్రాలను (సీసీ కెమెరాలు)

సరిచూసుకోవాలన్నారు. విద్యార్థులు ఆయా పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా అధిక సంఖ్యలో బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య సిబ్బంది సరిపడా ఔషధ నిల్వలతో కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమన్వయ సమావేశంలో డీ.ఐ.ఈ.ఓ మాధార్, ఎలక్ట్రిసిటీ ఎస్.ఈ నరేష్, డి.ఎం.హెచ్. ఓ రవి రాథోడ్, మహబూబాబాద్ టౌన్ సి.ఐ పి.సర్వయ్య, జి.సి.జి.డి.ఓ శ్రీరాములు, తొర్రూరు మునిసిపల్ కమిషనర్ శాంతి కుమార్, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, పోస్టల్ అధికారి గోపీకృష్ణ, ఆర్టీసీ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి పై ఉన్న ధ్యాస నియోజకవర్గం అభివృద్ధిపై లేదు

**- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

చౌటుప్పల్,,మే17(సాక్ష్యం): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి పై ఉన్న ధ్యాస అభివృద్ధిపై లేదని మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని పెండింగ్ లో ఉన్న పనులను, పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ను మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు



మాట్లాడుతూ.. గతంలో తను ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత తెచ్చిన నిధుల పనులను పర్యవేక్షించడం జరిగిందని, పనులన్నీ పూర్తిగా ఎక్కడ వేసిన గొంగడి మాదిరిగానే ఉన్నాయని అన్నారు. కమిషన్ల కోసం కాంట్రాక్టర్లను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.స్థానిక ఎమ్మెల్యే భజన బృందం చౌటుప్పల్ పట్టణంలోని పలు పరిశ్రమలలో యజమానులను వేధిస్తూ దండిగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇదేందని ప్రశ్నించిన వారిపై పోలీసులతో అక్రమ కేసులు పెడుతున్నారని వాపోయారు.భీఆర్ఎస్ కార్యకర్తలకు భీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎవరూ భయపడవద్దని అన్నారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి పై ఉన్న ధ్యాస మునుగోడు నియోజకవర్గ అభివృద్ధిపై లేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కవని, భీఆర్ఎస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.చౌటుప్పల్ వ్యవసాయ కేంద్రంలో గత 20 రోజులుగా వరి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా అధికారులను డిమాండ్ చేశారు. విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తో పాటు సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల భీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, నాయకులు సుర్వి మల్లేశం,ఉడుగు మల్లేష్ గౌడ్, తాడూరి పరమేష్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, తొర్పునూరి నరసింహ గౌడ్, ఢిల్లీ మాధవరెడ్డి, జక్కిడి జయేందర్ రెడ్డి, తొర్పునూరి మల్లేశం, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వినాయక నగర్ డివిజన్ ఆకుల నారాయణ కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు

మల్కాజ్గిరి మే 17 (సాక్ష్యం న్యూస్): మల్కాజిగిరి నియోజకవర్గం లోని వినాయక నగర్ 137 వ డివిజన్ ఆకుల నారాయణ కాలనీ యందు బహిరంగ చెత్త వేసే ప్రాంతము లో సీసీ కెమెరా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్కిల్ ఉప వైద్యాధికారిని





డాక్టర్ కె మంజుల మాట్లాడుతూ ఆకుల నారాయణ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద రాత్రి సమయంలో కాలనీ కూడలిలో వివిధ పనులకై జీవనాధారం కై ఇతర ప్రాంతాలు బీహార్, ఒరిస్సా తదితర ప్రాంతాల నుంచి వచ్చిన వారు రాత్రి సమయంలో తమ ఇంటిలోని చెత్తను వివిధ ప్రాంతాలలో వేసి అపరిశుభ్రంగా తయారు చేస్తున్నారని, వారిని గుర్తించుటకై మైకు తో కూడిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పట్టణంలో చెత్త వేయు ప్రాంతాలను సీసీ కెమెరా విత్ మైకుల ద్వారా వినూత్న కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించుట, హెచ్చరికలు చేయుట, జరుగుచున్నదని, కార్యక్రమం ద్వారా సత్ఫలితాలు వస్తున్నయని చాలా ప్రాంతాలలో చెత్త వేయుట లేదని తెలిపినారు, ప్రతి పౌరుడు ఇంటి యజమానురాలు తమ ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటో, టిప్పర్కు మాత్రమే చెత్త వేయాలని పట్టణ అభివృద్ధికి సహకరించవలసిందిగా రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని అంటు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరినారు. అదే విధంగా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అందుకు మల్కాజిగిరి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ముందుకు రావాలని కోరినారు, ఓపెన్ ప్లాట్లను చెత్త వేసే వారిని గుర్తించి జరిమానా 25 వేల వరకు విధించగలమని తెలిపినారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు తమ కాలనీలలో ఓపెన్ ప్లాట్ల యందు ఇరుగుపొరుగువారు చెత్త వేసినట్లయితే జిహెచ్ఎంసి కార్యాలయం వారికి సమాచారం ఇచ్చినచో చర్యలు తీసుకోగలమని తెలిపినారు. కార్యక్రమంలో చింత శ్రీనివాస్ శానిటరీ సూపర్వైజర్ ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని ఆకుల నారాయణ కాలనీ యందు సీసీ కెమెరా ఏర్పాటు చేయుటకు ఎంతో కృషి చేసినారని అందుకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఆకుల నారాయణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ రాత్రివేళ బహిరంగంగా చెత్త వేస్తున్నారని కాలనీ అసోసియేషన్ ద్వారా ఇంటి యజమానులకు అవగాహన కల్పించి ఇతర ప్రాంతాలు, కాలనీవాసులందరూ కూడా ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటోకు మాత్రమే వేయాలని అవగాహన కల్పిస్తామని ఈ సందర్భంగా చెప్పారు. కార్యక్రమంలో వెంకటనారాయణ, వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్, ట్రెజరర్ హనుమంతు, జాయింట్ సెక్రటరీ నరేందర్, సంగీత, స్థానిక జిహెచ్ఎంసి సూపర్వైజర్స్, తదితరులు పాల్గొంటున్నారు.

# మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చిల్లర మాటలను మానుకోవాలి

**- వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**

చౌటుప్పల్,,మే17(సాక్ష్యం): దయా గుణంతో నిత్యం దానం చేస్తూ ప్రజల గుండెల్లో నిలిచిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,పై మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేస్తున్న చిల్లర మాటలను చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఖండించారు. శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ వారి వెంట ఉండే నాయకుల ను విమర్శించారు. దీనికిగాను కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పై ఘాటుగానే స్పందించారు. మచ్చలేని నాయకుడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని, అలాంటి నాయకత్వంలో పనిచేసే మేము నిజాయితీతో, నిబద్ధతతో ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటున్నామని అన్నారు. అప్పుడు అధికారంలో ఉన్న భీఆర్ఎస్ పార్టీని అడ్డం పెట్టుకుని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేసిన మోసాలు ప్రజలకు తెలిసే ఎన్నికలలో కూసుకుంట్లను ప్రజలు ఘోరంగా ఓడించారని గుర్తు చేశారు. ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కూసుకుంట్ల కు విమర్శించే హక్కు లేదని అన్నారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన నాటినుండి ప్రతి ఒక్క చోట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించానని, నిత్యం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ.. 41 కిలోల తూకం వేస్తూ రైతులకు న్యాయం చేస్తున్నామని అన్నారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇదే ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, అప్పటి పాలకవర్గం 43 కిలోల తూకం వేస్తే నిమ్మకు నీరు అంటకుండా వ్యవహరించారని విమర్శించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చొరవతో ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ కూడా రైతులు ఇబ్బంది పడవద్దు అని ఉద్దేశంతో త్వరగా తూకాలు వేస్తూ, అంతే త్వరగా లోడింగ్ చేస్తున్నామని తద్వారా వెంటనే రైతుల ఖాతాలలో డబ్బులు జమవుతున్నాయని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని కూడా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వ అధికారులతో మాట్లాడి వాటిని కూడా తూకాలు వేయించిన



ఘనత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి దక్కిందని గుర్తు చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ లో 4 కాంటాలు నడుస్తున్నాయని, 20 రోజులుగా ధాన్యం కొనుగోలు చేయడం లేదని మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలలో నిజం ఎంత మాత్రం లేదని అన్నారు. ఇప్పటివరకు 53 వేల బస్తాలను తూకం వేసినట్లు తెలిపారు. నామ మాత్రం మాజీ ఎమ్మెల్యే వ్యవసాయ మార్కెట్ కు వచ్చి వెళ్లిపోయారని, వారి మాటల్లో ఏది వాస్తవం లేదని, వాస్తవాలు చూసి మాజీ ఎమ్మెల్యే మాట్లాడాలని హితవు పలికారు.

**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గుండెల మీద చేయి వేసుకుని నిజాలు మాట్లాడాలి**
**- మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్**

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గుండెల మీద చేయి వేసుకుని నిజాలు మాట్లాడాలని మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ అన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా తోనే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందడం నిజం కాదా అని, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ప్రశ్నించారు. భూ కబ్జాలు చేసి, అక్రమంగా సంపాదించింది, కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ఎంత సొమ్ము పోగు వేసుకున్నావో ముందు నువ్వు గుండె మీద చెయ్యి వేసుకుని నిజాలు చెప్పాలని కూసుకుంట్ల పై మండిపడ్డారు. దానం చేసే రాజన్న ఎక్కడ, దండిగా వసూళ్లకు పాల్పడిన దళారి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎక్కడ అని గాటుగా విమర్శించారు.ఇప్పటికీ, ఎప్పటికీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ప్రజలు ఆరాధిస్తారని, ఆశీర్వదిస్తారని తెలిపారు. ఇప్పటివరకు మునుగోడు నియోజకవర్గంలో విద్యుత్ అధికారులతో మాట్లాడి లో వోల్టేజీ సమస్యను లేకుండా చేసిన ఘనత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కే దక్కిందని అన్నారు. జాతీయ రహదారి కేంద్రం చేతులలో ఉంటుందని, అయినను కూడా జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో పిల్లర్లతో కూడిన బ్రిడ్జిని నిర్మాణం తలపెట్టేలా చేసిన ఘనత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ది అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆనాడు తన పదవిని దానం చేసిన దానకర్ణుడ ని, అలాంటి మహెూన్నతమైన వ్యక్తిని విమర్శించే స్థాయి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి లేదని, నీతితో, నిబద్ధతతో ఉండే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంట ఉండే మేమంతా నిజాయితీతో కూడిన నాయకులమని ఎక్కడ కూడా అవినీతికి తలవంచే వారము కాదని అన్నారు. కూసుకుంట్ల వెంట ఉండే భజన బృందం ఆనాడు అధికారం అడ్డం పెట్టుకొని వారు చేసిన వసూళ్లు, భూ కబ్జాలు చౌటుప్పల్ మండల ప్రజలకు తెలుసునని అన్నారు.అక్రమ కేసులు పెట్టే కర్మ కాంగ్రెస్ పార్టీకి లేదని, అలాంటి వాటిని కాంగ్రెస్ పార్టీ ఏనాడు ప్రోత్సాహించలేదని గుర్తు చేశారు. చట్టాన్ని తన చేతుల్లో తీసుకుంటే, చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని అన్నారు. ఆనాడు అధికారం అండదండలతో కాంగ్రెస్ పార్టీ నాయకులపై కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎన్నో అక్రమ కేసులు పెట్టిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అబద్ధాలు మాట్లాడడం కూసుకుంట్లకు అలవాటుగా మారిందని, వాటిని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, రాబోయే కాలంలో కూసుకుంట్ల ఎమ్మెల్యే అవ్వడం దేవుడి ఎరుక గాని, ముందు నియోజకవర్గ భీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిగా ఆ పార్టీ పెద్దలు ఉండనిస్తారో, ఊడదీస్తారో చూసుకోవాలని జోస్యం చెప్పారు.

**నాగులకుంట సుందరీకరణకు దివిస్ పరిశ్రమ ఇచ్చిన (సిఎస్సార్) నిధులు దుర్వినియోగం చేశాం అన్నది అవాస్తవం**
**- చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు**

స్థానిక దివిస్ పరిశ్రమ ఒక కోటి 20 లక్షల రూపాయల (సిఎస్ఆర్) నిధులను ఇస్తే మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి దుర్వినియోగం చేశాం అన్నారని, అందులో ఎంత మాత్రం వాస్తవం లేదని చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. స్థానిక దివిస్ పరిశ్రమ యజమానులే, వారే సొంత కాంట్రాక్టర్ తో పనులు ప్రారంభించారని, అసలు ఎన్ని నిధులు ఇచ్చారు, ఇంకా ఎంత ఇవ్వాలో పరిశ్రమ యజమానులకి తెలుసునని అన్నారు. ఇందులో నిజా నిజాలు తెలియాలంటే దివిస్ పరిశ్రమ ముందే భీఆర్ఎస్ నాయకులు ధర్నా చేస్తే నిజాలు వారికే బోధపడతాయని అన్నారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే నిజాలు తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ ఊర చెరువు పునరుద్ధరణ కోసం, భవిష్యత్తులో చౌటుప్పల్ పట్టణం ముంపుకు గురవకుండా ఉండేందుకు చెరువులో నీరు ఎంత ఉండాలో అంతే ఉండేటట్లుగా లక్కారం కోతులమత్రి మీదుగా కెనాల్ ఏర్పాటు చేసి, తంగడ పల్లి చెరువు క్రింది భాగానికి నీళ్లు వదిలేలా ప్రతిపాదనలు తీసుకురావడానికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.

చౌటుప్పల్ మండలం మరియు మున్సిపాలిటీ లో ఉన్న ప్రజలు, రైతులు త్రాగు సాగునీరు కోసం ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతో లక్కారం చెరువును నింపే దిశగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చర్యలు చేపడుతున్నారని అన్నారు. మచ్చలేని నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని అలాంటి నాయకుడిపై విమర్శలు చేయడం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి తగదు అని అన్నారు. మునుగోడు నియోజకవర్గం ఎవరి వల్ల అభివృద్ధి చెందిందో ప్రజలకు తెలిసే కూసుకుంట్లకు తగిన గుణపాఠం నేర్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ పాత్రికేయుల సమావేశంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మండల, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సూర్వి నరసింహ గౌడ్, నాయకులు మోగుదల రమేష్ గౌడ్, బాబా షరీఫ్, బొంగు జంగయ్య గౌడ్, కొయ్యడ సైదులు గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కామిశెట్టి భాస్కర్, సందగళ్ళ సతీష్ గౌడ్, అర్ధ వెంకటరెడ్డి, బొబ్బిళ్ళ మురళి, రాచకొండ భార్గవ్,పబ్బు శ్రీకాంత్, ఎండి గౌస్, మలిగే మల్లేష్, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బిపిని కంట్రోల్ చేసుకోవాల్సిందే !

## సకల అనారోగ్యాలకు అదే కారణం
## నేడు ప్రపంచ రక్తపోటు దినోత్సవం

హైదరాబాద్,మే17(సాక్ష్యం): ప్రపంచ రక్తపోటు దినోత్సవం 2006 నుండి, మే 17గా గుర్తించబడింది. ప్రపంచ రక్తపోటు దినం హైపర్‌టెన్షన్ మరియు దాని పర్యవసానాల గురించి అవగాహన కల్పించడానికి. ప్రపంచ హైపర్‌టెన్షన్ డే సందర్భంగా దానిని నియంత్రించండి, ఎక్కువ కాలం జీవించండి అని వైద్యుల సూచిస్తున్నారు. ఆరోగ్యవంతుడైన మానవుని సాధారణ రక్తపీడనం (బిపి) 120/80 ఉండాలి. ఇది 140/90 కంటే ఎక్కువైతే అధిక రక్తపోటు లేదా అధిక రక్తపీడనం (హై బిపి) గాను, 90/60 కంటే తక్కువైతే అల్ప రక్తపోటు లేదా అల్ప రక్తపీడనం (లో బిపి) గాను అంటారు. ఈ రెండు ప్రమాదకరమైనవే. దీనిలో 120 అనేది సిస్టోలిక్ పీడనాన్ని, 80 అనేది డయాస్టోలిక్ పీడనాన్ని తెలియజేస్తుంది.హృదయం యొక్క సంకోచాన్ని సిస్టోల్ అంటారు. హృదయం యొక్క సడలికను డయాస్టోల్ అంటారు. రక్తపోటు వ్యాధి లక్షణాలు ఎట్టిపరిస్థితుల్లోను బయటపడవు. కాబట్టి దీనిని నిశ్శబ్ద కిల్లర్ అని పిలుస్తారు హైపర్‌టెన్షన్ లేదా హై బ్లడ్ ప్రెజర్ అనేది సైలెంట్ కిల్లర్. శరీరంలోని దాదాపు ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు, హైపర్‌టెన్షన్ మూత్రపిండాలను ప్రభావితం చేస్తుంది, స్ట్రోక్‌లు, తదుపరి పక్షవాతం ఏర్పడవచ్చు, జఠరికల విస్తరణకు దారితీయవచ్చు మరియు రెటీనాపై కూడా ప్రభావం చూపుతుంది. భారతదేశంలో, కార్డియోవాస్కులర్ డిసీజ్ మరణానికి ప్రధాన కారణం, మరియు అధిక రక్తపోటు అ÷ఎఆలో సగానికి పైగా ఉంది.భారతీయ జనాభాలో హైపర్‌టెన్షన్‌తో



బాధపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. 2005లో 20.6 శాతం భారతీయ పురుషులు మరియు 20.9శాతం భారతీయ స్త్రీలు రక్తపోటుతో బాధపడుతున్నారని అంచనా వేయబడింది. ఈ సంఖ్య 22.9 నాటికి భారతీయ పురుషులు మరియు స్త్రీలలో 23.6 మరియు 2025కి పెరుగుతుందని అంచనా వేయబడింది. చికిత్స పొందిన రోగులలో 25.6శాతం మంది మాత్రమే వారి బిపి నియంత్రణలో ఉండటం ఆందోళనకు అత్యంత ముఖ్యమైన కారణం. అవగాహన లేకపోవడమే అత్యంత ముఖ్యమైన ప్రమాదం, అందుకే ఈ సంవత్సరం ప్రపంచ హైపర్‌టెన్షన్ డే యొక్క థీమ్ 'మీ రక్తపోటును ఖచ్చితంగా కొలవండి, దానిని నియంత్రించుకోండి, ఎక్కువ కాలం జీవించండి. వివిధ మందులను ట్రైట్రేట్ చేయడం ద్వారా రక్తపోటును నియంత్రణలో ఉంచడం నిరంతర పర్యవేక్షణ ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. ఇది హైపర్‌టెన్షన్ హైపర్‌టెన్షన్ కారణంగా భవిష్యత్తులో సంభవించే ఏదైనా తీవ్రమైన వ్యాధులను ముందస్తుగా నిరోధిస్తుంది.


## పాక్‌కు గూఢచర్య సేవలు.. యూట్యూబర్ సహా ఆరుగురి అరెస్ట్

న్యూఢిల్లీ,మే17(సాక్ష్యం): ఇంటిదొంగలు పట్టుబడ్డారు. గూఢచర్యం కేసులో యూట్యూబర్ అరెస్ట్ అయ్యారు. పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తూ.. భారత్ కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలపై హరియాణాలో ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారిలో ఒక మహిళా యూట్యూబర్ కూడా ఉన్నారని శనివారం వెల్లడించారు. వీరంతా పాక్ నిఘా సంస్థ ఐఎస్‌ఐకు చెందినవారితో తరచూ సంప్రదింపులు జరుపుతున్నారని, శత్రుదేశానికి సున్నితమైన సమాచారం చేరవేస్తున్నారని తెలిపారు. ఆ ఆరుగురిని హరియాణాలోని వివిధ ప్రాంతాల నుంచి అదుపులోకి తీసుకున్నారు. హిస్సార్ ప్రాంతం నుంచి అరెస్టయిన మహిళా యూట్యూబర్ పేరు జ్యోతి మల్హోత్రా అని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం న్యాయస్థానం ఆమెకు ఐదురోజుల పోలీసు రిమాండ్ విధించింది. ఆమె ఒక ట్రావెల్ బ్లాగర్, యూట్యూబర్. ఆమె పాక్‌లో పలుమార్లు పర్యటించారు. వాట్సాప్, -టె-లిగ్రామ్, స్నాప్‌చాట్ వంటి మెసేజింగ్ ఎ÷-లాట్‌ఫామ్స్‌లో పాక్ వ్యక్తులతో దేశ భద్రతకు ముప్పు తెచ్చే సమాచారాన్ని చేరవేసిందని అధికారులు ఆరోపించారు. 2023లో పాక్‌కు వెళ్లిన బృందంలో తనను కూడా ఎంపిక చేశారని, అప్పుడు అహ్సాన్ ఉర్ రహీమ్ అలియాస్ డానిష్‌ను కలిశానని విచారణలో అంగీకరించినట్లు- చెప్పారు.భారత్‌కు వచ్చిన తర్వాత అతడితో సంప్రదింపులు కొనసాగించింది. అహ్సాన్ సూచన మేరకు ఆమె.. అలీ అహ్సాన్ అనే వ్యక్తిని కలుసుకుంది. పాక్ నిఘా, రక్షణ విభాగాలకు చెందిన వ్యక్తులను ఆమెకు అతడు పరిచయం చేశాడని సమాచారం. ఎవరి కంటాపడకుండా ఉండేందుకు తన పాకిస్థానీ కాంటాక్ట్‌ల వివరాలను ఇతర పేర్లతో సేవ్ చేశానని ఆమె అంగీకరించినట్లు- తెలుస్తోంది. ఆమె నిరంతర సంబంధాలు అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్ ఉల్లంఘన కిందికే వస్తుందని పోలీసులు వెల్లడించారు. ఆమె పంపిన సమాచారం, ఇతరుల ప్రమేయం గురించి అధికారులు ఆరా తీస్తున్నారు.కాగా.. అరెస్టయిన వారిలో పటియాలలోని ఖల్సా కళాశాలలో చదువుతోన్న దేవేంద్ర సింగ్ ధిల్లాన్ కూడా ఉన్నాడు. మే 12న తన ఫేస్‌బుక్ ఖాతాలో గన్, పిస్టోల్ చిత్రాలను పోస్టు చేశాడు. దీంతో పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అతడిని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. గతేడాది నవంబరులో కర్తార్‌పూర్ కారిడార్ ద్వారా పాక్ (శీషశ)కు వెళ్లి అక్కడి ఇంటర్ సర్వీసెస్ ఇం-టె-లిజెన్స్ ఏజెన్సీ అధికారులతో భారత్‌కు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు- అంగీకరించాడు.

# మిషన్ భగీరథకు మోకాలడ్డు

**ఫ్లోరైడ్ ప్రాంతాలకు విముక్తి పట్టని కాంగ్రెస్**
**మాజమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు**

నల్లగొండ,మే17(సాక్ష్యం): మిషన్ భగీరథ పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ నివారణ జరిగేదని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. అయితే కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని కాంగ్రెస్ కొనసాగించడం లేదన్నారు. ఇంటింటికి నీరు వస్తేనే ఫ్లోరైడ్ దూరం అవుతుందిన జగదీశ్వర్ రెడ్డి అంగీకరించారు. ఇందుకు భగీరథ ఒక్కటే పరిష్కారం అన్నారు. భూగర్భ జలాల వినియోగం తగ్గితేనే ఇది సాధ్యం అన్నారు. శాశ్వత కరువు, ఫ్లోరోసిస్ నివారణకు కృష్ణా జలాలు అందించాలన్న పథకం ముందుకు సాగక పోవడంతో ఫ్లోరైడ్ గ్రామాలకు శాప విమోచనం కలగడంలేదు. జిల్లాలోని దేవరకొండ, మునుగోడు, ఈ ప్రాంత ప్రజలు ఫ్లోరైడ్‌తో పోరాడుతున్నారు. ఫలితంగా నక్కలగండి ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలు అందించనున్నట్టు ఆనటి కెసిఆర్ ప్రభుత్వం ప్రకటించి, ముప్పై లక్షలు కేటాయించింది. కానీ ఈ ప్రభుత్వం ఈ పథకాన్ని నేటికీ పూర్తి చేయకపోవడంతో ప్రజలకు మంచినీటి లక్ష్యం నెరవేరడం లేదు. శ్రీశైలం ఎడమగట్టు సొరంగం పథకాన్ని చేపట్టి గ్రావిటీ ద్వారా 30 టీఎంసీల నీరు నల్గొండ జిల్లాలో అదనంగా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, 700 గ్రామాలకు తాగునీరు అందించాలని జిల్లా ప్రజలు ఆందోళన చేపట్టారు. దీంతో గతంలో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా శ్రీశైలం కుడి, ఎడమ కాల్వలకు శంకుస్థాపన చేశారు. అయితే కుడి కాలువ పనులు పూర్తయ్యాయి. ఎడమ కాలువ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీని పెండింగ్‌లో పెట్టి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడం జరిగింది. శ్రీశైలం సొరంగం పథకాన్ని చేపట్టాలన్న జిల్లా ప్రజల ఆందోళనతో అనుమతిచ్చారు. దీన్ని నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉండగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు కేటాయించనందున



పూర్తికాలేదు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే యాభై ఏళ్లు గడిచినా ఈ ప్రాజెక్టు పూర్తికాదు. కాబట్టి తక్షణమే పూర్తిచేసి అందులో అంతర్భాగమైన నక్కలగండి (లోయర్‌డిండి) రిజర్వాయర్ పనులను వెంటనే ప్రారంభించాలి. ఈ పథకంలో ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం ద్వారావచ్చే నాలుగువేల క్యూసెక్కులలో మూడువేల క్యూసెక్కులను దిగువ డిండి (నక్కలగండి) జలాశయం నుంచి రెండు స్టేజీలలో ఎగువ డిండికి 30 టీఎంసీల నీటిని ఎత్తిపోసి 3.4 లక్షల ఎకరాలకు సాగునీరందించే సౌకర్యం ఉన్నది. శ్రీశైలం సొరంగ మార్గం ద్వారా వచ్చే నీటిని నక్కలగండి (చందంపేట మండలం) వద్ద 7. టీఎంసీల సామర్థ్యంతో లోయర్ డిండి రిజర్వాయర్‌ను ఏర్పాటు చేస్తారు. అక్కడి నుంచి ఎడమ కాలువ ద్వారా ఏఎమ్మార్పీకి సరఫరా చేస్తారు. గోనబోయినపల్లి సమీపంలోని మేళ్లచెరువును మిడ్ డిండి రిజర్వాయర్‌గా 11 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తారు. మిడ్ డిండి నుంచి 12.75 కిలోమీటర్ల సొరంగం ద్వారా పంప్‌హౌస్‌కు నీటిని విడుదల చేసి, అక్కడి నుంచి 560 మీటర్ల పొడవు, మూడుమీటర్ల వ్యాసార్థం కలిగిన ఆరు పైపుల ద్వారా 134 మీటర్ల ఎత్తు నుంచి అప్పర్ డిండికి సరఫరా చేస్తారు. ప్రస్తుత డిండి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 7.2 టీఎంసీలకు పెంచుతారు. మధ్య డిండి రిజర్వాయర్ నుంచి .7 కిలోమీటర్ల పొడవు కాల్వలు తవ్వుతారు. ఈ కాలువకు మధ్యలో కాసారం, దేవరకొండ, సామలపల్లి గ్రామాల వద్ద 7 టీఎంసీల సామర్థ్యంతో మూడు రిజర్వాయర్లు నిర్మిస్తారు. ఇవేగాక మైనంపల్లి, ఉప్పువాగు, నాంపల్లి, ఇర్విన్ వద్ద కూడా రిజర్వాయర్లు ఏర్పాటు- చేస్తారు. మిడ్ డిండి ద్వారా డిండి, దేవరకొండ, చందంపేట, గుర్రంపోడ్, ఉప్పువాగు, నాంపల్లి, మునుగోడు, చండూరు, కనగల్లు, నల్గొండ మండలాలలో సుమా రు 90,500 ఎకరాలు, అచ్చంపేట మండలంలో 1000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. నల్గొండ జిల్లాలో పశ్చిమ భాగంగా ఉన్న దేవరకొండ, మునుగోడు, నల్గొండ నియోజకవర్గాల్లో 14 కరువు పీడిత మండలాలలో మహబూబ్‌నగర్ జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని ఐదు మండలాల్లో సాగు, తాగునీరు అందించే ఈ పథకానికి ప్రణాళిక చేశారు.

## యోగా, ధ్యానం,మానసిక ప్రశాంతతకు దోహదాం

### మానసిక ప్రశాంతతో రక్తపోటును అధిగమిద్దాం.. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.

విజయవాడ,మే17(సాక్ష్యం): మానసిక ప్రశాంతతకు దోహదమైన యోగాసనాలు, ధ్యానం ద్వారా ఒత్తిడినిక తట్టుకుని రక్తపోటుని నివారించుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన రక్తపోటు శిభిరాన్ని కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించి రక్తపోటు పరీక్షలను చేయించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవనశైలిలో మార్పులు, ఆహార అలవాట్లు నియంత్రణ, శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత చేకుర్చే యెగాసనాలు, ధ్యానం చేయడం ద్వారా రక్తపోటును నియంత్రించుకోవాల్సిన అవసరం ఉ ందన్నారు. రక్తపోటు అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుని రక్తపోటు బారిన పడకుండా స్వీయ నియంత్రణ పద్ధతులను పాటిస్తే ఆరోగ్య వంతమైన జీవనాన్ని గడపవచ్చునన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు ఒకవైపు విధినిర్వహణ మరో వైపు కుటుంబ భాధ్యతల కారణంగా ఆనారోగ్యానికి గురి అవుతారన్నారు. నిత్య జీవితంలో యోగా, ధ్యానం ఒక భాగంగా కావాలన్నారు. కొంత సమయం యోగాసనాలనకు కేటాయిస్తే మానసిక ప్రశాంతత పొంది రక్తపోటు వంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉండదని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనరసింహం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. యం. సుహాసిని, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరెడ్డి, వివిధ విభాగాల పర్యవేక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌కు మద్దతు

### అనంతలో తిరంగా ర్యాలీ

### భారత్ సత్తా చాటిందన్న మంత్రి పయ్యావుల

అనంతపురం,మే17(సాక్ష్యం): ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో దేశ సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ అనంతపురంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా.. జాతీయ జెండా చేత పట్టు-కుని నగర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్.. ఎమ్మెల్యేలు దగ్గుపాటి, పల్లె సింధూర, బండారు శ్రావణి ఇతర ప్రజా ప్రతినిధులు సహ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్ ,మాజీ సైనికులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నగరంలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ నుండి సప్తగిరి సర్కిల్ వద్ద ఉ న్న జాతీయ జెండా స్తంభం వరకు జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి మన త్రివిధ దళాల సత్తా చాటామన్నారు. ఉగ్రవాదం పేరుతో దేశాభివృద్ధిని అడ్డుకునే కుట్రలు, కుతంత్రాలు దేశాన్ని ఏమీ చేయలేవన్నారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మన దేశ సైన్యం శక్తి ఏంటన్నది యావత్ దేశానికి తెలిసిందన్నారు. పెహల్గాంలో అమాయక పర్యాటకుల ప్రాణాలు తీస్తే.. మన సైనికులు కేవలం ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడులు చేశారన్నారు. గుంటూరులో ఆపరేషన్ సింధూర్ సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మేయర్ కోవెలమూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ర్యాలీకి భారీగా హాజరైన ప్రజలు.. జాతీయ జెండాలతో నగరవీధులలో ర్యాలీ నిర్వహించారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అత్యంత దుర్మార్గం అని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదులను అంతం చేశామనన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న సైన్యానికి హట్సాఫ్ అని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళీ నాయక్ త్యాగాన్ని దేశ ప్రజలు మర్చిపోరన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి దేశ రక్షణే మొదటి ప్రాధాన్యం అని పెమ్మసాని చెప్పుకొచ్చారు.

## కాల్వల నిర్వహణను పట్టించుకోని వైకాపా: నిమ్మల

భీమవరం,మే17(సాక్ష్యం): వైకాపా హయాంలో కాల్వల నిర్వహణ పనులు కూడా పట్టించుకోలేదని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. కాల్వలు పూడుకుపోయి ఆయకట్టుకు సక్రమంగా నీరు అందని దుస్థితి ఏర్పడిందన్నారు. చిన్నతరహా నీటిపారుదలను విస్మరించారని మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పంట కాల్వలు, డ్రెయిన్ల మరమ్మతులకు కూటమి ప్రభుత్వం రూ.344 కోట్లు కేటాయించినట్లు- చెప్పారు. కాల్వల నుంచి మట్టి, తూడు, గుర్రపుడెక్క తొలగింపు పనులు చేపట్టామని, ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు- తెలిపారు. కాల్వల వెంబడి గ్రావెల్ రోడ్లు, కాంక్రీట్ గోడలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తుందని అన్నారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని అన్నారు.

## ప్రధాని మోడీతో లోకేశ్ కుటుంబం ఆత్మీయ భేటీ

న్యూఢిల్లీ,మే17(సాక్ష్యం): ప్రధాని నరేంద్ర మోదీతో ఏపీ మంత్రి నారా లోకేష్ ఫ్యామిలీ భేటీ- అయింది. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో ఈ భేటీ జరిగింది. శనివారం సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కుటుంబ సభ్యులు ప్రధానిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంత్రి నారా లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్ ప్రధానిని కలిశారు. అమరావతి పునర్నిర్మాణం కార్యక్రమం సందర్భంలో కుటుంబ సమేతంగా వచ్చి తనను కలవాలని నారా లోకేష్‌ను ప్రధాని మోదీ కోరిన నేపథ్యంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా నారా లోకేష్, బ్రాహ్మణిని కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ప్రధాని మోదీ, దేవాన్ష్‌ను ఆప్యాయంగా దగ్గరికి తీసుకుని మాట్లాడారు. ఈ భేటీలో రాష్ట్రంలోని పలు అంశాలు వీరిరువురి మధ్య చర్చకు వచ్చినట్టు- సమాచారం.

## జల్సాలకు అలవాటు పడి మోసాలు

విజయవాడ,మే17(సాక్ష్యం): చాలామంది పేకాట, బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలవుతున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతుండగా.. మరికొందరు ఈజీ మనీ కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. పేకాట, ఆన్‌లైన్ బెట్టింగ్, మద్యంకు బానిసైన ఓ వ్యక్తి కార్లు రెంటు-కు తీసుకొని.. యజమానులకు టోకరా వేశాడు. ఈఘటన విజయవాడలో చోటు-చేసుకుంది. అప్పుల ఊబిలో కూరుకుపోయిన కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతుండగా.. మరికొందరు ఈజీ మనీ కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. పేకాట, ఆన్‌లైన్ బెట్టింగ్, మద్యంకు బానిసైన ఓ వ్యక్తి కార్లు రెంటుకు తీసుకొని.. యజమానులకు టోకరా వేశాడు. ఈఘటన విజయవాడలో చోటు-చేసుకుంది.ట్రావెల్స్ తిప్పే యజమానులను సాయిరాం టార్గెట్ చేశాడు. సాయిరాం విజయవాడలోని పలు ప్రాంతాల్లో కార్ రెంటుకు తీసుకుని.. మొదట్లో ఒకటి, రెండు అద్దెలు కరెక్టుగా ఇచ్చేవాడు. నమ్మకం కుదిరాక పది రోజులు ఊరు వెళ్తున్నాను అని చెప్పి.. కార్లు తీసుకెళ్లి వేరే వేరే ప్రాంతాల్లో తాకట్టు- పెట్టేవాడు. వచ్చిన డబ్బుతో జూదాలు ఆడేవాడు. విజయవాడ పెనమలూరులో నివాసం ఉంటున్న కుందేటి సాయిరాం అనే వ్యక్తి పేకాట, ఆన్ లైన్ బెట్టింగ్ సహా మద్యంకు బానిసయ్యాడు. విజయవాడ కుమ్మరి పాలెం ప్రాంతానికి చెందిన కళ్యాణ్ అనే ట్రావెల్స్ యజమాని దగ్గర మార్చి 13వ తారీఖున మారుతి స్విఫ్ట్ డిజైర్ కారును సాయిరాం అద్దెకు తీసుకున్నాడు. కారు ఇంతకీ తిరిగి ఇవ్వకపోవడంతో.. ట్రావెల్స్ యజమాని కళ్యాణ్ భవానిపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# పంద్రాగస్ట్ నుంచి మహిళలకు ఉచిత బస్సులు

**పచ్చదనం, పరిశుభ్రత మన బాధ్యత కావాలి**

**175 నియోజకవర్గాల్లో రైతుబజార్ల ఏర్పాటు**

**సేంద్రియ కూరగాయలు అమ్మకం కోసం యత్నం**

**కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ పక్రియ**

**కర్నూలులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**

**స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు**

కర్నూలు,మే17(సాక్ష్యం): ఉచిత బస్సుప్రయాణంపై సిఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని మహిళలందరికీ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సదుయం కల్పిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. కర్నూలులో ఏర్పాటు- చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. ఇల్లు, పరిసరాలను శుభ్రంగా ఉ ంచుతామని ప్రజలతో ప్రమాణం చేయించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి నెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. పరిశుభ్రత మన జీవితంలో భాగస్వామ్యం కావాలన్నరు. ఇంటితో పాటు,పరిసరాలను పరిశుభ్రంగా ఉ ంచుకోవాలన్నారు. అలాగే నీటిని సంరక్షించే కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. ఉద్యోగులు కూడా ప్రతినెలా మూడో శనివారం శుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. రైతుబజార్లను 1999లో తానే ఏర్పాటు చేశాను. రైతులకు గిట్టుబాటుధర రావాలి.. వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన ఉత్పత్తులు అందజేయాలనే ఒక మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేశామని అన్నారు. మేం తెచ్చిన రైతు బజార్ల వల్ల రైతులు లబ్ధి పొందారు, వినియోగదారులకు కూడా ఎంతో మేలు జరిగిందన్నారు. మరిన్ని రైతు బజార్లను ఏర్పాటుచేస్తామని అన్నారు. కర్నూలు సి క్యాంప్ రైతు బజారును రూ.6 కోట్లతో ఆదర్శ రైతుబజారుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.. పక్కనే ఉన్న స్థలంలో అండర్ గ్రౌండ్ పార్కింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా సి క్యాంప్ రైతుబజార్‌లో ఏర్పాటు- చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ పక్రియను పరిశీలించారు. అనంతరం ధనలక్ష్మి నగర్‌లో ఉద్యానవనం అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 125 రైతు బజారులు ఉన్నాయి. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రైతు బజార్లకు సేంద్రియసాగులో పండించిన కూరగాయలు వచ్చేలా చూస్తామని



చెప్పారు. ప్రపంచం గర్వించేలా విశాఖలో యోగా డే నిర్వహిస్తాం.. ప్రధాని మోదీ కూడా వస్తున్నారు. యోగా దేను నెలరోజులపాటు నిర్వహిస్తాం. ప్రజలకు శిక్షణ ఇస్తాం అని బాబు అన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు అరగంట యోగా చేయాలని కోరుతున్నా. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో యోగా శిక్షణ ఇస్తాం. నెట్ జీరో వేస్ట్ కోసం ప్రజలంతా ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య రక్షణకు ఇదొక్కటే మార్గమని అన్నారు. ప్రపంచంలో ఏ వస్తువూ వృథా కాదు.. అన్నీ ఏదో ఒక రూపంలో ఉ పయోగపడతాయి. తడిచెత్త, పొడి చెత్తను వేరు చేయాలని అన్నారు. అక్టోబరు 2 నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త లేకుండా చూడాలని ఆదేశించానని అందుకు ప్రజలంతా సహకరించాలని అన్నారు.. చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేస్తున్నాం.. రెండు ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. రాజమహేంద్రవరం, విజయవాడ, నెల్లూరు, కడపలోనూ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం వెల్లడించారు. డ్వాక్రా, మెప్మా మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారుతున్నారు. గ్రామాల్లో చెత్తను ఎరువుగా మార్చే కేంద్రాలు ఏర్పాటు- చేస్తున్నాం. చెత్తను వేరు చేసి రీసైక్లింగ్‌కు పంపిస్తే.. వాటిని మళ్లీ వాడతారు. జపాన్‌లో ఎక్కడా రోడ్ల మీద కాగితం కనిపించదు.. అదీ సామాజిక బాధ్యత. ఆ దేశంలో రోడ్డుపై పేపర్ కనిపిస్తే ఇంటికి తీసుకెళ్లి చెత్తబుట్టలో వేస్తారు. మన రాష్ట్రంలో కూడా ప్రజల్లో చైతన్యం రావాలని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర మంత్రులు నారాయణ, ఎన్ఎండీ ఫరూఖ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, జిల్లా కలెక్టర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు కర్నూలు చేరుకున్న సీఎం చంద్రబాబుకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, మంత్రులు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు.

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర విజయవంతంలో ప్రజల భాగస్వామ్యం కీలకం..

### పచ్చని చెట్లను పెంచుదాం.. ఎండ వేడిమిని అధికమిద్దాం..: జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి.

విజయవాడ,మే17(సాక్ష్యం): స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర విజయవంతంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, పచ్చదనానికి ప్రాధాన్యతానిచ్చి చెట్లను పెంచడం ద్వారా ఎండ వేడిమిని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్ఏ) ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు.స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో "బీట్ ద హీట్" నినాదంతో సత్యనారాయణపూరం సర్కిల్-2 కార్యాలయం వద్ద నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమానికి భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్ఏ) ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై స్వచ్ఛత కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమాల విజయవంతంలో ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. ప్రభుత్వ పరంగా చేపట్టిన కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతులను చేసి వాటిని విజయవంతం చేయడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోగలమన్నారు. ఎండ వేడిని అధికమించేందుకు చెట్లను నాటి సంరక్షించడమే ఏకైక మార్గం అన్నారు. సాధారణంగా పట్టణాలలో ఎక్కువ శాతం భూమి కాంక్రీట్ తో కప్పబడి ఉంటున్న కారణంగా మొక్కలు పెరిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుందన్నారు. అందువల్ల పట్టణ ప్రాంతంలోని ప్రజలు అధిక వేడిమి బారిన పడతారన్నారు. దీనిని అధికమించేందుకు ప్రభుత్వ స్థలాలతో పాటు ప్రైవేట్ స్థలాలో కూడా మొక్కలను నాటి సంరక్షించాల్సిన అవసరం ఉ ందన్నారు. దీనితో పాటు విచ్చలవిడిగా ప్లాస్టిక్ వస్తువులను వినియోగించే చెడు సాంప్రదాయాన్ని విడనాడలన్నారు. జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేసి పర్యావరణాని పరిరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి తెలిపారు.స్థానిక శాసనసన సభ్యులు ప్రభుత్వ విప్ బొండా ఉ మామహేశ్వరరావు మట్లాడుతూ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ఒక బృహత్తరమైన కార్యక్రమం అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వాతావరణంలో వచ్చే మార్పులను అధిక మించేందుకు మొక్కలను పెంచాల్సిన అవసరం ఉ ందన్నారు. ప్లాస్టిక్ వాడకం పెనుభూతం లాటిదని పర్యావరణానికి హని కలిగించే ప్లాస్టిక్ వాడకం నిషేధాన్ని గట్టిగా అమలు చేయాలని లేదట్టే మన భావితరాలకు పెద్ద ముప్పు తప్పదని హెచ్చరించారు. వడగాల్పుల వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎండ వేడిని దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత మేరకు ప్రజలు జాగ్రత్త చర్యలు పాటించాలని కోరారు. నగర పాలక సంస్థ కమీషనర్ హెచ్ ఎం ధ్యాన చంద్ర మాట్లాడుతూ జనవరి నుండి ప్రతినెలా మూడో శనివారం ఒక ఇతివృత్తంతో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ఈ నెల బీట్ ది హీట్ నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎండ వేడిమిని తట్టుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలన్నారు. భవనాలలో నివాసం ఉంటున్న వారు టెర్రస్ గార్డ్‌న్ పెంపకం పై మక్కువ చూపాలన్నారు. బ్లేజ్ వాడగా పేరొందిన విజయవాడ నగరంలో వేసవిని దృష్టిలో పెట్టుకుని 64 వార్డులలో 186 సచివాలయ పరిధిలో 12 కోట్ల రూపాయలను వ్యయంతో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు 84 చలివేంద్రాలను ఏర్పాటు చేశామని, పశు వుల కొరకు 120 ప్రాంతాలలో పక్షుల కొరకు 50 ప్రాంతాలలో నీటి తొట్టెలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. అనంతరం హాజరైన అధికారులు సిబ్బంది ప్రజలతో పరిసరాల పరిశుభ్రత కొరకు కొంత సమయం కేటాయిస్తానని.. నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాలలో పాల్గొన్ని శ్రమ దానం చేసి, పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని నా తోటి వారికి కూడా స్వచ్ఛత పచ్చదనం పై అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్‌డివో కె. చైతన్య, అడిషనల్ కమీషనర్ ప్రాజెక్ట డా. డి. చంద్ర శేఖర్, ఛీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్‌రెడ్డి, ఇన్‌చార్జ్ చీఫ్ మెడిక్ హెల్త్ ఆఫీసర్ డా. గోపాలకృష్ణ, నాయక్, జాయింట్ డైరెక్టర్ అమృత, జోనల్ కమీషనర్ కె. ప్రభుదాస్,నగర పాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ హిత క్రమశిక్షణ రావాలి

### స్వచ్ఛాంద్ర లక్ష్యంగా ముందుకు సాగాలి


### స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్

విజయవాడ,మే17(సాక్ష్యం): పర్యావరణ హిత క్రమశిక్షణ, సమాజంపై బాధ్యతగా మన నుంచే మార్పు మొదలవ్వాలని, మనం వేసే ఒక చిన్న అడుగు, పెద్ద విజయానికి దారితీస్తుందని, అన్నింటా స్వచ్ఛత మెరుగైన జీవితానికి బాసటగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం జి.కొండూరు ఓల్డ్ శివసాయి హోటల్ సమీపంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సంపన్నమైన, ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర - 2047 దార్శనిక పత్రంలోని పది సూత్రాల్లో సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర అనేది ఒక సూత్రంగా ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రతి నెలా మూడో శనివారం ఒక ప్రత్యేక థీమ్‌తో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. ఈ నెల బీట్ ది హీట్ ఇతివృత్తంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతిఒక్కరూ పర్యావరణం, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని.. తప్పనిసరి పరిస్థితుల్లో విస్తృత ప్రజాప్రయోజన అభివృద్ధి కార్యక్రమం కోసం ఒక చెట్టు-ను నరకడం తప్పనిసరైతే పది మొక్కలు నాటాలని సూచించారు. హరిత విస్తీర్ణాన్ని పెంచడం వల్ల మనకు, భావితరాలకు ఆరోగ్యకర జీవితం సొంతమవుతుందని, సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. ప్రజలు వేసవి తాపాన్ని తట్టు-కునేందుకు వీలుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు కూడా భాగస్వాములవుతున్నారన్నారు. చలివేంద్రాల ఏర్పాటు, అన్ని కార్యాలయాల్లో మంచి నీటి సౌకర్యం ఉండేలా చూడటం, ఇంకుడు గుంతలు, నీటి రీఛార్జ్ నిర్మాణాలు తదితరాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నామన్నారు. వడదెబ్బ నుంచి రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలతో పాటు, వడదెబ్బకు గురైతే తీసుకోవాల్సిన ప్రాథమిక చికిత్స చర్యల గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. చిన్నారులకు బీట్ ది హీట్‌పై డ్రాయింగ్, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. కార్యాలయాలు, భవనాల -టె-ర్రాస్‌పై సోలార్ రిఫ్లెక్టివ్ వైట్ పెయింట్స్ వేయించి వేడిని తగ్గించే చర్యలను సూచిస్తున్నట్లు- తెలిపారు. ఉపాధి హామీ శ్రామికులు ఉదయం త్వరగా మొదలు పెట్టి పనులు పూర్తయ్యేలా చూస్తున్నామని.. పని ప్రదేశంలో నీటి సౌకర్యం ఉండేలా చూడటంతో పాటు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించజడం జరుగుతోందన్నారు. మనుషులతో పాటు పశుపక్ష్యాదులకు నీటి తొట్లు-, మట్టి పాత్రలు ఏర్పాటు-చేసి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు- తెలిపారు. నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తున్నట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పి.సుబ్బారావు, చెవుటూరు గ్రామ సర్పంచి పి.శ్రీదేవి, డీపీవో పి.లావణ్య కుమారి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డ్వామా పీడీ ఎ.రాము, తహసీల్దార్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బీవీ రామకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృతి

### కాకినాడలో ముగ్గురు, శ్రీకాకుళంలో ఒకరు మృత్యువాత

విజయవాడ,మే17(సాక్ష్యం): వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణంచెందారు. కాకినాడలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తుని హైవేపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. వేగంగా ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న వారు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు.




మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్ కి తరలించారు. మృతులు రాజమండ్రి అపోలో ఫార్మసి సిబ్బందిగా పోలీసులు గుర్తించారు. శుక్రవారం రాజమండ్రి నుంచి విశాఖపట్నంలో మీటింగ్ కి వెళ్లి, అనంతరం తిరిగి రాజమండ్రికి వస్తుండగా అర్ధరాత్రి ప్రమాదం చోటు-చేసుకుంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు తెలిపారు. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. తమ ఆత్మీయులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఇకపోతే శ్రీకాకుళం జిల్లాలో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రూరల్ మండలంలోని జాతీయ రహదారిలో నీలం జూట్ మిల్ దగ్గర ట్రావెల్ బస్సును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటనలో 15 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్‌లో రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో బస్సుతో సహా నాలుగు లారీలు ధ్వంసమయ్యారు. శ్రీకాకుళం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బరంపురం నుంచి శ్రీకాకుళం వెళ్తున్న ట్రావెల్ బస్సును ఓ గ్రానైట్ లారీ ఢీట్టింది. దాంతో వెనకాలే ఉన్న మరో గ్రానైట్ లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. సడన్ బ్రేక్ కారణంగా వెనుకనున్న లారీ క్యాబిన్‌పై ఓ గ్రానైట్ బ్లాక్ పడింది. లారీ క్యాబిన్‌లో ఇరుక్కుని డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటనలో మొత్తంగా బస్సుతో సహా నాలుగు లారీలు ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిలో ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు వచ్చి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

# సంస్కరణల పేరుతో పన్నుల భారం.. ప్రజా సంక్షేమంలో తీరని నిర్లక్ష్యం

కర్నూలు,మే17(సాక్ష్యం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంకు సంస్కరణల అమలులో భాగంగా పేద ప్రజలపై పన్నుల భారం మోపి, పేదల నడ్డి విరుస్తున్నాయని పలు ప్రజా సంఘాలు విమర్శించారు. స్థానిక సంస్థలు విధించాల్సిన పన్నులను ప్రభుత్వాలు విధించడం చట్టవిరుద్ధమన్నారు. దీని కారణంగా పేదలపై భారం పడుతోందన్నారు. దీనికి వ్యతిరేకంగా అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామన్నారు. ప్రపంచ బ్యాంకు నుండి అప్పులు పొందడం కోసం వారి ఒత్తిడి మేరకు ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నారని తెలిపారు. పంచాయతీ పాలకులు అరకొరగా సిమెంటు రోడ్లపై చెత్తను ఊడ్చించేసి అభివృద్ధి పనులకు వెచ్చించాల్సిన నిధులను తాము ఊడ్చుకుంటుంటారు. పంచాయతీ పరిధిలో మంజూరైన నిధులతో చేబట్టిన అభివృద్ధి పనులకన్నా ఆ నిధులను పాలకుల సొంత అభివృద్ధికే ఎక్కువ వెచ్చించుకున్నట్లు పంచాయతీలోని గ్రామాలను పరిశీలిస్తే ఎవ్వరికైనా అనుమానాలు రాక మానవు. ఇందుకు అధికారులు కూడా పూర్తి స్థాయిలో సహకరించినట్లు ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పంచాయతీ పరిధిలో అభివృద్ధి అంటే గ్రామాల ప్రజలకు నీటి సరఫరాలో లోటు చేయకుండా చర్యలు చేబట్టడం, ప్రతి గ్రామంలోనూ రాత్రివేళల్లో విద్యుత్ స్తంభాలకు బల్బులు వుండే విధంగా చూసుకోవడం. అన్ని చోట్లా ప్రజలు వీటినే ఆశిస్తారు. పంచాయతీ అభివృద్ధికి అవసరమైన నిధులు పెద్ద ఎత్తున మంజూరైనప్పటికి ఎవ్వరు కూడా పాలకుల్నిగానీ, అధికారుల్ని గాని ప్రశ్నించరు. గ్రామంలోని చేతి పంపులో నీళ్ళు రావడం లేదని మండల పరిషత్ కార్యాలయంలోని అధికారుల దృష్టికి తీసుకెళ్తే పైపులు తక్కువ పడ్డాయని పైపులు వేయడానికి బిల్లులు మంజూరు కావాలంటే సుమారు రెండు మాసాలు పడుతుండటంతో మేమేం చేయలేమని అధికారులు మాట దాట వేస్తున్నారు. ముఖ్యంగా పంచాయతీలో నిధులున్నప్పటికి వాటి వినియోగం కోసం మంజూరు చేయాలంటే జిల్లా కలెక్టర్ అనుమతి అవసరమని అధికారులు తెలిపారు. కలెక్టర్ గ్రామాలకు అవసరమైన నీటి సరఫరా విషయంలో నిధులను మంజూరు చేసే విషయంలో జాప్యం చేయకుండా వెటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం కానరాని వర్షాల కారణంగా ప్రతి గ్రామంలోని చేతిపంపులు, బోర్లలోని నీళ్ళ అడుగంటి ప్రజలు నీళ్ళ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చాలా బోర్లల్లో నీళ్ళ కొంచెం అడుగంటిన విషయం వాస్తవమైనా కూడా ఆ నీళ్ళు అందడానికి అవసరమైన పైపులు బోర్లల్లో కనిపించడం లేదు.

# రైతులు నచ్చిన, మెచ్చిన రెవిన్యూ చట్టం భూ భారతి

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 17 మే:
మెదక్ జిల్లా చిలిపి చెడు మండలం శీలం పల్లి రైతు వేదిక వద్ద భూభారతి చట్టం సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర పిసిరిస్ట్ చైర్మన్ మెట్టు సాయి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రెవెన్యూ మినిస్టర్ గా నేను మా స్వార్థం కోసం ఈ చట్టాన్ని చేయలేదు 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి అందులో ఉన్న ముఖ్యమైన అంశాలను తీసుకుని వేలాదిమంది అభిప్రాయాలను తీసుకొని మీరు నచ్చిన మెచ్చిన చట్టమే భూభారతి చట్టం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.. ఆనాడు ధరణి చట్టాన్ని తీసుకొచ్చారు కానీ సమస్యలు వస్తే దాన్ని పరిష్కరించే మార్గం చూపు లేదన్నారు దానికి కారణంగా భూములున్న ఆసాములు ఇబ్బంది పడ్డారని తెలిపారు. రైతుల భూ సమస్యలు గుర్తించే ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మనిషికి ఆధార్ ఎలా ఉంటుందో అదే విధంగా భూదాన్ను కూడా ఈ చట్టంలో పెట్టడం జరిగిందన్నారు. ఎక్కువగా భూములకు బౌండరీ లేకపోవడం మ్యాప్ లేకపోవడం వల్ల భూ సమస్యలు తలెత్తాయన్నారు. భూభారతి చట్టంలో సర్వే చేసి మ్యాపులు ఇచ్చి పాస్ బుక్ లో అప్లోడ్ చేస్తే శాశ్వతంగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సర్వే నంబర్ కి గాని ఆ ఖాతాకి గాని భవిష్యత్తులో ఎప్పుడు ఇబ్బందులు రావనిఈ సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో రిజిస్ట్రేషన్ టైం లోనే భూములకు సర్వే మ్యాప్ రిజిస్ట్రేషన్ తో పాటు మీ పాస్ బుక్ లో కానీ మీ డాక్యుమెంట్ లో కానీ అప్లోడ్ చేసే కార్యక్రమాన్ని ఈ చట్టంలో ప్రవేశపెట్టనున్న అని తెలిపారు.. భూభారతి చట్టంలో రైతులకు డాక్యుమెంట్ సాఫ్ట్ కాపీ తో పాటు హార్డ్ కాటు కూడా అందించి జమాబంది కార్యక్రమాన్ని కచ్చితంగా ఏర్పాటు చేస్తామన్నారు. శిల్పిచేడ్ మండలంలో ఉన్న 16 రెవెన్యూ గ్రామాల్లో 1000 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు వాటిని పరిష్కరించే విధంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. భూభారతి కోసం నాలుగు పైలెట్ మండలాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ మండలాల్లో వచ్చిన దరఖాస్తుల్లో సాదా బైనామ కాకుండా మిగతా అంశాలన్నిటిని జూన్ రెండు నాడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఫారెస్టు రెవెన్యూ దేవాలయాలకు సంబంధించిన కొన్ని భూతాగాదాలున్న మాట వాస్తవమని భూ సమస్యలు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ ప్రత్యక్షంగా సర్వే చేసి శాశ్వతంగా ఆ భూ సమస్యలకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజ్ కు సూచన చేశారు. ధరణిలో ఏ సమస్య వచ్చినా సివిల్ కోర్టుకు పోవాల్సి వచ్చేదని కానీ భూభారతిలో ఎమ్మార్వో ఆర్డీవో అడిషనల్ కలెక్టర్ సీసీఎల్ ఏ స్థాయిలో తప్పు జరిగితే ఆ స్థాయిలో అప్పిల్కు వెళ్లే అవకాశం ఈ చట్టంలో వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు అంతే కాకుండా ప్రత్యేకంగా ట్రిబ్యునల్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఎమ్మార్వో స్థాయి అధికారులతో వారి టీం మీ గ్రామానికి వస్తుందని భూభారతికి చట్టానికి సంబంధించి రెండు రోజుల ముందే మీకు దరఖాస్తు ఫారాలు ఇస్తారని మీ సమస్యలు ఇచ్చేసి అధికారులకు ఇస్తే మీ సమస్యను మీ గ్రామంలోని పరిష్కరించే విధంగా చూడడం జరుగుతుందన్నారు. రైతులెవరు భూభారతి చట్టం గురించి అభద్రతకు గురికా వద్దన్నారు మీరు నచ్చిన మెచ్చిన చట్టమే భూభారతి చట్టం అన్నారు. పేదవాడికి మంచి కలిగించే ఉద్దేశం కొద్దీ ఈ చట్టాన్ని సవరించే అవకాశం కూడా కల్పించడం జరిగింది అన్నారు. భూభారతి చట్టాన్ని అమలు చేసే దాంట్లో అధికారులు నిర్లక్ష్యం వహించిన స్వార్థపూరితమైన ఆలోచనతో ఎవరైనా రైతులను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే ఈ చట్టంలో ప్రొహిబిషన్ ఏర్పాటు చేశామని అలాంటి అధికారుల మీద కఠిన చర్యలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉంటాయని మంత్రి అధికారులను హెచ్చరించారు. అధికారులు మానవతా దృక్పథంతో ఉండాలని సూచించారు. ఇందులో ఏ రాజకీయ పార్టీ ముఖ్యం కాదు అన్నారు. రాష్ట్రంలో 32 మండలాలు భూభారత్ చట్టం తీసుకొచ్చామని జూన్ రెండు నాడు దాని ఫలితాలు ప్రజలకు అందుతాయి అన్నారు. ఆగస్టు 15 నాటికి భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలన్నిటినీ పరిష్కరించాలన్నది ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు.. ఈరోజు సాయంత్రం వరకు రాష్ట్రంలో సుమారు 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను భూభారతి చట్టం కోసం నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జూన్ రెండో తారీఖు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ట్రైని సర్వేయర్లని నియమిస్తామని మంత్రి స్పష్టం చేశారు.. ప్రతి మండలము యూనిట్ చేసి సర్వేలను ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చూస్తామన్నారు ఇప్పటివరకు ప్రభుత్వం తరఫున 256 మంది సర్వేయర్లు ఉన్నారని మరో వెయ్యి మంది సర్వేయర్లు ఉండే విధంగా కార్యక్రమం చేపడతామన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా 10,956 వీఆర్వో వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారని




గుర్తు చేశారు దాని వలన గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాల్లో నివసించే భూములు ఉన్న రైతులు రెవెన్యూ అధికారులు ఇబ్బంది గురయ్యారు అన్నారు. ప్రజల కోరిక మేరకు జూన్ రెండో తారీఖున 10,956 రెవెన్యూ అధికారులను నియమించడం జరుగుతుందన్నారు. పేదవాళ్లలో బహు పేదవారికి ఇల్లు నిర్మించాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్రంలో మొదటి విడతగా నాలుగున్నర లక్షల ఇండ్లు ఇస్తున్నామని అందులో భాగంగా నియోజకవర్గానికి 3500 చొప్పున ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి వివిధ స్థాయిలో ఆగిపోయిన వాటిని ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఆ శాఖ మంత్రిగా చెబుతున్నానని ఆయనస్పష్టం చేశారు.. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ.. అందరికీ మెతుకు పెట్టిన జిల్లా మెదక్ జిల్లా అని కొనియాడారు కానీ మెదక్ మాత్రం ఇప్పటికీ వెనుకబడే ఉందన్నారు. గత ప్రభుత్వం ధరణి తీసుకొచ్చి రైతులను గోస పెట్టిందని అలా ఈ ప్రభుత్వం ఉండకూడదని ఎంపీ రఘునందన్ రావు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. రెవిన్యూ పరంగా ఉమ్మడి మెదక్ జిల్లాను విభజించారని. మెదక్ సిద్దిపేట సంగారెడ్డి జిల్లాలో కొత్తగా ఏర్పడిన మండలాల్లో ఎమ్మార్వో ఎంపీడీవో పోలీస్ స్టేషన్ కార్యాలయం లేవని వాటికి ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ కింద నిధులు మంజూరు చేయాలని కోరారు. మూడు జిల్లాల కలెక్టర్లతో సమీక్షించి ప్రభుత్వ కార్యాలయం నిర్మించేలా కృషి చేయాలి అన్నారు. ఆధార్ కార్డు ఇచ్చినట్లే రైతులకు భూభారతి చట్టంలో భూధాన్ కార్డు ఇవ్వాలని ఆలోచన మంచి పరిణామం అన్నారు. గౌతాపూర్ గ్రామంలో 10 సంవత్సరాల నుంచి రైతులకు పట్టా పాస్ బుక్కు లేక వారు పండించిన ధాన్యాన్ని కూడా వారూ అమ్ముకునే పరిస్థితిలో లేదన్నారు వారంతా గిరిజన బిడ్డలేనని వారికి పాస్ బుక్ లు ఇప్పించి వారి సమస్యను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని. ఇదే విషయాన్ని నరసాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కూడా మంత్రి దృష్టికి తీసుకురాగా దానికి మంత్రి స్పందిస్తూ గౌతాపూర్ రైతుల సమస్యను త్వరలోనే పరిష్కరించి పట్టా పాస్ బుక్కులు ఇంటికి వచ్చే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు.. చిన్న చిన్న విషయాలకు రైతులు కోర్టులకు వెళ్తున్నారని దానివలన కోర్టులపై భారం పడుతుందని ఇప్పటికే దేశంలో 5 కోట్ల కేసులు సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్నాయని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. భూభారతి చట్టంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద నా నియోజకవర్గంలో నా మండలాన్ని ఎంపిక చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు.

చాలా సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయని భావిస్తున్నాన్నారు. గతంలో ధరణిలో చాలా సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు సాదా బైనామా కింద దరఖాస్తులు పెట్టుకున్న వారికి కూడా భూభారతిలో అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు భూమి తక్కువగా %బఅఎఅ% రైతులు ఎక్కువమంది ఉన్నారని అలాంటి వాటిని పరిష్కరించాలన్నారు. మెదక్ జిల్లాలో అటవీ ప్రాంతం ఎక్కువగా ఉంది కాబట్టి రెవెన్యూ ఫారెస్టు సంబంధించిన భూతాగాదాలను పరిష్కరించాలన్నారు అలా శివంపేట మండలం నవ పేటకు సంబంధించి గ్రామం మొత్తం 1400 ఎకరాలు రెవెన్యూ ఫారెస్ట్ వల్ల ఒక్కరికి కూడా పట్టా సర్టిఫికెట్ ఇవ్వలేదు అన్నారు దాని స్పెషల్ కేసు కింద తీసుకొని ఆ సమస్యను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కొంగోడు, రత్నాపూర్ గ్రామాలకు సంబంధించి పరంపోగు భూములను పరిష్కరించాలని ఆమె మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.. సిల్క్ సైడ్ మండలం కొత్తగా ఏర్పాటు అయిందని ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయం లేదని వాటికి నూతన భవనాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే నర్సాపూర్ %శ్రీశీ% ఆర్డీవో కార్యాలయం ఎన్ఆర్ఈజీఎస్ భవనంలో నడుస్తుందని ఆడియో కార్యాలయం మంజూరు చేయాలని మంత్రిని కోరారు.. నర్సాపూర్ నియోజకవర్గంలో గతంలో నర్సాపూర్లో నిర్మించిన 500 హత్నూరలో 140 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు చాలావరకు పెండింగ్లో ఉన్నాయని వాటికోసం నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు.. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.. అంతారం గ్రామాన్ని కౌడిపల్లి రెవెన్యూలో కలపాలని ఆమె కోరారు.. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రెవెన్యూ వివాదహిత మండలం గా చిలిపిచేడు మండలాన్ని తీర్చిదిద్దాం... అని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మినిస్టర్ సూచన ప్రకారం ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో 14 నాడు భూభారతి చట్టం ప్రజలకు రైతులకు అంకితం ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి వర్యుల ఆదేశానుసారం ప్రతి మండలంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు పాత ధరణి పోర్టల్ ఉన్న ఇబ్బందులను సరి చేసే విధంగా కొత్త భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారన్నారు.మండలంలో 16 రెవెన్యూ గ్రామాలను తాసిల్దార్ నేతృత్వంలోని బృందం తో పర్యటించి దరఖాస్తులు తీసుకున్నాం.. అని వివరించారు. ఈ రెవెన్యూ సదస్సులో సుమారుగా 1000 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.జూన్ రెండు నుంచి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తాం.. అని అన్నారు. అనంతరం చిలిపి చెడు మండలంలో ఉన్న ఐదు మంది రైతులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను మంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి. మెదక్ ఆర్డిఓ రమాదేవి నరసాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి. నర్సాపూర్ తాసిల్దార్లు శ్రీనివాస్, ఆంజనేయులు సహదేవ్ ఆర్ఐ లు శ్రీహరి, సునీల్ సింగ్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## భారత్ దాడులతో తీవ్రంగానే నష్టపోయాం
## ఎట్టకేలకు అంగీకరించి పాక్ ప్రధాని

ఇస్లామాబాద్,మే17(సాక్ష్యం): భారత్ దాడులపై పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇన్ని రోజులు బుకాయించిన పాక్.. భారత్ దాడులు చేసిందని ఒప్పుకుంది. శుక్రవారం ఇస్లామాబాద్లో జరిగిన ఓ కార్యక్రమంలో పాక్ ప్రధాని షరీఫ్ ప్రసంగిస్తూ.. నూర్ ఖాన్తోపాటు- పలు వైమానిక స్థావరాలపై భారత్ దాడులు జరిపిందని అంగీకరించారు. ఆపరేషన్ సిందూర్లో భాగంగా తమ కీలకమైన వైమానిక స్థావరాలపై భారత్ ఖచ్చితమైన దాడులు జరిపినట్లు ధృవీకరించారు. భారత ఆపరేషన్ ప్రారంభమైన కొన్ని క్షణాల తర్వాత, ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ తనను తెల్లవారుజామున 2.30 గంటలకు నిద్రలేపారని షరీఫ్ అన్నారు. జనరల్ మునీర్.. నాకు వ్యక్తిగతంగా ఫోన్ చేసి దాడుల గురించి తెలియజేశారు. ఇది తీవ్ర ఆందోళన కలిగించే క్షణం. ఆ సమయంలో మా వైమానిక దళం స్థానిక సాంకేతిక పరిజ్ఞానం, చైనీస్ యుద్ధ విమానాలను వినియోగించిందని షరీఫ్ చెప్పారు. కాగా, బిజెపి జాతీయ ఐటీ- విభాగం చీఫ్ అమిత్ మాల్వియా.. పాక్ ప్రధాని మాట్లాడిన వీడియో ఎక్స్ లో పోస్ట్ చేస్తూ.. ఇది ఆపరేషన్ సిందూర్.. ధైర్యం, సామర్థ్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. సిందూర్తో ఉగ్రవాదుల్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్కు భారత్ గట్టిగా బుద్ధి చెప్పిన విషయం తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడికి 'ఆపరేషన్ సిందూర్' తో పాక్ పై భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుంది. ఆ దేశంలోని ఉగ్ర స్థావరాలు, వైమానిక స్థావరాలను ధ్వంసం చేసింది. భారత్ దాడితో తోకముడిచిన దాయాది.. చివరికి కాళ్లబేరానికి వచ్చింది. అయితే, ఇన్నాళ్లూ తమకు జరిగిన నష్టాన్ని కప్పిపుచ్చుకుంటూ వస్తోన్న పాక్.. తాజాగా దాన్ని అంగీకరించింది. తమ కీలక ఎయిర్బేస్లపై భారత్ వైమానికి దాడులు జరిపిందని ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మీడియా సాక్షిగా ఒప్పుకున్నారు. మే 10 తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్లో భాగంగా తమ కీలకమైన వైమానిక స్థావరాలపై భారతదేశం జరిపిన ఖచ్చితమైన దాడులను ధ్రువీకరించారు.

## కాశ్మీర్ అంశమే పాక్ జీవనాడి

న్యూఢిల్లీ,మే17(సాక్ష్యం): ఆర్థిక పరంగానే కాదు.. పాకిస్థాన్ అన్ని విధాలుగా పతనమైన దేశమని ఆర్మీ మాజీ చీఫ్ నిర్మల్ చందర్ విజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.పాక్ అబద్ధాల పుట్ట అని.. వాళ్లను అస్సలు నమ్మొద్దని చెప్పారు. ఆ దేశాన్ని ప్రభుత్వం కాదు.. ఆర్మీనే నడుపుతోందన్నారు. అన్ని విధాలుగా పతనమైన పాక్ను కశ్మీర్ అంశమే ఐక్యతగా ఉంచుతోందన్నారు. అన్ని సమస్యల్ని కప్పిపుచ్చుకోవడానికి కశ్మీర్ను ఒక ఆయుధంగా అక్కడి నేతలు, ఆర్మీ మలచుకుందన్నారు. భారత్ ఎంత శక్తిమంతమైన దేశం, మనం ఎంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామో మొత్తం ప్రపంచం ఇప్పుడు అర్థం చేసుకుంటోందన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సైనికాధికారులు ఇచ్చిన ఫస్ట్ బ్రీఫింగే దీనికి సరైన ఉదాహరణ అని ఆయన మెచ్చుకున్నారు. విదేశీ వ్యవహారాల శాఖ సెక్రెటరీతో కలసి ఇద్దరు మహిళా అధికారులు మాట్లాడిన తీరు, ఆపరేషన్ సిందూర్ గురించి వివరించిన విధానం అదిరిపోయిందన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్కు భారత్ చుక్కలు చూపించింది భారత్. పహల్గాం దాడి దరిమిలా టెర్రరిస్టులతో పాటు- వారికి అండగా ఉంటు-న్న శత్రుదేశంపై ఉరుములా విరుచుకుపడుతోంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రస్థావరాల మీద అటాక్ చేయడం, ఆ తర్వాత ప్రతిదాడులకు తెగించిన పాక్పై డ్రోన్లు, మిసైళ్లతో ఇండియా ఓ రేంజ్లో విరుచుకుపడటం ప్రపంచదేశాలు కూడా చూశాయి. తమ జోలికొస్తే తాటతీస్తామంటూ భారత్ చేసిన సింహగర్జన పాక్తో పాటు- ఆ దేశానికి సాయం చేస్తున్న టర్కీ, అజర్బైజాన్, చైనాకూ వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. యుద్ధంతోనే కాదు దౌత్యంతోనూ పాక్ను ఇబ్బందులపాలు చేస్తోంది ఇండియా. వాళ్ల అసలు రూపాన్ని ప్రపంచ దేశాల ముందు బయటపెట్టేందుకు సిద్ధమవుతోంది.

# కాశ్మీర్ పండిట్లలో భరోసా నింపాలి

## వారిని తిరిగి స్వస్థలాలకురప్పించాలి
## పాక్ దుశ్చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

న్యూఢిల్లీ,మే17(సాక్ష్యం):
బిజెపిని అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యంగా అక్కడి నేతలు ఇంతకాలం చేసిన రాజకీయ డ్రామాలకు తెరపడనుంది. పహల్గామ్ ఉగ్రదాడి, పాక్పై భారత్ చర్యలు, ఆపరేషన్ సిందూర్ తరవాత ఇక కాశ్మీర్ నేతల వైఖరి మారాలి. ముఖ్యంగా మెహబూబా ముఫ్తీ తనపాక్ అనుకూల వైఖరిని విడనాడాలి. ఫరూక్ అబ్దుల్లా కూడా మారాలి. కేంద్రం తీసుకుంటున్న శాంతి చర్యలకు ఇంతకాలం మెహబూబా ముఫ్తీ కూడా గండికొట్టారు.




పూర్తి పాక్ అనుకూల విధానాలను నరనరాన జీర్ణించుకున్న హురియత్ నేతలు కాశ్మీర్లో శాంతి స్థాపనకు కేంద్రం చేసిన యత్నాలను ఆదినుంచీ గండికొట్టారు. అక్కడ 370 ఆర్టికల్ను అడ్డం పెట్టుకుని ఇంతకాలం హురియత్ నేతలకు తోడు మెహబూబా ముఫ్తీ, అబ్దుల్లాలు పాక్తో కలసి దేశ విద్రోహ చర్యలకు పాల్పడుతూ వచ్చారు. ప్రజలను రెచ్చగొడుతూ యువతను పక్కదారి పట్టించారు.అక్కడున్న పండిట్లను ఊచకోత కోశారు. మతమార్పిళ్లు చేశారు. భారత్తో సంబధం లేకుండా కాశ్మీర్ను పెంచి పోషించారు. దీనికి ముమ్మాటికీ కాంగ్రెస్దే బాధ్యత. 370 రద్దుతో హురియత్ నేతలకు స్థానం లేకుండా పోయింది. అలాగే అక్కడి నుంచి తరిమి వేయబడ్డ వేలాది కాశ్మీర్ పండిట్లతో కూడా సమస్యలు చర్చించడం ద్వారా వారిలో ధైర్యం కల్పించాలి. కాశ్మీర్లో అసలు జరుగుతున్నదేమిటో ప్రపంచానికి తెలిసింది. నిజానికి పండింట్లను ముందుగా వారిని తమ స్వస్థలాలకు పంపి రక్షణ కల్పించాలి. వారికి అక్కడే ఉద్యోగ, ఉపాధి కార్యాక్రమాలు కల్పించాలి. ఇప్పుడు అదొక పెద్ద టాస్క్గా తీసుకుని, దేశంలో ఎక్కడెక్కో ఉంటున్న పండిట్లను తిరిగి కాశ్మీర్కు చేర్చాలి. అక్కడి ముఫ్తీలు,అబ్దుల్లాలే ఒక్కరే కాశ్మీర్ ప్రజలు కాదని గుర్తుంచుకోవాలి. కనీస మర్యాద, గౌరవం లేకుండా తామేదో ఇతర దేశస్థుల మాదిరిగా ఇంతకాలం నేతలు వ్యవహరిస్తూ వచ్చారు. ఇంతకాలం వారి పెడధోరణికి నిదర్శనంగా గుర్తుంచుకోవాలి. విచ్ఛిన్నకర ధోరణితో కాశ్మీర్లో మరింత ఆజ్యం పోస్తూ వచ్చారు. వారంతా కావాలని పాక్ కొమ్ముకాస్తూ భారత్లో వేర్పాటు వాద కార్యకలాపాలకు మద్దతు పలికారు. వీరంతా తాము అనుకున్న రీతిలో కాశ్మీర్ నడవాలని అనుకున్నారు. పాక్ వీరికి భారత్ వ్యతిరేక ఉగ్రవాదాన్ని నూరిపోస్తోంది. 370 ఆర్టికల్ కాశ్మీర్ అభివృద్ధికి అడ్డుగా నిలవడమే గాకుండా కాశ్మీరీ పండింట్లకు చోటులేకుండా చేసింది. దీనిరద్దుతో ఇప్పుడు పండిట్లు తమ స్వస్థలాలకు చేరుకునే అవకాశం వచ్చినా అది సాకారం కావడం లేదు. కాశ్మీర్ సాధారణ స్థితికి రావాడం జీర్ణించుకోలేని ఉగగ్రమూకలు పండిట్లను మళ్లీ లక్ష్యంగా చేసుకుని కాల్పులకు తెగబడుతున్నారు. ముందు పండిట్లను కాశ్మీర్లో స్వేచ్ఛగా జీవించే చర్యలు తీసుకోవాలి. అలా చేస్తేనే కాశ్మీర్ అందరిదన్న భావన ఉంటుంది. కాశ్మీరీ పండిట్లను జాడ లేకుండా తరిమేసినా గత ప్రభుత్వాలు ఏనాడూ అక్కడ నివారణ చర్యలు తీసుకుని అక్కడి ప్రజలను భారత్తో మమేకం చేయలేకపోయింది. రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి విషయాల్లో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ వచ్చాయి. బిజెపి కఠినంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించడంలో చొరవ తీసుకుంటున్నా దానిని విఫలం చేశారు. పాక్ పాలకులతో స్నేహం పెంచుకోవడం ద్వారా తీవ్రవాద గ్రూపులు కాశ్మీర్ను నిత్యం కల్లోల క్షేత్రంగా రగిలిస్తూనే ఉండాలని కొందరు నేతలు కోరుకుంటున్నారు. అందువల్ల ముందుగా కాశ్మీర్ నుంచి తరిమివేయబడ్డ పండిట్లను ఇతర ప్రాంత ప్రజలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అలా చికిత్సకు శ్రీకారం చుట్టాలి. అప్పుడే మిగతా వర్గాల ప్రజలు కూడా విశ్వాసంలోకి తీసుకునే ప్రయత్నం చేయాలి. ఇందుకోసం కొంత కఠిన వైఖరినే కేంద్రం అవలంబించాలి. రాజకీయ లబ్ధికి స్థానిక అవకాశాలను ఉపయోగించుకుంటున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా వ్యూహాలు ఉండాలి. నరేంద్రమోదీ ప్రభుత్వం కాశ్మీర్ సమస్య, కాశ్మీర్ పట్ల వివేకవంతమైన వైఖరితో ముందుకు వెళ్లడం స్వాగతించాలి. ప్రధాని మోడీ ప్రయత్నాలు ఫలించాలంటే ప్రతిపక్షం కూడా ఆయనకు బాసటగా ఉండాలి. అయితే పక్కలో బల్లెంలా ఉన్న పాక్ పాలకులు కాశ్మీర్లో ఆజ్యం పోస్తూ ఉగ్రవాదులను ఎగదోస్తున్నారు.

# దశదిశలా కొండపల్లి ఖ్యాతి

## పర్యాటకులను ఆకట్టుకునేలా ఎక్స్పీరియన్స్ సెంటర్.. పనులను పరిశీలించిన కలెక్టర్ లక్ష్మీశ

విజయవాడ,మే17(సాక్ష్యం):
దేశ, విదేశాలలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్న బావితరాల కొండపల్లి బొమ్మ ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా ఎక్స్పీరియన్స్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లిలో శనివారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పర్యాటక మున్సిపల్ శాఖల అధికారులతో ఎక్స్పీరియన్స్ సెంటర్ ఏర్పాటు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. పర్యాటకంగా జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు అపార అవకాశాలున్నాయన్నారు. చారిత్రక, సాంస్కృతిక ఔన్నత్యమున్న జిల్లాను పర్యాటక హబ్గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా ప్యాకేజీలకు కూడా రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా శతాబ్దాల చారిత్రక వారసత్వానికి సజీవ సాక్ష్యంగా ఉన్న కొండపల్లి బొమ్మ విశిష్టతను పర్యాటకులకు చాటిచెప్పేలా ఎక్స్పీరియన్స్ సెంటర్ను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఎక్స్పీరియన్స్ సెంటర్లో కొండపల్లి బొమ్మల విశిష్టతను తెలిపేలా అందమైన పెయింటింగ్స్తో ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలన్నారు. భవనంలో మౌలిక వసతులను అభివృద్ధి చేసి, సుందరీకరణతో ఆకర్షణీయంగా రూపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొండపల్లి బొమ్మ చారిత్రక వైభవం, బొమ్మల తయారీకి ఉపయోగించే తెల్ల పొణికి చెక్క ప్రాచుర్యాన్ని, బొమ్మలకు సంబంధించిన విశేషాలను పర్యాటకులకు కళ్లకు కట్టినట్లుగా తెలియజేసి ప్రత్యక్ష అనుభూతి పొందేలా ఎక్స్పీరియన్స్ సెంటర్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఇప్పటికే రూపొందించిన డిజైన్ ఆధారంగా ఎక్స్పీరియన్స్ సెంటర్ పనులు వేగవంతం



చేయాలన్నారు. నగర పంచాయతీ అధికారులు పరిశరాలను పరిశుభ్ర పరచి శానిటేషన్ను మెరుగు పరచాలన్నారు. కొండపల్లి ఖిల్లాను పర్యటించే పర్యాటకులకు కొండపల్లి బొమ్మల ఎక్స్పీరియన్ సెంటర్ పర్యాటకులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కొండపల్లి బొమ్మల కాలనీ నుండి ఖిల్లా వరకు పర్యాటకులు ట్రెక్కింగ్ నిర్వహించుకునేలా చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి త్వరితగతిన వినియోగంలోనికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏపి టూరిజం ఆథారిటీ ఛీఫ్ మార్కెంటింగ్ ఆఫీసర్ ఎస్. పద్మారాణి, టూరిజం కన్సల్టెంట్ సాహితి, జిల్లా పర్యాటక అధికారి ఏ. శిల్ప, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన, తదితరులు ఉన్నారు.

# స్థిరమైన బుద్ధి



మన జీవిత ప్రయాణంలో మనం ఎన్నో విషయాలను వింటూ ఉంటాం. వాటిలో ఒకే అంశం గురించి విరుద్ధమైన అభిప్రాయాలు ఉంటాయి. ఇది మనకు కలవరపాటు కలిగిస్తాయి. వార్తలు కావచ్చు, ఇతరుల అనుభవాలు కావచ్చు, నమ్మకాలు కావచ్చు. వాటి మీద వివిధ అభిప్రాయాలు, వాదనలు విన్నప్పుడు.మన జీవిత ప్రయాణంలో మనం ఎన్నో విషయాలను వింటూ ఉంటాం. వాటిలో ఒకే అంశం గురించి విరుద్ధమైన అభిప్రాయాలు ఉంటాయి. ఇది మనకు కలవరపాటు కలిగిస్తాయి. వార్తలు కావచ్చు, ఇతరుల అనుభవాలు కావచ్చు, నమ్మకాలు కావచ్చు. వాటి మీద వివిధ అభిప్రాయాలు, వాదనలు విన్నప్పుడు కూడా మన బుద్ధి స్థిరంగా ఉన్నప్పుడే అత్యున్నతమైన యోగ స్థితిని పొందుతామని 'భగవద్గీత'లో శ్రీకృష్ణుడు బోధించాడు. దీనిలోని అంతరార్థాన్ని అవగాహన చేసుకోవడానికి చెట్టు సరైన ఉదాహరణ. చెట్టు పైభాగం మనకు కనిపిస్తుంది. దాని కింది భాగం వేర్ల మూల వ్యవస్థతో కూడి ఉంటుంది. అది బయటకు కనిపించదు. పైభాగం తీవ్రమైన గాలులకు ఊగుతూ ఉంటుంది. కానీ దానివల్ల వేర్ల వ్యవస్థ ప్రభావితం కాదు. ఎగువ భాగం బాహ్య శక్తుల ప్రభావంతో ఊగిపోతూ ఉంటే... దిగువ భాగం నిశ్చలంగా, సమాధి స్థితిలో ఉన్నట్టు ఉంటుంది. అది స్థిరంగా ఉడడంతోపాటు మొత్తం చెట్టుకు పోషకాహారాన్ని అందించే బాధ్యతను నిర్వహిస్తుంది. బాహ్యభాగం ఊగిసలాడుతూ... అంతర్గతంగా నిశ్చలంగా ఉండడమే చెట్టుకు యోగ స్థితి.అజ్ఞాన స్థితిలో ఉన్నప్పుడు మన బుద్ధి చంచలంగా ఉంటుంది. అది బయటి విషయాల ప్రభావానికి గురై దానంతట అదే ఊగిసలాడుతూ ఉంటుంది. తాత్కాలికమైన స్పందనలు, ఉద్వేగాలు, కోపాల రూపంలో ఈ ఊగిసలాట మన నుంచి బయటకు వస్తుంది. మన జీవితాలను సమస్యాత్మకం చేస్తుంది. మన వ్యక్తిగత జీవితాలనే కాదు, మన కుటుంబ సభ్యుల జీవితాలను, మనం పని చేసే చోట తోటి వారి జీవితాలను కూడా ఇది సమస్యాత్మకంగా మారుస్తుంది. కొందరు ఈ ఊగిసలాటను అణచివెయ్యడం కోసం ముఖానికి ఒక ముసుగు తొడుక్కుంటారు. అందరిముందూ ధైర్యంగా, ఆహ్లాదంగా ఉన్నట్టు ప్రవర్తిస్తారు. కానీ ఇది ఎక్కువకాలం సాగదు. ఈ బాహ్యమైన ఊగిసలాటలు అనిత్యమైనవని తెలుసుకొని... నిశ్చలంగా ఉన్న అంతరాత్మను చేరుకోవడమే దీనికి పరిష్కారమని శ్రీకృష్ణుడు స్పష్టం చేశాడు.ల

# అంతా సమానమే

సమాజంలో కొన్ని ఆచారాలు, సంప్రదాయాలు, పద్ధతులు ఉంటాయి. సాధారణ ప్రజలు వాటిని సాధ్యమైనంతవరకూ ఆచరిస్తారు. వయస్సులో పెద్దవారు వస్తే చిన్నవారు లేచి నిలబడతారు. పండితులు వస్తే పామరులు లేచి నిలబడి నమస్కరిస్తారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు వస్తే... ఇతరులు వారికి స్వాగతం పలికి, పూలదండలు వేసి, శాలువాలు కప్పి తమ గౌరవాన్ని చాటుతారు. కానీ జ్ఞానులు ఇలాంటి సాంఘిక ఆచారాలు పాటించడంలో శ్రద్ధసమాజంలో కొన్ని ఆచారాలు, సంప్రదాయాలు, పద్ధతులు ఉంటాయి. సాధారణ ప్రజలు వాటిని సాధ్యమైనంతవరకూ ఆచరిస్తారు. వయస్సులో పెద్దవారు వస్తే చిన్నవారు లేచి నిలబడతారు. పండితులు వస్తే పామరులు లేచి నిలబడి నమస్కరిస్తారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు వస్తే... ఇతరులు వారికి స్వాగతం పలికి, పూలదండలు వేసి, శాలువాలు కప్పి తమ గౌరవాన్ని చాటుతారు. కానీ జ్ఞానులు ఇలాంటి సాంఘిక ఆచారాలు పాటించడంలో శ్రద్ధ చూపించరు. పెద్దలు, పిన్నలు, ధనికులు, పేదలు, , పండితులు, పామరులు, రాజులు, సామాన్యులు... ఇలా అందరిపట్లా సమభావమే కనబరుస్తారు. వారికి అణకువ



ఉండదు, అహంకారం కూడా ఉండదు. సమత్వ గుణం వారిలో తొణికిసలాడుతూ ఉంటుంది. తమలో లేని అణకువను, నమ్రతను కృత్రిమంగా తెచ్చిపెట్టుకొని నటించరు. తమకు ఏది చేయాలని తోస్తే అది చేస్తారు. ''నాకు అణకువ మీద విశ్వాసం లేదు. నేను సమదర్శిత్వాన్ని నమ్ముతాను'' అన్నారు స్వామి వివేకానంద. అలాంటి వ్యక్తి లావోట్జు. చైనా తత్త్వవేత్తలలో కన్ఫ్యూసియస్ ప్రముఖుడు. అతను అన్ని మర్యాదలు, ఆచారాలు, పద్ధతులు తెలిసినవాడు. ప్రజలందరూ లావోట్జు గురించి గొప్పగా చెప్పుకోవడం అతను విన్నాడు. ఎక్కడో మారుమూల ప్రాంతంలో ఉన్న లావోట్జును వెతుక్కుంటూ వెళ్ళి కలిశాడు. ప్రశాంతంగా కూర్చొని ఉన్న లావోట్జుతో ''నేను కన్ఫ్యూసియస్‌ని. మీతో కొన్ని విషయాలు చర్చించాలని వచ్చాను'' అన్నాడు. తన గొప్పతనం గురించి లావోట్జు విని ఉంటాడనీ, తను ఎవరో చెప్పిన వెంటనే లేచి నిలబడతాడనీ ఊహించాడు. కానీ లావోట్జు లేచి నిలబడలేదు.అప్పుడు కన్ఫ్యూసియస్ ''నేను నీకన్నా వయసులో పెద్దవాణ్ణి. పాండిత్యంలో నిన్ను మించినవాణ్ణి. లేచి నిలబడాలనే మర్యాద కూడా నీకు తెలీదా''? అన్నాడు కోపంగా.లావోట్జు గట్టిగా నవ్వి ''నాకన్నా ఎవరూ పెద్దవారూ లేరు, చిన్నవారూ లేరు. 'నేను', 'పెద్దవాణ్ణి' అనే అహంకారాన్ని పక్కన పెట్టి కూర్చో, మాట్లాడుకొందాం'' అన్నాడు.కన్ఫ్యూసియస్‌కు కనువిప్పు కలిగింది. తనకు ఉన్నది ఉత్త పాండిత్యమేననీ, లావోట్జుకు ఉన్నది అనుభవ జ్ఞానమనీ, ఆ జ్ఞానం ముందు తన మేధస్సు, పాండిత్యం నిర్జీవ పదార్థాలనీ తెలిసివచ్చింది. లావోట్జు తను ఊహించలేనంత ఉన్నతుడని గ్రహించాడు. అతనికి నమస్కరించి, వెనుతిరిగి వెళ్ళిపోయాడు.

# ఫలితాలు ఇచ్చేది అదే!

జీవితంలో మంచి ఫలితాలు పొందడానికి పూర్వ పుణ్యాలే కారణమవుతాయని తన 'నీతి శతకం'లోని ఈ శ్లోకంలో భర్తృహరి వర్ణించాడు. దాన్ని...

**ఫలితాలు ఇచ్చేది అదే!**

**నైవాకృతిః ఫలతి నైవ కులం న శీలం**
**విద్యాపి నైవ న చ యత్న కృతాపి సేవా**
**భాగ్యాని పూర్వతపసా ఖలు సంచితాని**
**కాలే ఫలంతి పురుషస్య యథైవ వృక్షాః..**

జీవితంలో మంచి ఫలితాలు పొందడానికి పూర్వ పుణ్యాలే కారణమవుతాయని తన'నీతి శతకం'లోని ఈ శ్లోకంలో భర్తృహరి వర్ణించాడు. దాన్ని...


రమ్యరూపంబు, విద్యయు, రాజసేవ
కులము శీలంబు జాలవు ఫల మొసంగ
బూర్వపుణ్య సంచిత భాగ్యములు ఫలించు
గాలమున బనసాది వృక్షముల కరణి...

అనే పద్యరూపంలో ఏనుగు లక్ష్మణకవి తెలుగువారికి అందించాడు.

భావం: అందమైన రూపం, ఉన్నతమైన విద్య, గొప్ప కులం, మంచి నడవడిక, అధికారంలో ఉన్నవారి ఆశ్రయం... ఇవేవీ మనిషికి గొప్ప ఫలితాలను ఎల్లప్పుడూ ఇవ్వలేవు. కొన్నిసార్లు వాటివల్ల ప్రయోజనం ఉండదు. పూర్వం చేసిన పుణ్యం వల్ల మాత్రమే కర్మ ఫలం లభిస్తుంది. చెట్లు నాటిన తరువాత... అవి పెరిగి పెద్దవై, పండ్లు కాయడానికి సమయం పడుతుంది. అలాగే తగిన కాలం వచ్చినప్పుడే పూర్వ పుణ్యాల వల్ల ప్రతిఫలం లభిస్తుంది. కాబట్టి ఎప్పుడూ పుణ్యకార్యాలు చేస్తూ ఉండాలి. వాటి వల్ల ఫలితం భవిష్యత్తులో తప్పకుండా ఉంటుంది.

# సమతుల్యత సాధించాలంటే...

భూమికి అక్షం ఉంటుంది. భూమి చలనం దాని మీద ఆధారపడి జరుగుతుంది. అదే విధంగా మానవుడిని సమతుల్య స్థితిలో ఉంచే అక్షం (ఇరుసు)... సూక్ష్మ నాడీ వ్యవస్థలో అంతర్గతంగా ఉన్న సుషుమ్నా నాడి. ఇదే మనకు ఆధారం. ఇది మనలో మధ్యస్థంగా ఉండే నాడి. ఎవరిలో సుషుమ్నా నాడి సరైన రీతిలో ఉండదో... వారి శరీరంలోని వివిధ చక్రాలలో సమస్యలు, ఇబ్బందులు ఏర్పడతాయి.భూమికి అక్షం ఉంటుంది. భూమి చలనం దాని మీద ఆధారపడి జరుగుతుంది. అదే విధంగా మానవుడిని సమతుల్య స్థితిలో ఉంచే అక్షం (ఇరుసు)... సూక్ష్మ నాడీ వ్యవస్థలో అంతర్గతంగా ఉన్న సుషుమ్నా నాడి. ఇదే మనకు ఆధారం. ఇది మనలో మధ్యస్థంగా ఉండే నాడి. ఎవరిలో సుషుమ్నా నాడి సరైన రీతిలో ఉండదో... వారి శరీరంలోని వివిధ చక్రాలలో సమస్యలు, ఇబ్బందులు ఏర్పడతాయి. ఈ ఇరుసు పరిధిని దాటి కుడి పార్శ్వం వైపు మొగ్గినప్పుడు... వ్యక్తి తన అహంకారంతో సమస్యలను సృష్టించుకుంటాడు. ఎడమ ఎడమ పార్శ్వం వైపు మొగ్గు చూపినప్పుడు.. తన వినాశనాన్ని కొని తెచ్చుకుంటాడు. సుషుమ్నా నాడిలో ప్రవహిస్తున్న శక్తి... ముప్పావు వంతు చుట్టుకున్న కాగితంలా ఉంటుంది. దాని లోపలే బ్రహ్మనాడి ఉంటుంది. ఈ బ్రహ్మనాడి మామూలుగా అయితే చాలా సన్నగా.. వెంట్రుక వాసిలో ఉంటుంది. అటువంటి సన్నని బ్రహ్మనాడిలోంచి ఇంకా సన్నటి పోగులా ఉండే కుండలినీ శక్తి ఊర్ధ్వముఖంగా పయనిస్తుంది. ఈ పోగు బాగా సన్నగా ఉన్నవారు పైకి చూడడానికి గంభీరంగా, ధైర్యంగా తెలివైనవారుగా, మంచివారుగా కనిపిస్తారు. కానీ అంతర్గతంగా ఆధ్యాత్మికమైన లోతు ఉండదు. ఏ వ్యక్తయినా ఆధ్యాత్మికంగా లోతులకు వెళ్ళగలిగినప్పుడు... అతని బ్రహ్మనాడి విశాలం అవుతుంది. దానిలో ప్రయాణించే కుండలినీ పోగులు కూడా వెడల్పుగానే ఉంటాయి. ఆధ్యాత్మికమైన లోతు ఉన్నవారికి వైఖరి చాలా సుందరంగా, మనోహరంగా ఉంటుంది. వారు అందరికీ ఆనందాన్ని పంచుతారు.కాబట్టి మన సుషుమ్నా నాడిని దృఢంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఈ స్థితిని సాధించడానికి భక్తి శ్రద్ధలే అనువైన మార్గం. ముందు మీ జీవితం మీద మీకు శ్రద్ధ ఉండాలి. ''ఈ జీవితంతో నేను ఏం చేస్తున్నాను? నేను జీవితాన్ని ఎలా వృథా చేస్తున్నాను? ఎందుకు వృథా చేస్తున్నాను? నా జీవితానికి పరమార్థం ఉండాలి కదా! ఆ పరమార్థాన్ని నేను నెరవేరుస్తున్నానా?'' అనే ప్రశ్నలు మీరు వేసుకోవాలి. అప్పుడు మీ అహంకారంతో పోరాటం చేయడం చాలా సులువని మీరు అర్థమవుతుంది. ఎప్పుడయితే చిత్తం అంతర్గతంగా ప్రయాణం ప్రారంభిస్తుందో... అప్పుడు బ్రహ్మనాడి విస్తరించడం మొదలవుతుంది. ఆ తరువాత ఎలాంటి పరిస్థితులలోనైనా, ఎటువంటి స్థితిలోనైనా, ఎటువంటి జీవన విధానంలోనైనా మీరు సౌకర్యంగా ఉండేలా చేస్తుంది. కుండలినీ జాగృతి ద్వారా ఆత్మ సాక్షాత్కారం పొంది సహజయోగ సాధన చేస్తున్నవారు ఈ స్థితిని సాధించగలరనీ, నిరంతర ధ్యాన సాధన ద్వారా ఈ స్థితిని సుస్థిరపరుచుకోగలరని శ్రీమాతాజీ నిర్మలాదేవి పలు సందర్భాలలో స్పష్టం చేశారు.




# మనసు ఏం చేస్తోందో గమనిస్తున్నారా?



మనస్సుకు మరో ధోరణి కూడా ఉంది. అది: ప్రతికూలతను అంటిపెట్టుకొని ఉండడం. మన జీవితంలో పది సందర్భాలు, సంఘటనల్లో ఒకటి ప్రతికూలంగా జరిగితే... అనుకూలంగా జరిగినవాటిని మరచిపోతాం. ఆ ఒక్క ప్రతికూలమైన దాని గురించే ఆలోచిస్తూ ఉంటాం.విద్యను, సమాచారాన్ని పొందడానికి మనకు ఎన్నో మార్గాలు ఉన్నాయి. పాఠశాలకు, కళాశాలకు, విశ్వవిద్యాలయానికి వెళ్ళడం ద్వారా, గురువుల ద్వారా విద్యను సంపాదించగలం. వార్తా పత్రికల ద్వారా ఇతర మాధ్యమాల ద్వారా సమాచారం తెలుసుకోగలం. పుస్తకాలను చదవడం ద్వారా విజ్ఞానాన్ని పొందగలం. ఇలా మనకు ఎన్నో మార్గాలు కనిపిస్తాయి. కానీ జ్ఞానం పొందాలంటే ఇలాంటి మార్గాల ద్వారా సాధ్యం కాదు. మన మనసులో ప్రస్తుతం ఏం జరుగుతోందో తెలుసుకోవడమే జ్ఞానం. కానీ మనసు గురించి అవగాహన చేసుకోవడానికి ఇతర మార్గాలేవీ దోహదపడవు.ప్రతి క్షణం మీ మనసు ఏం చేస్తోందో, అక్కడ ఏం జరుగుతోందో మీరు గమనించారా? తరువాత జరగబోయేది ఏమిటో అది ఆలోచిస్తూ ఉంటుంది. అది గతానికి, భవిష్యత్తుకు మధ్య ఊగిలాడుతూ ఉంటుంది. గతంలో జరిగిన దాని గురించి విచారంగా, లేదా కోపంగా ఉంటుంది. లేదా భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతుంది. మనస్సుకు మరో ధోరణి కూడా ఉంది. అది: ప్రతికూలతను అంటిపెట్టుకొని ఉండడం. మన జీవితంలో పది సందర్భాలు, సంఘటనల్లో ఒకటి ప్రతికూలంగా జరిగితే... అనుకూలంగా జరిగినవాటిని మరచిపోతాం. ఆ ఒక్క ప్రతికూలమైన దాని గురించే ఆలోచిస్తూ ఉంటాం. ఈ ధోరణిని మార్చుకోవడమే మీకు మీరు చేసుకోగలిగే పెద్ద సహాయం. ఈ ధోరణి గురించి అర్థం చేసుకోవడం వల్ల మీ జీవితం మరింత సహజంగా, మరింత సరళంగా మారుతుంది. అంతర్గతమైన వికాసం కలుగుతుంది. నిజానికి మనం పుట్టినప్పుడు ఎంతో అమాయకంగా ఉంటాం. పరిణతి చెందుతున్నకొద్దీ, తెలివైనవారిగా మారుతున్న కొద్దీ ఆ అమాయకత్వాన్ని కోల్పోతాం. చివరకు కఠినంగా మారుతాం. దానివల్ల జీవితంలో ఆనందం కోల్పోతాం. ఆ కాఠిన్యాన్ని విడిచిపెట్టండి. అందరిపట్ల, అన్నిటిపట్ల దయగా, ప్రేమగా ఉండండి. అప్పుడు జీవితం మరింత ఆనందదాయకంగా, మరింత సంతృప్తికరంగా, ఆసక్తికరంగా మారుతుంది. ఇదంతా మీ మనసును అవగాహన చేసుకున్నప్పుడు, జరుగుతుంది. అందుకోసం మనసు ఏం చేస్తోందో గమనించాలి. ప్రతికూలమైన విషయాల గురించి ఆలోచించడం మానేయాలి. సానుకూలమైన దృక్పథంతో జీవితాన్ని కొనసాగించాలి. అప్పుడు అంతా ఆనందమే!

# సకల విద్యాప్రదాయిని


సరస్వతీదేవిని 'జ్ఞానం దేహి స్మృతి దేహి విద్యాం విద్యాధి దేవతే ప్రతిష్ఠా, కవితాం దేహి శక్తిం శిష్య ప్రబోధితాకామ్' అని 'బ్రహ్మవైవర్త పురాణం' వర్ణించింది. ''విద్యాధిదేవత అయిన సరస్వతీ దేవి జ్ఞానాన్ని, జ్ఞాపకాన్ని ప్రసాదించే తల్లి. విద్యను, ప్రతిష్టను, కవితాశక్తిని ఆమె అనుగ్రహిస్తుంది.సర్వశక్తిమయి అయిన జగదంబను వాక్కు, బుద్ధి, జ్ఞానాల స్వరూపిణిగా భావన చేస్తే... ఆ రూపమే సరస్వతీదేవి. ఆమెను ఆరాధించే గొప్ప పర్వదినం మాఘ శుద్ధ పంచమి. దీనినే 'శ్రీ పంచమి' అని కూడా అంటారు. సరస్వతీదేవిని 'జ్ఞానం దేహి స్మృతి దేహి విద్యాం విద్యాధి దేవతే ప్రతిష్ఠా, కవితాం దేహి శక్తిం శిష్య ప్రబోధితాకామ్' అని 'బ్రహ్మవైవర్త పురాణం' వర్ణించింది. ''విద్యాధిదేవత అయిన సరస్వతీ దేవి జ్ఞానాన్ని, జ్ఞాపకాన్ని ప్రసాదించే తల్లి. విద్యను, ప్రతిష్టను, కవితాశక్తిని ఆమె అనుగ్రహిస్తుంది. శిష్యులను జ్ఞానవంతులుగా చేసే శక్తిని సమకూరుస్తుంది'' అని భావం.

ప్రాణశక్తి, జ్ఞాన శక్తి...

ప్రతిభ, మేధ, శ్రద్ధ, స్ఫురణ, సాహిత్య సంగీతాది కళా నైపుణ్యాలు సరస్వతీ గుణాలు. పూర్వం గురువులు 'సరస్వతీ నమస్తుభ్యం' అంటూ ప్రార్థన చేయించిన తరువాత విద్యార్థులకు బోధన ప్రారంభించేవారు. అక్షరాభ్యాసానికి ముందు సరస్వతిని పూజించి, పలక మీద బలపంతో శివ పంచాక్షరిని రాయించే ఆనవాయితీ ఉంది. బ్రహ్మదేవుడు సరస్వతిని ఆరాధించి, జ్ఞానాన్ని పొంది... సృష్టిని ఆరంభించాడని పురాణాలు చెబుతున్నాయి. వాణి, భారతి, వీణాపాణి, విద్యావాచస్పతి, వాగ్దేవి, బుద్ధిధాత్రి, ప్రజ్ఞ... ఇలా ఆమెకు సహస్రాధికంగా పేర్లు ఉన్నాయి. లౌకికమైన విద్యలకు, పారమార్థికమైన బ్రహ్మవిద్యకు అధినేత్రి సరస్వతి. భ్రమ, బుద్ధిమాంద్యం, మతిమరపు, వాక్కులో లోపాలు తదితరాలను సమూలంగా నశింపజేస్తుంది కాబట్టి 'నిశ్శేష జాడ్యాపహా' అని సరస్వతీదేవిని వర్ణించారు. వేదాల్లో సరస్వతీ సూక్తాలు ఉన్నాయి. ప్రాణ శక్తిగా, జ్ఞానశక్తిగా పూర్వులు సరస్వతిని ఆరాధించారు. 'యా బ్రహ్మాచ్యుత శంకరః ప్రభృతిభిః దేవై సదా పూజితా..' సరస్వతీ దేవిని సర్వ దేవతలూ పూజిస్తారు.

నాటి వ్యాసపురి... నేటి బాసర

పురాణ గ్రంథాల ప్రకారం... వాల్మీకి మహర్షి... సరస్వతిని ఉపాసించి రామాయణ మహా కావ్య రచన చేశాడు. ఆ బాటలోనే వ్యాస మునీంద్రుడు కూడా నడచి వేదవిభజన చేశాడు. పురాణాలను ఆవిష్కరించి, మహా భారత, భాగవత, బ్రహ్మసూత్రాది రచనలు చేసి... భారతీయ సంస్కృతికి, సనాతన ధర్మానికి ఆచార్యుడు అయ్యాడు. సరస్వతీ దేవిని సాక్షాత్కరించుకున్న వ్యాసుడు ఆ తల్లి ఆజ్ఞపై పరమ పావన గోదావరీ తీరంలోని వాసర క్షేత్రంలో ఆమెను సైకత మూర్తిగా ప్రతిష్ఠించాడు. ఆ రోజు మాఘ శుద్ధ పంచమి అనీ



'దేవీ భాగవతం' తదితర గ్రంథాలు పేర్కొంటున్నాయి వ్యాసపురిగా ప్రసిద్ధి చెందిన ఆ క్షేత్రం అనంతర కాలంలో 'బాసర'గా ప్రాచుర్యం పొందింది. సరస్వతీ కృపతోనే అపారమైన తత్త్వ విజ్ఞానాన్ని పొందానని చెప్పిన ఆది శంకరులు శృంగేరిలో శారదామాతను ప్రతిష్ఠించి, ఆరాధించారు. యాజ్ఞవల్క్యుడు గురు శాపం కారణంగా అభ్యసించిన విద్యలన్నిటినీ కోల్పోయాడు. సూర్యుడి సూచనల మేరకు సరస్వతిని ఉపాసించి ఆమె కరుణను పొందాడు. మళ్ళీ విద్వాంసుడయ్యాడు.మాఘ శుద్ధ పంచమి రోజున జన్మించిన సరస్వతీ దేవి తెలుపు వర్ణంలో వెలుగులీనుతూ ఉంటుంది. ఆమెకు ఇష్టమైన రంగు తెలుపు. తెల్లని పద్మం ఆమె పీఠం. హంస ఆమె వాహనం. తెల్లని పుష్పాలు ఆమెకు ఇష్టం. తెల్ల రంగు వస్త్రాలతో ఆమెను అలంకరించి, పూజించి, తెల్లని పాయసాన్ని నివేదిస్తే అనుగ్రహిస్తుందని పెద్దలు చెప్పారు. పుస్తక ధారిణి అయిన సరస్వతిని పుస్తక రూపంలోనూ పూజించవచ్చు. గాయత్రిగా, సావిత్రిగా, పరాశక్తిగా శ్రుతులు పేర్కొన్న సరస్వతిని శ్రీపంచమినాడు భక్తితో అర్చిస్తే సర్వ శుభాలు చేకూరుతాయనేది పెద్దల మాట.

### టీయూడబ్ల్యూజే నకిరేకల్ నియోజకవర్గ

## ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎన్నిక

– అధ్యక్ష కార్యదర్శులుగా కొల్లోజు శ్రీకాంత్, గూడపూరి లవ కుశ ఎన్నిక





**చిట్యాల మే 17(సాక్ష్యం న్యూస్)** టీయూడబ్ల్యూజే (హెచ్-143) అనుబంధ సంఘం తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ నకిరేకల్ నియోజకవర్గం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు టియుడబ్ల్యూజే నియోజకవర్గ ఇన్చార్జి కొమ్ము యాదగిరి ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా కొల్లోజు శ్రీకాంత్ (మహా న్యూస్), ఉపాధ్యక్షులు మరాగొని శ్రవణ్ (ఈటీవీ),బంటు రమేష్(మహా న్యూస్),ప్రధాన కార్యదర్శి గూడపూరి లవ కుశ (ఏఎన్ఎన్ న్యూస్),కార్యదర్శులు బండారు చంద్రశేఖర్ (ప్రైమ్ 9),కందుల వెంకట్ (సుమన్ టీవీ),కోశాధికారి దోరపల్లి శంకర్ (టీ న్యూస్), సంయుక్త కార్యదర్శులు అంతటి నాగరాజు (భారత్ టుడ),కదిరి కదిరి వీరేందర్(ఎస్ టీవీ),ప్రచార కార్యదర్శులు గునుగుంట్ల లింగస్వామి(న్యూస్ లైన్),బోస్కొ వెంకట్ యాకూబ్(4సైట్ న్యూస్), కార్యవర్గ సభ్యులు సిరిశెట్టి సంతోష్ (99టివి ), కోమిడాల మహేందర్ రెడ్డి (ఐ న్యూస్),కొల్లోజు వెంకటేశ్వర్లు(బిగ్ టీవీ), సల్మెడ హరీష్( స్టార్ 9) గౌరవ సలహాదారుడు కందిమల్ల గోపాల్ రెడ్డి (దిశ న్యూస్) ఎనుకోవడం జరిగింది అనంతరము కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఎన్నికలకు సహకరించిన జిల్లా అధ్యక్షులు జయశంకర్, ప్రధాన కార్యదర్శి వీరస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు బుస శ్రీనివాస్,జిల్లా కార్యదర్శులు మూడ వేణు, చిరబోయిన మల్లేష్, పోగుల నగేష్, రామ సాయిలు, రహీం, శంకర్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో సంఘం అభివృద్ధికి కృషి చేస్తూ నకిరేకల్ నియోజకవర్గం లో విలేకరుల సమస్యలపై పోరాడుతామని తెలియజేశారు.

## వాహనాల ద్వారా శబ్ద కాలుష్యం కలిగిస్తే చట్టపరమైన చర్యలు

డిఎస్పి శ్రీధర్ రెడ్డి



**కోదాడ మే 17 (సాక్ష్యం)** వాహనాల ద్వారా శబ్ద కాలుష్యం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం యువకుల బుల్లెట్ వాహనాల ద్వారా 16 సైలెన్సర్ల ను కోదాడ లో పెద్ద కాలుష్యం చేస్తున్న బుల్లెట్ ద్విచక్ర వాహనాలను పట్టుకున్నారు. అనంతరం ఆ వాహనాల సైలెన్సర్లను పట్టణం లోని పోలీస్ స్టేషన్ ఎదురుగా తొలగించి రోడ్డు రోలర్ తో ధ్వంసం చేసి మాట్లాడారు. నిభందనలు అతిక్రమించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. యువకుల్లో పరివర్తన తెచ్చేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు.కాగా సైలెన్సర్లను ధ్వంసం చేస్తున్న సంఘటనను స్థానికులు ఉత్కంఠతో చూశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ శివశంకర్ నాయక్, పట్టణ ఎస్ఐ రంజిత్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు

– డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, పట్టణ సిఐ శివశంకర్








**కోదాడ మే 10 (సాక్ష్యం)** తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని కోదాడ పట్టణ సిఐ శివశంకర్ అన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల ప్రకారం కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్ లో పరిధిలో చేపట్టిన సోమవారం నుండి శనివారం వరకు స్పెషల్ డ్రైవ్ లో పట్టుబడ్డ మైనర్లు వారి తల్లిదండ్రులకు స్థానిక పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ చేశారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని 45 మంది మైనర్ వాహనదారులకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి మొదటి తప్పుగా భావించి ఒక్కొక్కరికి 1500 చొప్పున ఫైన్ వి దించినట్లు తెలిపారు.పిల్లలకు వాహనాలు ఇవ్వడం ప్రమాదం, రోడ్డు నిభందనలు, మోటారువాహన చట్టం ప్రకారం మైనర్స్ వాహనాలు నడపడం నిషేదం, మైనర్స్ డ్రైవింగ్ చేస్తూ ఒకసారి పట్టుబడితే వారికి 25 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం కుదరదు అని అన్నారు. మైనర్ పట్టుబడితే ఒక సంవత్సరం వరకు వెహికల్ రిజిస్ట్రేషన్ ఆగిపో ప్రమాదం ఉందన్నారు.రోడ్డు భద్రత ప్రమాదాల నివారణలో భాగంగా ప్రభుత్వాలు కఠిన చట్టాలను, నిబంధనలను రూపొందించాయి అన్నారు. డ్రైవింగ్ చేస్తూ మైనర్స్ ఒకసారి పట్టుబడితే వారి వివరాలను రవాణాశాఖవారికి పంపుతాం అని హెచ్చరించారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తు దొరికితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానులపై చర్యలు ఉంటాయి లైసెన్స్ సీజ్ చేయడం, భారీగా జరిమానా విధించడం, జైలుకు పంపడం జరుగుతుందిఅని. పట్టణ ఎస్ఐలు రంజిత్ రెడ్డి, సుధీర్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, ఏఎస్ఐలు షేక్ ఖయ్యూం, శ్రీనివాసులు, రమేష్ పాల్గొన్నారు

## ఈనెల 25న విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 9వ వార్షికోత్సవాలు



**చిట్యాల మే 17(సాక్ష్యం)**బీ విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 9 వ వార్షికోత్సవం ఈనెల 25న బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది అని తెలంగాణ నాలెడ్జ్ సెంటర్ రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. విశ్వకర్మ లీడర్,యంగ్ లీడర్ కేటగిరీలలో అవార్డులను ప్రధానం చేయనున్నారని అలాగే కవి విశ్వనాధుల పుష్పగిరి రచించిన గండదీపం పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ముఖ్యంగా లీడర్ అవార్డులు అందుకునే నాయకులు భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తారు దీనిలో ఎలాంటి సందేహం లేదని పేర్కొన్నారు దాదాపు ఇప్పటివరకు 14 రాష్ట్రాలలో 415 మంది విశ్వకర్మ ప్రతిభావంతులకు లీడర్లకు పురస్కారాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ బీసీ వెల్ఫేర్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మదనాచారి అలాగే ఎంతో మంది ప్రముఖులు పాల్గొంటు న్నారని అన్నారు ఈనెల 25న జరిగే విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 9వ వార్షికోత్సవానికి విశ్వబ్రాహ్మణుల అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

## వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ




**కోదాడ మే 17 (సాక్ష్యం)**౦వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ వాస్తవ్యులు జల్లా నాగేశ్వరరావు హేమలత వివాహ వార్షికోత్సవం సందర్భంగా ముకుందాపురం గ్రామంలోని ఇందిర అనాధ వృద్ధాశ్రమం లో మధ్యాహ్న అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు యస్ యస్ రావు మాట్లాడుతూ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాస రావు, సెక్రెటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, డిస్టిక్ ఇంచార్జ్ చల్లా లక్ష్మీ నరసయ్య, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇమ్మడి సతీష్ బాబు, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, అనాధాశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ అనంతగిరి మండల అధ్యక్షుడిగా చాపల శ్రీనివాసరావు





**కోదాడ మే 17 (సాక్ష్యం)** తెలుగుదేశం అనంతగిరి మండల%శీ% కమిటీ ఏర్పాటు గురించి కోదాడ పట్టణ పార్టీ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. బయ నారాయణ అధ్యక్షత వహించారు. ఎన్నికల పరిశీలన సూర్యాపేట ఇన్చార్జి మాజీ ఇంచార్జ్ రెడ్డి హాజరైనారు అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులుగా చాపల శ్రీనివాసరావు. ప్రధాన కార్యదర్శిగా కొత్త నరేష్ రెడ్డి ఉపాధ్యక్షులుగా ఏటుకూరు సురేష్ మండల్ తెలుగు యువత అధ్యక్షులుగా నెల్లూరు నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు. కొల్లు నరసయ్య. సాతులూరు గురవయ్య. నూతనంగా ఎన్నికైన కోదాడ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల శోభన్ బాబు. చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు కొల్లు సత్యనారాయణ. నడిగూడెం మండల పార్టీ అధ్యక్షులు గుండు నాగేశ్వరరావు. కోదాడ పట్టణ మాజీ అధ్యక్షులు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు. మాజీ మండల ప్రధాన కార్యదర్శి పల్లపునాగేశ్వరరావు. సోమపొంగ సహదేవ్. బూర్గడ థామస్.కిలారు తిరుమలరావు. నెల్లూరు ప్రభాకర్ రావు అయినాల పూర్ణచంద్రరావు. ఏపూరి కోటయ్య. చేకూరి నాగేష్. చల్లా రామారావు కొడారు రాధాకృష్ణ. భూక్య గోపి. ఆలేటి సైదులు. గింజుపల్లి జగన్. రెడ్డెబోయిన ఉపేందర్.అనిల్ గోల్తాండ. బట్ట కోటయ్య. నల్లాని గోపి నెల్లూరు శివ నెల్లూరు విజయ్ జరుగుల భాస్కర్ బండారి నాగేష్. జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

## సిపిఐ మండల కార్యదర్శిగా ఎండి అక్బర్





**చిట్యాల మే 17(సాక్ష్యం)** చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో శుక్రవారం నాడు సిపిఐ ఏడవ మహాసభలు నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలో చిట్యాల మండల సిపిఐ కార్యదర్శిగా ఎండి అక్బర్,సహాయ కార్యదర్శిగా జిల్లా సత్యం తోపాటు 13 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగి శ్రవణ్ కుమార్ ప్రకటనలో తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గ్రామ శాఖ కమిటీలు వేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని అలాగే ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.

### బూతు మాటలతో జగ్గారెడ్డి పై

## చిందేసిన ముదిరాజ్ నాయకులు




**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ :** బిజెపి పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ పట్ల కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఇటీవల చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ముదిరాజ్ మహాసభ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు యాసాద నర్సింగ్ ముదిరాజ్ బూతు మాటలతో విరుచుకుపడ్డారు శనివారం ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో ఆయన మీడియాతో మాట్లాడుతు ముదిరాజ్ బిడ్డ ఈటెల రాజేందర్ ను విమర్శిస్తే ఊరుకునేది ప్రసక్తి లేదని, ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఖబర్దార్ అని జగ్గారెడ్డి ని తీవ్రకంఠంతో హెచ్చరించారు. ఎవరిది గంజాయి తాగిన ముఖము ప్రజలందరికీ తెలుసునని, గడ్డం పెంచి అసహ్యంగా కనిపించే జగ్గారెడ్డి ఈటెలనూ విమర్శించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. అనడు టిఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ కూడా ఈటల రాజేందర్ ను అవమానపరిచారని కానీ ఈటెల ఏనాడు ఎదురుగా జవాబు ఇవ్వలేదని ఆయన అన్నారు. ఉన్నతమైన విలువలు గల ఈటలను జగ్గారెడ్డి విమర్శించడం ద్వారా జగ్గారెడ్డి స్థాయి ఏమిటో ప్రజలకు అర్థమైందని అన్నారు.పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కూడాఈటెల రాజేందర్ మీద చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి వస్తుందని, అప్పుడు ఈటల రాజేందర్ స్థాయి నీ ఎవరు అందుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన జిల్లా అధ్యక్షుడు మందుల బాలు, తదితరులు పాల్గొన్నారు

### పేదింటి గిరిజన ఆడపడుచు వివాహానికి

## పుస్తె మట్టెలు అందజేయించిన ఆపద్బాంధవుడు!

పబ్బ మహేష్ గుప్తా !!



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని భీమ్లా తండా గ్రామపంచాయతీ పరిధిలోని తౌర్య తండా లో జరుపూల పంతు పద్మ దంపతుల కూతురి వివాహానికి శివంపేట్ తాజా మాజీ జెడ్పిటిసి , ప్రముఖ సంఘ సేవకులు పబ్బ మహేష్ గుప్తా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు ఆధ్వర్యంలో తండావాసుల సమక్షంలో పుస్తె మట్టెలు అందజేశారు . అడిగిన వెంటనే పుస్తె మట్టెలు అందజేసిన పబ్బ మహేష్ గుప్తా గారికి జరుపుల పంతు పద్మ దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ జరుకుల భాస్కర్, శ్రీనివాస్ ,విజేష్ ,కిషన్, రవి విట్టల్ , కేతావత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్



**అల్వాల్ సర్కిల్ మే 17 (సాక్ష్యం న్యూస్)** మల్కాజ్గిరి నియోజకవర్గం అల్వాల్ డివిజన్లోని రాంనగర్ కాలనీలో ని పార్కులో జరుగుతున్న పనులను అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఇ.ఇ. శ్రీకాంత్, డి.ఇ. ప్రశాంత్, ఏ.ఇ. అరుణ్, సాజిద్ తో కలిసి పార్కు స్థలంలో పార్కు చుట్టూ నిర్మిస్తున్న కాంపౌండ్ వాళ్ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సుబ్రహ్మణ్యం, రాజశేఖర్, రాఘవరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతిలో మిల్లర్లు జాప్యం చేయకూడదు

**ఖానాపురం మే 17( సాక్ష్యం న్యూస్ ) :** ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం దిగుమతిలో మిల్లర్లు జాప్యం చేయకూడదని సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ సంధ్యరాణి ,డిసీఎస్ ఓ క్రిష్ణయ్య లు తెలిపారు. ఖానాపురం మండల కేంద్రంలోని శ్రీనివాస రైస్ మిల్లు ను శనివారం సివిల్ సప్లయ్ అధికారుల బృందం సందర్శించింది. ఈసందర్భంగా ధాన్యం దిగుమతిలో ఏమైన ఇబ్బందులు పెడుతున్నారా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం దిగుమతిలో ఏలాంటి కొర్రిలు పెట్టిన అధికారులకు ఫిర్యాదు చేయవచ్చునని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, కొనుగోలు కేంద్రాలలో సరిపడా గన్ని బ్యాగులు, టార్పాలిన్ లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సెంటర్ నిర్వహకులకు సూచించారు. ధాన్యం కొనుగోళ్లు, రవాణా చేయు సందర్భంలో కేంద్రాల నిర్వహకులు సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్స్,హాప్రతి ఒక్కరూ అప్రమత్తతతో ఉండాలన్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డీసీఓ**

హాసబ్ మార్కెట్ ఖానాపురం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హావాతావరణ మార్పు దృష్ట్యా అకాల వర్షాలు సంభవించే అవకాశం ఉ



డీసీఓ నీరజ పరిశీలించారు. ఈసందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వహిస్తున్న రిజిష్టర్ లను పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా గన్ని బ్యాగులు, టార్పాలిన్ లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, న్నందున కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ అధికారులు డీటీ సంధ్యరాణి ,స్వామి , రవి సీనియర్ ఇన్స్పెక్టర్హమనోహర్ సోసైటీ సీఈఓ ఆంజనేయులు, రాజు వినయ్ ,వీరేశ్ రైతులు పాల్గొన్నారు.



## రాష్ట్ర తాజా మాజీ మంత్రులకు ఆహ్వాన పత్రిక అందజేత!

### గురు పీఠం ఫౌండర్ చైర్మన్ జి, శివకుమార్ గౌడ్!





**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం మరియు శ్రీ దత్తాత్రేయ దేవాలయం లో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి రావలసిందిగా తాజా మాజీ రాష్ట్ర మంత్రులకు ఆహ్వాన పత్రికను గురు పీఠం పౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ రాష్ట్ర మంత్రులకుతన్నీరు హరీష్ రావు కు మరియు శ్రీనివాస్ గౌడ్ కు నివాసంలో నర్సాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు సునిత లక్ష్మారెడ్డి మరియు మాజీ అటవి శాఖ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి తో కలసి శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ శ్రీ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ ట్రస్టు సభ్యులు బారాస. శివంపేట మండల అధ్యక్షులు శ్రీ రాజా రమణ గౌడ్ మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్ , మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ,గౌర్రె వెంకట్ రెడ్డి , మాజీ ఆత్మ కమిటీ కమిటీ చైర్మన్, రమాకాంత్ రెడ్డి మాజీ ఉపాధ్యక్షులు జూన్ 5వ తారీఖు రోజు జరిగే శ్రీ దత్తాత్రేయ మహా స్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా ప్రాణ ప్రతిష్ట పూజ ఆహ్వాన పత్రికను అందజేసి ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి రావాల్సిందిగా హరీష్ రావు ను మరియు శ్రీనివాస్ గౌడ్ ను ఆహ్వానించారు. తెలంగాణ తాజా మాజీ రాష్ట్ర మంత్రులు హరీష్ రావు మరియు శ్రీనివాస్ గౌడ్ స్పందిస్తు తప్పకుండా వస్తామని చెప్పారు అని గురు పీఠం ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ అన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వాములకు బిక్ష కార్యక్రమం నిర్వహించిన జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ చైర్మన్



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ చైర్మన్ దుసరి ధనలక్ష్మి శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం రోజున జనగామ జిల్లా14 వార్డు అంబేద్కర్ నగర్ ప్రాంతంలో హనుమాన్ స్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా దుసరి ధనలక్ష్మి శ్రీకాంత్ గారు మాట్లాడుతూ సమస్త ప్రజల ఆరోగ్యం, పిల్లలు, యువత భవిష్యత్ అభివృద్ధి కోసం, వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రార్థనలు నిర్వహించారు..14 వార్డ్ ప్రాంతం శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండాలనే ఆశయంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని శ్రీ మతి ధనలక్ష్మి శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భవిష్యత్తులో ప్రకృతి పరిరక్షణ,విద్య, ఆరోగ్యం వంటి అంశాలపై మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టే లక్ష్యంతో సొసైటీ పని చేస్తోందన్నారు.

## మల్లికార్జున నగర్‌లో రోడ్లను శుభ్రపరచిన మున్సిపల్ సిబ్బంది



**మల్కాజిగిరి మే 17 (సాక్ష్యం న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గం లోని గౌతమ్ నగర్ 141 డివిజన్ మల్లికార్జున్ నగర్ వెనుక వైపు రైల్వే ట్రాక్ లైన్ లో చెత్త చెదారం పాముల బెడతా తో కాలనీవాసులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మల్కాజిగిరి ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, బి బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది కాలనీలో చెత్తాచెదారం తొలగించి పరిశుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ వైనాల ప్రవీణ్ కుమార్, మైనార్టీ నాయకులు ఎండి ఫరీద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విజయలక్ష్మి, సాయి, విక్కి, కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## అరెస్ట్‌ల వెనక కుట్ర కోణం

### – అక్రమ అరెస్టులకు భయపడేది లేదు – మాజీమంత్రి అంబటి రాంబాబు హెచ్చరిక

**గుంటూరు,మే17(సాక్ష్యం):** ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ వెనుక రాజకీయ కుట్ర కోణం ఉం.. అక్రమ అరెస్టులకు అదరం, బెదరం అని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.. శనివారం గుంటూరులో మీడియాతో మాట్లాడిన ఆయన.. మరికొద్ది రోజుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడా కావస్తుం.. కూటమి ఏడా పాలనలో అక్రమ అరెస్టులు తప్ప ఏమీ లేదు అని దుయ్యబట్టారు.. రాజకీయ నాయకుల అరెస్టులే కాకుండా ఐపీఎస్ అధికారులపై కూడా అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు.. వైఎస్ జగన్ హయాంలో పని చేశారని ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిని అరెస్ట్ చేశారన్న ఆయన.. చంద్రబాబుకు నీచపు రాజకీయాలు కొత్త ఏమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీతో జతకట్టి జగన్ ను అక్రమ కేసులతో జైలులో పెట్టి ఇబ్బంది పెట్టారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదు. న్యాయస్థానాల ద్వారా పోరాటం చేస్తాం అన్నారు.. ఏపీ స్కిల్ స్కాంలో చంద్రబాబు జైలుకు వెళ్లాడనే కోపంతో వైసీపీ నేతలను, వైసీపీ హయాంలో పని చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిస్తున్నారని ఆరోపించారు అంబటి రాంబాబు.. పులి మీద చంద్రబాబు, నారా లోకేష్ స్వారీ చేస్తున్నారు.. ఆ స్వారీ చేయటం ఆపగానే ఆ పులి ఇద్దరిని మింగేస్తుందని వ్యాఖ్యానించారు.. అమ్మ ఒడి వంటి పథకాలను ప్రజలు అడగకుండా చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడు.. అందుకే ఈ అక్రమ అరెస్ట్‌లు అంటూ ఆరోపణలు గుప్పించారు.

## శ్రీ వరిసాగుపై చైతన్యం రావాలి

### రైతులు అవగాహన పెంచుకోవాలి

**గుంటూరు,మే17(సాక్ష్యం):** శ్రీ వరిసాగు యాజమాన్య పద్ధతులపై రైతులుఅవగాహన పెంచుకోవాలని పలువురు వ్యవసాయ వేత్తలు తెలిపారు. శ్రీవరి సాగు నారు నాటడం, విత్తనాలు ఎద జల్లడం రెండు విధాలుగా చేసుకోవచ్చన్నారు. నీటి యాజమన్య పద్ధతులే ప్రధానం అన్నారు. తక్కువ నీటితో ఎక్కువ ప్రయోజనం శ్రీ వరిసాగు విధానంగా వివరించారు. నత్రజని చాలా తక్కువ మోతాదులో వాడాలని, సేంద్రియ ఎరువులనే వినియోగించాలన్నారు. డెల్టా ప్రాంతంలో నీటి ఎద్దడి తక్కువగా ఉన్నందున, తక్కువ నీటిని వినియోగిస్తూ ఎక్కువ విస్తీర్ణంలో శ్రీ వరిసాగు ద్వారా అధిక గుబడులు సాధించ వచ్చన్నారు. ఈతరహాలో బళ్ళారిలో ఎకరాకు 66బస్తాల దిగుబడి సాధించగా, దుగ్గిరాల మండలం చిలువూరులో 48బస్తాలు, బుర్రిపాలెం రైతు 44బస్తాలు దిగుబడులు సాధించినట్లు వివరించారు. రైతు ప్రయోజనాలకు అనుగుణంగా నూతన వ్యవసాయ పద్ధతుల పట్ల అవగాహన కార్యక్రమాల ఏర్పాటు చేయడం పట్ల, రైతులు నిర్వాహకులను అభినందించారు. నీటి యాజమాన్య పద్ధతులు, సేంద్రియ ఎరువుల వాడకం, వరినాటే సమయంలో మొక్కకు, మొక్కకు మధ్య నిర్దేశించిన దూరం అమలు చేయడం వంటి మెళకువలు పాటించడం ద్వారా శ్రీ వరిసాగులో అధిక దిగుబడులు సాధించొచ్చని వివరించారు. రైతు వ్యవసాయ ప్రయోజనాలకు అద్దంపడుతూ, శ్రీ వరిసాగుకు, ఎన్ఆర్ఐ పి-003-రవి రకం విత్తనం వినియోగించాలని, నేల చదునుగా ఉండాలన్నారు. పొలంలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వరి నాట్ల విషయంలో ఒకమొక్క నాటాలని, మొక్కల మధ్య నిర్దేశించిన దూరం పాటించాలన్నారు.

## ఈనెల 22 నుండి 29 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు సాఫీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



**మహబూబ్ నగర్ మే17(సాక్ష్యం):** ఈనెల 22 నుండి 29 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను సాఫీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 22 నుండి 29 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు, ఉదయం 9 నుండి 12 వరకు మొదటి సంవత్సరం పరీక్షలు. మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు రెండవ సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు . 22వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు సెకండ్ లాంగ్వేజ్ పేపర్ 1 ఉంటుందని, మధ్యాహ్నం లాంగ్వేజ్ పేపర్ 2, 23న ఇంగ్లీష్ పేపర్ వన్, మధ్యాహ్నం ఇంగ్లీష్ పేపర్ 2, 24న ఉదయం మొదటి పేపర్ మ్యాథమెటిక్స్. బాటని. పొలిటికల్ సైన్స్. మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ బాటని,పొలిటికల్ సైన్స్ పేపర్ టు ఉంటాయని, 25న మ్యాథమెటిక్స్ పేపర్ వన్ బి, జువాలజీ పేపర్ వన్, హిస్టరీ పేపర్ వన్ ,మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ పేపర్ 2 బి, జువాలజీ పేపర్ 2, హిస్టరీ పేపర్ టు, 26న ఉదయం ఫిజిక్స్ పేపర్ వన్, ఎకనామిక్స్ పేపర్ వన్, మధ్యాహ్నం ఫిజిక్స్ పేపర్ టు, ఎకనామిక్స్ పేపర్ టు ఉంటాయని ,27న కెమిస్ట్రీ పేపర్ 1 ,కామర్స్ పేపర్ వన్, మధ్యాహ్నం కెమిస్ట్రీ పేపర్ 2 ,కామర్స్ పేపర్ టు, 28న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ వన్, బ్రిడ్జి కోర్స్ మాథ్స్ పేపర్ వన్ ఉంటాయని, మధ్యాహ్నం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ టు, బ్రిడ్జి కోర్సు మాథ్స్ పేపర్ టు ఉంటాయని, 29 మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ వన్ ,జాగ్రఫీ పేపర్ వన్ ,మధ్యాహ్నం మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ టు, జాగ్రఫీ పేపర్ 2 లు ఉంటాయని తెలిపారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు గాను మొత్తం 19 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. మొదటి సంవత్సరం 5787 మంది,రెండవ సంవత్సరం 3282 మంది మొత్తం 9069 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో పరీక్ష సమయం లో విద్యుత్ అంతరాయం లేకుండా టి. జి.ఎస్. పి.డి.సి.ఎల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఫస్ట్ ఎయిడ్ మెడికల్ సేవలు,అవసరమైన మందులు అందించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద నర్స్, ఏ.ఎన్.ఎం.,ఆశా వర్కర్ లను నియమించి, ఓ.అర్.ఎస్.పాకెట్ లు అందు బాటులో ఉంచాలని,స్టాండ్ బై అంబులెన్స్ ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్యం,త్రాగు నీరు ఏర్పాటు చేయాలని మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ, ,జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ అమలు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని మహబూబ్నగర్ అర్బన్ నవాబుపేట కోయిల్ కొండ దేవరకద్ర అడ్డాకల్ మహమ్మదాబాద్ జడ్చర్ల,తహశీల్దార్ లను ఆదేశించారు. విద్యార్థులు సకాలం లో పరీక్ష కేంద్రాలకు చేరుకొనుటకు అర్.టి.సి.అధికారులు బస్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద పరీక్షలు ప్రశ్న పత్రాలు రవాణా చేయుటకు,స్టోరేజి పాయింట్ వద్ద పోలీస్ శాఖ బంధో బస్తు ఏర్పాటు చేయాలని సూచించారు ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 3 నుండి 6 వరకు ఉదయం 9 నుండి 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు నాలుగు రోజులపాటు నిర్వహించనున్నట్లు డిఐఈఓ పేర్కొన్నారు . మొదటి సంవత్సరం ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ జూన్ 9న, అలాగే 10వ తేదీ రెండు రోజులు ఉంటుందని చెప్పారు. ఎన్విరాన్మెంటల్ ఎగ్జామినేషన్ జూన్ 11న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని ,ఎథిక్స్ హ్యూమన్ వాల్యూస్ ఎగ్జామినేషన్ జూన్ 12న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి వరకు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులకు మాత్రం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,డి. ఐ. ఈ. ఓ కౌసర్ జహాన్,నగర పాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ పై కేసు పెట్టడం సరైన పద్ధతి కాదు

**నారాయణపేట జిల్లా మే17(సాక్ష్యం):** రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీహార్ లోని ప్రాంతంలో అంబేద్కర్ దళిత హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను




తెలుసుకోవటానికి వెళ్లె ప్రయత్నం చేస్తే ఆయను అడ్డుకొని రాహుల్ గాంధీ పైన కేసు నమోదు చేయడం జరిగింది. దీనిని నిరశిస్తూ కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండల కేంద్రంలో బీజేపీ నియంతపలనపై నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మద్దూరు యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరేష్ యాదవ్ ముఖ్యనాయకులు కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి శ్రీను,జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు, కొడంగల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ కొడంగల్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు జూనియర్ కృష్ణం రాజ్ శివపటేల్ గారు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పుణ్యస్థలాల నుండి తెచ్చిన పవిత్రమైన జలాలతో జలాధివాసం!



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట్ మండల కేంద్రంలోని గూడూరు గ్రామం శ్రీ గురు పీఠంలో జూన్ 3 నా జరిగే శ్రీ గణేశ సహిత శ్రీ దత్తాత్రేయ మహాస్వామి, శ్రీ శ్రీపాద వల్లభులు, శ్రీ నృసింహ సరస్వతి, శ్రీ మాణిక్య ప్రభు, శ్రీ అక్కలకోట స్వామి సమర్థ, శ్రీ సాయినాథ మహారాజ్ వారికి జులాదివాసం జరపడానికి కాకినాడ యానం నుంచి సముద్ర జలాలను,మానస సరోవరం నుంచి తెచ్చిన జలాలు, మంత్రాలయం నుంచి తుంగభద్ర జలాలను, బీచుపల్లి నుంచి కృష్ణా నది జలాలను, బాసర నుంచి గోదావరి జలాలను, కుంభమేళాలనుంచి తెచ్చిన మహా కుంభమేళా పరమ పవిత్రమైన జలాలతో జలాధివాసము నిర్వహించ బడును, అరుదైన అతి పవిత్రమైన జలాలను తలపై చల్లుకుంటే సర్వదోషాలు హరిస్తాయి, కావున భక్తులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని పునీతులు అవుతారని ఆ దివ్య గురు మూర్తుల కరుణ మీ పై వర్షిస్తుందని సవినయంగా మనవి చేస్తున్నామని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ తెలియజేశారు .

## హచ్చు తండాలో 25 కేవి ట్రాన్స్ఫార్మర్ చోరి






**సాక్ష్యం న్యూస్ మే 17 తొర్రూర్ ప్రతినిధి** తొర్రూర్ మండలం హచ్చు తండాలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను గూగులోతు రాందాన్ వ్యవసాయ క్షేత్రంలో తన సొంత ఖర్చుతో వేయించుకున్నాడు. ఆ ట్రాన్స్ఫార్మర్ ను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసి వాటిలోని రాగి తీగలను చోరీ చేశారు. చోరీకి గురైన రాగి తీగలు, ఇతర వస్తువుల విలువ సుమారు 50 వేల రూపాయల వరకు ఉంటుందని సమాచారం. ఇది గమనించిన గుగులో రాందాన్, గ్రామస్తులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి విద్యుత్ శాఖ ఏఈ కి సమాచారం ఇచ్చారు. గతంలో కూడా ఇదే తరహాలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి రాగి తీగలను చోరీ చేయడం జరిగిందని తెలిపారు. ఇదిలా ఉండగా రైతులు తమ స్వంత డబ్బులను జమ చేసి మరమ్మతులు చేయించుకున్నామని నిందితులు ట్రాన్స్ఫార్మర్లను మాత్రమే టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడుతూ ఇంతవరకు పట్టుబడకపోవడంపై రైతులు ఆవేదన చెందుతున్నారు. తక్షణమే ఇటువంటి వాటిపై తగు చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

## ఖేడ్ నియోజకవర్గంలో జిల్లా వైద్యాధికారి సుడిగాలి పర్యటన





**నారాయణఖేడ్ మే 17 ( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ నియోజకవర్గం లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రి దేవి శనివారం సుడిగాలి పర్యటన చేశారు. సిర్గాపూర్ మండలంలోని రూప్లా నాయక్ తాండ ను ఆకస్మికంగా సందర్శించి తండావాసులతో వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎవరికి చికెన్ గున్యా, డెంగ్యూ వ్యాధి రాలేదని వైరల్ ఫీవర్ ఉన్నట్లు తెలిపారు. రక్తం నమూనాలను, నీటి ని ల్యాబ్ టెస్టులకు పంపినట్లు తెలిపారు. అనంతరం నారాయణఖేడ్ పట్టణంలో మీడియాతో మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను స్క్రీనింగ్ టెస్ట్ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 30 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరు ఈ టెస్టులను చేయించుకోవాలని తెలిపారు. హైపర్ టెన్షన్ ఉన్నవారికి అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం మందులను అందజేస్తామన్నారు. అలాగే ప్రైవేటు దయాగ్నొస్టిక్, స్కానింగ్ సెంటర్లలో రోగులకు అన్ని రకాల వసతులను కల్పించాలని తెలిపారు. మొదటి అంతస్తులు ఉంటే అనుమతులు ఇవ్వమన్నారు. ఒకవేళ మొదటి అంతస్తులు ఉంటే రోగులకు వీల్ చైర్, లిఫ్ట్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. అనుమతులకు అప్లై చేసుకున్న వారి సెంటర్లను తనిఖీలు చేసి అనంతరం అనుమతులను ఇస్తామన్నారు.

## తిరుపతి గంగమ్మ జాతరకు అరుదైన గుర్తింపు

### పాఠ్యాంశంగా చేర్చిన తమిళనాడు ప్రభుత్వం

**తిరుపతి,మే17(సాక్ష్యం):** రాయలసీమలో సుప్రసిద్ధ జాతరగా పేరొంన తిరుపతి తాతయ్యగుంట 'గంగమ్మ జాతర'కు అరుదైన గౌరవం దక్కిం. పాఠ్య పుస్తకాలలో జాతరను పాఠ్యాంశంగా తమిళనాడు ప్రభుత్వం పెడుతోం. పదో తరగతి తెలుగు రీడర్‌లో గంగ జాతర పాఠ్యాంశం ఉంటుం. ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ పేట శ్రీనివాసులు రెడ్డి రాసిన గంగ జాతరను తమిళనాడు సర్కార్ పాఠ్యాంశంగా ముద్రించిం. జానపద సాహిత్యాన్ని ఆదరించిన తమిళనాడు ప్రభుత్వానికి రచయిత పేటశ్రీ ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ 2023లో ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గంగమ్మ తల్లి జాతరకు దాదాపు తొమ్మి శతాబ్దాల గొప్ప చరిత్ర ఉం. గంగమ్మను శ్రీ వేంకటేశ్వర స్వామి చెల్లెలుగా భావిస్తారు. శ్రీవారికి స్వయాన చెల్లెలుగా టీ-టీ-డీ నుంచి గంగమ్మ సారె అందుకుంటోం. సనాతన సంప్రదాయాలు, సంస్కృతిని అనుసరిస్తూ జాతరలో రోజుకో వేషం ధరిస్తూ ఏడు రోజుల పాటు- భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. దుష్టుల నుంచి స్త్రీలను కాపాడటానికి స్వయానా అమ్మవారు వివిధ వేషాలతో సాక్షాత్కరించిందన్న విశ్వాసంతో భక్తులు మొక్కులు చెల్లించుకొంటు-న్నారు. మాతంగి వేషంలో మగవారు మహిళల దుస్తులతో నృత్యం చేస్తూ.. అమ్మవారిని దర్శించుకోవడం జాతరలో ప్రత్యేక ఆకర్షణ. ప్రతి ఏడాది చైత్రమాసం చివరి వారంలో ఏడు రోజుల పాటు- జాతర జరుగుతుంది.

## రక్తనిధి నిల్వలో నిర్లక్ష్యం తగదు

### ప్రోత్సాహంతో పాటు కేంద్రాలను పెంచాలి

**విజయవాడ,మే17(సాక్ష్యం):** సురక్షితమైన రక్తం అందుబాటులో ఉండేలా చూడడానికి, జిల్లాకొక ప్రభుత్వ రక్త ని కేంద్రం స్థాయి పెంచడం ద్వారా నాణ్యమైన సేవలంంచాలని సిఫార్సు చేసినా ఫలితం లేకుండా పోయిం. ఇప్పటి వరకు జిల్లాలో అలాంటి రక్త నిధుల ఏర్పాటు అంతంతమాత్రంగానే ఉన్నాయి. రక్తం సేకరించిన తేదీ, దాతపేరు, చిరునామా, వయస్సు, బరువు, హిమోగ్లోబిన్ శాతం, రక్తం గ్రూపు మొదలైన అంశాలను సూచిస్తూ రక్తదాతల రిజిస్టర్‌ను రక్త నిధి కేంద్రాలు నిర్వహించాలి. ఆరోగ్యంగా ఉండి రక్తదానానికి ఒప్పుకున్న దాత నుంచి మాత్రమే రక్తం సేకరించినట్టు సంచులపై సూచికలు అతికించాలి. అంతేకాక నిర్ణీత ప్రమాణాలు లేని రక్త నిల్వలను నాశనం చేసేందుకు, రక్తమార్పిడి ద్వారా అంటురోగాలు ప్రబలకుండా చూసేందుకు ఇ దోహద పడుతుం. దీనివల్ల రోగులకు అనుకూలంకాని రక్తం ఇచ్చే ప్రమాదం ఉండదు. జిల్లాలోని రక్త నిధి కేంద్రాలను కలుపుకుని రక్త నిధులన్నింటిలోనూ సేకరించిన రక్తపు యూనిట్లు-, నిర్ణీత గడువులోగా ఉపయోగించకపోవడం వల్ల పడేయాల్సి వస్తోందని ఆడిట్ అధ్యయనంలో తేలిం. రక్తానికి బదులు కచ్చితం గా అవసరమైన భాగాలను మాత్రమే ఉపయోగించడం వల్ల రక్తాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవడం అవసరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పష్టం చేసింది.

# అందరి దృష్టి కోహ్లీపైనే..




ఐపీఎల్ శనివారం పునః ప్రారంభంకానుంది. చిన్నస్వామి వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ జరగనుంది. అయితే టెస్టు ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పిన తర్వాత విరాట్ కోహ్లీ తొలిసారి బరిలో దిగనుండడం వల్ల అందరి దృష్టి అతడిపైనే నెలకొంది. దీంతో విరాట్‌ను అభినందించేందుకు అభిమానులు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.సాధారణంగా ఐపీఎల్ అంటే స్టేడియం అంతా రంగురంగుల జెర్సీలతో నిండిపోతుంది. కానీ, చిన్నస్వామిలో శనివారం రాత్రి కాస్త డిఫరెంట్ వాతావరణం కనిపించే ఛాన్స్ ఉంది. విరాట్ టెస్టులకు వీడ్కోలు పలికిన నేపథ్యంలో ఆర్సీబీ అభిమానులంతా టెస్టు జెర్సీ (తెల్లని జెర్సీ)లతో కింగ్‌కు ఘనంగా స్వాగతం పలకాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు తగ్గట్లగానే స్టేడియం బయట కూడా విరాట్ టెస్టు జెర్సీలనే అమ్ముతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఈ ఐపీల్ సీజన్‌లో విరాట్ నిలకడగా రాణిస్తున్నాడు. ఇప్పటికే 11మ్యాచ్‌లలో 68.13 యావరేజ్‌తో 505 పరుగులు చేశాడు. దీంతో ప్రస్తుత ఐపీఎల్ టోర్నీలో అత్యధిక పరుగులు బాదిన లిస్ట్‌లో నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇందులో 8 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఐపీఎల్‌లో ఇప్పటివరకు ఏ ఇతర బ్యాటర్ కూడా ఐపీఎల్‌లో ఇన్నిసార్లు ఈ ఫీట్ సాధించలేదు. ఈ లిస్ట్‌లో వార్నర్ (7), కేఎల్ రాహుల్ (6), ధావన్ (5) వరుసగా ఉన్నారు. ఈ సీజన్‌లో ఆర్సీబీ నిలకడగా రాణిస్తుంది. ప్రస్తుతం ఆడిన 11 మ్యాచ్‌ల్లో 8 విజయాలతో పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది. లీగ్‌లో మరో మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇందులో ఒక్కటి నెగ్గినా ప్లేఆఫ్స్‌కు ఈజీగా వెళ్లిపోతుంది. 17ఏళ్లలో ఒక్కసారి కూడా టైటిల్ గెలవని ఆర్సీబీ , ఈసారి పక్కా ఛాంపియన్‌గా నిలవడమే లక్ష్యంగా పెట్టుకుంది.

## టాప్-2 స్థానాల కోసం పెరిగిన పోటీ

భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తతల కారణంగా వారంపాటు నిలిచిపోయిన ఐపీఎల్ 2025 తిరిగి ప్రారంభం కానుంది. శనివారం రాత్రి బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%), కోల్‌కతా నైట్ రైడర్స్ (%ఖఖ=%) మధ్య జరిగే మ్యాచ్‌తో ఐపీఎల్ సీజన్ రీస్టార్ట్ అవుతుంది. లీగ్ దశలో మరో 13 మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి, ప్లేఆఫ్ పోటీ రసవత్తరంగా మారింది. ఇప్పటివరకూ సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%) జట్లు ఇంటిదారి పట్టాయి. ఏడు జట్లు ఇంకా ప్లే ఆఫ్ రేసులో ఉన్నాయి. ఈ దశలో ఒక్క మ్యాచ్ ఓటమి కూడా ప్లే ఆఫ్ అవకాశాలను దెబ్బతీయవచ్చు. ప్లేఆఫ్ స్థానం కన్ఫామ్ అవుతుందనుకున్న జట్లు ఇప్పుడు టాప్-2 స్థానాల కోసం ప్రయత్నిస్తున్నాయి. ప్లే ఆఫ్స్ చేరిన జట్లలో తొలి 2 స్థానాల్లో నిలిచిన జట్లకు ఓ మ్యాచ్ ఓడినా, మరో అవకాశం లభిస్తుంది. దాంతో ఫైనల్‌కు చేరుకోవడానికి రెండు అవకాశాలను అందిస్తుంది. గుజరాత్ టైటాన్స్ ప్రస్తుతం 11 మ్యాచ్‌లలో 8 విజయాలు సాధించి 16 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. ప్లేఆఫ్ బెర్త్ కన్ఫామ్ చేసుకోవడానికి ఒక విజయం దూరంలో ఉంది. ఆర్సీబీ కూడా 16 పాయింట్లతో ఉంది, రెండు జట్లు టాప్-2 స్థానం కోసం స్ట్రాంగ్ కంటెండర్లుగా ఉన్నాయి.శ్రేయస్ అయ్యర్ సారథ్యం వహిస్తున్న పంజాబ్ కింగ్స్ 11 మ్యాచ్‌లలో 7 విజయాలు ఓ మ్యాచ్ రద్దుతో 15 పాయింట్లతో మూడవ స్థానంలో ఉంది. టాప్-2లోకి రావడానికి పంజాబ్ మిగిలిన మ్యాచ్‌లన్నీ గెలవాలి. లేకపోతే గుజరాత్ లేదా ఆర్సీబీ ఓ మ్యాచ్ ఓడిపోవాలి. 4వ స్థానంలో ఉన్న ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్ రేసులో నిలవాలంటే మిగిలిన రెండు మ్యాచ్‌లలో గెలవాలి. ఢిల్లీ క్యాపిటల్స్ కూడా రేసులో ఉంది. కానీ వారు టాప్-2లోకి రావడానికి మిగిలిన 3 మ్యాచ్‌లను గెలవాలి. మెరుగైన రన్ రేట్ సాధించక తప్పదు. ఈ సీజన్‌లో కోల్‌కతా ఇప్పటివరకు 12 మ్యాచ్‌లు ఆడి, 5 గెలిచింది, 6 ఓడింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. కేకేఆర్ ఖాతాలో ప్రస్తుతం 13 పాయింట్లు ఉన్నాయి. లీగ్ దశ మ్యాచ్‌లు నేడు ఆర్సీబీతో, మే 25న ఎస్ఆర్‌హెచ్‌తో మ్యాచ్ మిగిలి ఉన్నాయి. ఈ మ్యాచ్ నెగ్గితే కేకేఆర్ 15 పాయింట్లకు చేరి ప్లే ఆఫ్ రేసులో ఇంకా ఉంటుంది. ఒకవేళ మ్యాచ్ ఓడినా, వర్షం పడి రద్దయినా కేకేఆర్ ఇంటిదారి పట్టనుంది.

## నీరజ్ చోప్రా ఖాతాలో మరో రికార్డ్

### 90 మీటర్ల మార్క్‌ను అధిగమించిన నీరజ్

భారత స్టార్ జావెలిన్ త్రో ప్లేయర్ నీరజ్ చోప్రా మరో సరికొత్త హిస్టరీ క్రియేట్ చేశాడు. తొలిసారి తన కెరీర్ లోనే 90 మీటర్ల మార్క్‌ను అధిగమించాడు. ఖతార్ వేదికగా జరుగుతున్న దోహా డైమండ్ లీగ్ లో ఈ ఘనత సాధించాడు నీరజ్. నీరజ్ కెరీర్‌లో ఇది అత్యుత్తమ త్రో. అంతకుముందు, టోక్యో ఒలింపిక్స్‌లో నీరజ్ చోప్రా బంగారు పతకం గెలుచుకున్నప్పుడు కూడా అతను 90 మీటర్లు త్రో వేయలేకపోయాడు.నీరజ్ కెరీర్‌లో అత్యుత్తమ త్రో 2022 స్టాక్‌హోమ్ డైమండ్ లీగ్‌లో అతను చేసిన 89.94 మీటర్లు. ఐదు రౌండ్లు ముగిసిన తర్వాత కూడా నీరజ్ చోప్రా రెండవ స్థానంలో నిలిచాడు.డైమండ్ లీగ్ దోహా లెగ్‌లో జర్మనీకి చెందిన జూలియన్ వెబర్ నంబర్ వన్ స్థానంలో నిలిచాడు. ఐదవ ప్రయత్నంలో అతను 91.06 మీటర్లు విసిరాడు.రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత నీరజ్ మొదట విసిరాడు. అతను తన మొదటి ప్రయత్నంలోనే 88.44 మీటర్లు విసిరాడు. అతని ప్రత్యర్థి అండర్సన్ పీటర్స్ మొదటి ప్రయత్నంలోనే 85.64 మీటర్లు విసిరగా, జూలియన్ వెబర్ 83.82 మీటర్లు, జూలియస్ యెగో 68.81 మీటర్లు విసిరారు. అదే సమయంలో, మరో భారతీయ జావెలిన్ త్రోయర్ కిషోర్ జెనా మొదటి ప్రయత్నంలోనే 68.07 మీటర్లు విసిరాడు.నీరజ్ చోప్రా జావెలిన్ త్రోలో 90 మీటర్లు విసిరిన ప్రపంచంలో 25వ ఆటగాడిగా.. ఆసియాలో మూడవ ఆటగాడిగా నిలిచాడు. రెండు ఒలింపిక్ పతకాలు గెలుచుకున్న నీరజ్ చోప్రా ప్రస్తుత కోచ్, చెక్ రిపబ్లిక్‌కు చెందిన జాన్ జెలెంజీ, 90 మీటర్ల కంటే ఎక్కువ విసిరిన జావెలిన్ త్రోయర్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. జావెలిన్ త్రోలో 90 మీటర్లు విసిరిన ఇతర ఆసియా అథ్లెట్లు ఒలింపిక్ ఛాంపియన్ అర్షద్ నదీమ్ (92.97) (పాకిస్తాన్) చావో సన్ చెంగ్ (91.36) మాత్రమే. 90 ప్లస్ మీటర్లు విసిరి నీరజ్ రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు.

## నీరజ్ చోప్రాను అభినందించిన ప్రధాని మోడీ




దోహా డైమండ్ లీగ్‌లో భారత 'గోల్డెన్ బాయ్' నీరజ్ చోప్రా శుక్రవారం తొలిసారిగా జావెలిన్‌ను 90 మీటర్లకు మించి విసిరి చరిత్ర సృష్టించాడు. ఫైనల్‌లో తన మూడో ప్రయత్నంలో జావెలిన్‌ను 90.23 మీటర్లు విసిరి తన వ్యక్తిగత రికార్డును మెరుగుపరుచుకున్నాడు. అంతకు ముందు నీరజ్ చోప్రా జూన్ 30, 2022న స్టాక్‌హోం డైమండ్ లీగ్‌లో 89.94 మీటర్లు విసిరాడు. అయినా నీరజ్ చోప్రా రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. జర్మనీ క్రీడాకారుడు జులియన్ వెబర్ తన చివరి ప్రయత్నంలో 91.06 మీటర్లు విసిరి మొదటి స్థానంలో నిలిచాడు. దోహా డైమండ్ లీగ్‌లో నీరజ్ చోప్రా అద్భుతమైన ప్రదర్శనను కనబరిచినందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఆయనను ప్రశంసించారు. నీరజ్ చోప్రాను అభినందిస్తూ ఎక్స్ వేదికగా ఇలా రాసుకొచ్చారు. "గొప్ప విజయం! దోహా డైమండ్ లీగ్ 2025లో 90 మీటర్ల మార్కును అధిగమించిన తన వ్యక్తిగత అత్యుత్తమ త్రోను సాధించినందుకు నీరజ్ చోప్రాకు అభినందనలు. ఇది అతని అవిశ్రాంత అంకితభావం, క్రమశిక్షణ, అభిరుచి ఫలితం. నీరజ్ ప్రదర్శనతో భారత్ గర్విస్తోంది. " అని ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసించారు.

## ప్రతిభ ఉన్నవాళ్లకు ఎప్పుడూ ప్రోత్సాహం ఉంటుంది

2025 ఐపీఎల్ పునః ప్రారంభానికి అంతా సిద్ధమైంది. శనివారం చిన్నస్వామి వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. అయితే మిగిలిన టోర్నమెంట్ కోసం ఫారిన్ ప్లేయర్లు ఎవరెవరు అందుబాటులో ఉండనున్నారో అనే దానిపై ఇప్పుడిప్పుడే స్పష్టత వస్తోంది. ఇప్పటికే పలువురు భారత్‌లో ల్యాండ్ అవ్వగా, మరికొందరు ట్రావెలింగ్‌లో ఉన్నారు. ఇంకొందరు రావడం లేదని తేల్చి చెప్పేశారు. ఈ




నేపథ్యంలో పంజాబ్ కింగ్స్ సోషల్ మీడియాలో షేర్ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది.మిగిలిన టోర్నీకి ఫారిన్ ప్లేయర్లు లేకపోతే ఎలా? అంటూ కొందరు సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతున్నారు. ఓవర్సీస్ ప్లేయర్లు ఉంటే మజా వస్తుందని కామెంట్ చేస్తున్నారు. అయితే అటువంటి పోస్ట్‌లకు పంజాబ్ కింగ్స్ అదిరే రిప్లై ఇస్తూ ఓ వీడియో పోస్ట్ చేసింది. 'ప్రతిభ ఉన్నవాళ్లకు ఎప్పుడూ ప్రోత్సాహం ఉంటుంది' అని క్యాప్షన్ రాసుకొచ్చింది. ఇద్దరు యువకులు ఫారిన్ ప్లేయర్లు రిటర్న్ రావడం గురించి గాబరాగా మాట్లాడుకుంటారు. ఎవరెవరు వస్తున్నారు, ఎవరు రావడం లేదు అంటూ లెక్కలేస్తూ చర్చించుకుంటారు. ఈ క్రమంలోనే కొందరు క్రికెటర్ల పేర్లు తీసుకోని ఫలానా వాళ్లకు రిప్లేస్‌మెంట్ ఎవరు? టోర్నీ ముగిసేదాక ఉండేదెవరు? అని అంటుండగా మధ్యలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఎంట్రీ ఇస్తాడు. 'మీరు చెప్పిన ఫారిన్ ప్లేయర్లంతా టాలెంటెడ్ క్రికెటర్లే. కానీ, ఒక్కటి గుర్తుపెట్టుకోండి. ఇది ఇండియన్ ప్రీమియర్ లీగ్. అర్థమైందా?' అని వాళ్ల కన్ఫ్యూజన్‌కు ఫుల్ స్టాప్ పెడతాడు. అంటే ఫారిన్ ప్లేయర్లు వచ్చినా, రాకపోయినా ఐపీఎల్ టోర్నీ అనేది అస్సలు ఆగదు. వాళ్లపై ఆధారపడి టోర్నీ నిర్వహించడం లేదు అనే ఉద్దేశంలో అయ్యర్ అలా అన్నట్లు అర్థమవుతోంది. ఈ వీడియోను నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ఓవర్సీస్ ఆటగాళ్లు రాకపోతే, మన కుర్రాళ్లకు అవకాశం దక్కుతుందని కామెంట్ చేస్తున్నారు.కాగా, భారత్- పాకిస్థాన్ మధ్య ఇటీవల తలెత్తిన ఉద్రిక్తతల కారణంగా బీసీసీఐ మే 09న ఐపీఎల్‌ను వాయిదా వేసింది. ప్రస్తుతం వాతావరణం సద్దమణిగినందున టోర్నీని మళ్లీ మొదలు పెట్టనుంది. ఈ టోర్నీలో ఇంకా 17 (లీగ్, ప్లేఆఫ్స్ కలిపి) మ్యాచ్‌లు నిర్వహించాల్సి ఉంది.







## పిల్లలు ఫ్రీగా మ్యాచ్‌లను చూడొచ్చు..

ప్రస్తుత కాలంలో టెస్ట్ క్రికెట్ పట్ల క్రేజ్ తగ్గిపోతోంది. ఈ ఫార్మాట్‌ను ప్రోత్సహించడానికి అందరూ కొత్త వ్యూహాలను అవలంభిస్తున్నారు. అందుకే ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌కు ప్రైజ్ మనీని రెట్టింపు కంటే ఎక్కువ చేసింది. ఇంతలో ఓ క్రికెట్ బోర్డు టెస్ట్ మ్యాచ్‌ల సమయంలో పిల్లలకు ప్రవేశాన్ని ఉచితంగా కల్పించింది. ఈ కీలక నిర్ణయాన్ని వెస్టిండీస్ క్రికెట్ బోర్డు తీసుకుంది. వెస్టిండీస్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్న 3 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ సందర్భంగా స్టేడియంలోకి పిల్లలకు ప్రవేశం ఉచితం అని క్రికెట్ వెస్టిండీస్(%జఔ×%) వెల్లడించింది.వచ్చే నెలలో ప్రారంభమయ్యే 3 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో వెస్టిండీస్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగే మ్యాచ్‌ను చూడటానికి కరేబియన్‌లోని పిల్లలు ఒక్క పైసా కూడా ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. క్రికెట్ వెస్టిండీస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ క్రిస్ డెహ్రింగ్ ఈ విషయాన్ని వెల్లడించారు. బార్బడోస్‌లోని కెన్సింగ్టన్ ఓవల్, గ్రెనడాలోని గ్రెనడా నేషనల్ స్టేడియం, జమైకాలోని సబీనా పార్క్‌లలో జరగనున్న టెస్ట్ మ్యాచ్‌లకు పిల్లలకు ఉచిత ప్రవేశం కల్పించనున్నారు.

కెన్సింగ్టన్ ఓవల్‌లో 'వెస్టిండీస్ హోమ్-ఫుల్ ఆఫ్ ఎనర్జీ' ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించిన సందర్భంగా డెహ్రింగ్ మాట్లాడుతూ.. క్రికెట్ వెస్టిండీస్ కొత్త విధానంలో భాగంగా ఈ చొరవ ప్రారంభించబడిందని అన్నారు. ప్రతి బిడ్డకు టెస్ట్ క్రికెట్ ఆడటం అనేది మానవ హక్కు అని క్రికెట్ వెస్టిండీస్ తాము నమ్ముతున్నామన్నారు.

## ఆటగాళ్ల లభ్యతపై పలు ఫ్రాంచైజీల గుండెల్లో రైళ్లు

శనివారం నుంచి ఐపీఎల్ రీ స్టార్ట్ కానుండటంతో టోర్నీలో బరిలోకి దిగే ఆటగాళ్లపై స్పష్టత వస్తోంది. కొన్ని జట్లకు గుడ్ న్యూస్ లు ఎదురుకాగా, మరికొన్ని జట్లు మాత్రం షాక్ తిన్నాయి. ముఖ్యంగా రీ స్టార్ట్ తర్వాత జట్టు కూర్పు విషయంలో ఢిల్లీ క్యాపిటల్స్ తంటాలు పడుతోంది. ఆ జట్టు ప్రీమియర్ పేసర్ మిషెల్ స్టార్క్ సేవలు దూరం కానున్నాయి. తను ఈ సీజన్ లో బాగానే రాణించాడు. 11 మ్యాచ్ లు ఆడి 14 వికెట్లకు కొల్లగొట్టాడు. ఈ సీజన్ లో ఢిల్లీకి మరో మూడు మ్యాచ్ లు మిగిలి ఉండటంతో స్టార్క్ దూరం కావడం ఆ జట్టుకు శాపంగా మారనుంది. అలాగే వైస్ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ కూడా అందుబాటులోకి వచ్చే దానిపై స్పష్టత లేదు. అంతర్జాతీయంగా రిటైర్ అయినప్పటికీ, ఈ రీ స్టార్ట్ లో ఆడటం మాత్రం ఇప్పటివరకు సందేహాస్పదంగా ఉంది. అలాగే సౌతాఫ్రికా పేసర్ దోనేవాన్ ఫెరీరా మాత్రం ఈ సీజన్ లో ఆడటం లేదు. ఈ సీజన్ లో ఒకే ఒక్క మ్యాచ్ ఆడిన ఫెరీరా.. ఆ తర్వాత బరిలోకి దిగలేదు. తాజాగా టోర్నీకి దూరంగా ఉంటున్నట్లు ప్రకటించాడు ఇక ముంబై ఇండియన్స్ మాత్రం ఉత్సాహంగా ఉంది. వన్ డౌన్ బ్యాటర్ విల్ జాక్స్ రీ స్టార్ట్ కు అందుబాటులో ఉంటున్నాడు. ముంబై ఆడబోయే మిగతా రెండు మ్యాచ్ లకు తను అందుబాటులో ఉంటున్నట్లు తాజాగా సోషల్ మీడియాలో ప్రకటించాడు. తను భారత్ కు వస్తున్న విమాన టికెట్లను సైతం ప్రదర్శనకు ఉంచాడు. ఈ సీజన్




లో ముంబై సత్తా చాటడంలో జాక్స్ తన వంతు పాత్ర పోషించాడు. తనకు అప్పగించిన వన్ డౌన్ బ్యాటర్ పాత్రను చక్కగా పోషించాడు. అయితే లీగ్ మ్యాచ్ ల తర్వాత వెస్టిండీస్ తో వన్డే సిరీస్ కు తను స్వదేశం ఇంగ్లాండ్ కు వెళ్లిపోతాడు. దీంతో ప్లే ఆఫ్స్ కు అతని సేవలు అందుబాటులో ఉండవు. గుజరాత్ టైటాన్స్ కూడా ఇదే ఇబ్బంది పడుతోంది. నాకౌట్ కు జట్టు చేరితే జోస్ బట్లర్ సేవలు అందుబాటులో ఉండవు. పంజాబ్ కింగ్స్ జట్టుకు మేటి బ్యాటర్లు అయిన జోష్ ఇంగ్లీస్, ఆల్ రౌండర్ మార్కస్ స్టొయినిస్ కూడా అందుబాటులో ఉంటున్నారు. అయితే ఈనెల 18న జరిగే మ్యాచ్ కు మాత్రం వీరిద్దరూ అందుబాటులో ఉండటం లేదు.

ఇక ఈ సీజన్ లో ఇప్పటివరకు టాప్ -4లో వరుసగా గుజరాత్ టైటాన్స్, ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ ఉన్నాయి. ఈ నాలుగు జట్లకు ప్లే ఆఫ్ బెర్త్ సాధించే అవకాశముంది. ఇక ఢిల్లీ క్యాపిటల్స్, కోల్ కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ కు మాత్రమే చాలా లిమిటెడ్ గా ప్లే ఆఫ్ అవకాశాలు ఉన్నాయి. అయితే ఈ జట్లు ఒక్క పరాజయం పాలైనా నాకౌట్ అవకాశాలు గల్లంతు అవతాయి. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లు ఇప్పటికే నాకౌట్ రేసు నుంచి తప్పుకున్నాయి. సన్ రైజర్స్ కి మూడు మ్యాచ్ లు ఉండగా, రాజస్థాన్, చెన్నై మరో రెండు మ్యాచ్ లు ఆడుతాయి. ఈనెల రెండో వారాలో దాయాది పాకిస్థాన్ తో ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ కి తాత్కాలిక బ్రేక్ పడింది. ఇక శనివారం నుంచి కేకేఆర్, ఆర్సీబీ జట్ల మధ్య జరిగే మ్యాచ్ తో ఐపీఎల్ రీ స్టార్ట్ కానుంది.

## ముంబయిలో ఇకపై టికెట్లు ఎవరిని అడగాలో తెలుసు': మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్

ప్రతిష్ఠాత్మక వాంఖడే స్టేడియంలో ఓ స్టాండ్‌కు టీమ్ఇండియా స్టార్ రోహిత్ శర్మ పేరు పెట్టడంపై తోటి క్రికెటర్లు, మాజీలు అతడికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ రోహిత్‌కు అభినందనలు తెలిపాడు. రోహిత్ క్రికెట్‌లో సాధించిన విజయాలకు సరైన గుర్తింపు లభించిందని అన్నాడు. అలాగే ఇప్పట్నుంచి టికెట్లు ఎవరిని అడగాలో తనకు తెలుసు అంటూ సరదాగా పేర్కొన్నాడు.'హేయ్ రోహిత్ వాంఖడే స్టేడియంలోని ఈ స్టాండ్స్‌కు ఎన్నో సిక్స్‌లు పంపించావు. అందుకే స్టేడియంలో ఈ రోజు నీ పేరిట ఒక స్టాండ్ వచ్చింది. ప్రపంచంలో అత్యుత్తమ స్టేడియాల్లో వాంఖడే ఒకటి. ముంబయి జట్టు, టీమ్ఇండియాకు నువ్వు అందించిన సేవలకు ఇది నీకు దక్కిన రివార్డ్. ఈ గౌరవానికి నువ్వు







పూర్తి అర్హుడివి. ఇదే గ్రౌండ్‌లో మళ్లీ మళ్లీ ఆడాలని నువ్వు కోరుకుంటావు. నీకు, నీ కుటుంబ సభ్యులకు ఇవి అద్భుతమైన క్షణాలు. ఈ రోహిత్ శర్మ స్టాండ్‌లోకి నువ్వు మరెన్నో సిక్స్‌లు పంపించాలని కోరుకుంటున్నా' అని ద్రవిడ్ పేర్కొన్నాడు. ఇక చివర్లో ముంబయిలో తనకు ఎప్పుడైనా టికెట్లు కావాల్సి వస్తే ఎవరిని అడగాలో నాకు తెలుసంటూ అంటూ ద్రవిడ్ ఫన్నీగా అన్నాడు.

ఈ వీడియోను ముంబయి ఇండియన్స్ తమ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో షేర్ చేసింది. కాగా, శుక్రవారం వాంఖడే స్టేడియంలో ఓ స్టాండ్‌కు అధికారికంగా రోహిత్ శర్మ పేరు పెట్టారు. ముంబయి క్రికెట్ అసోసియేషన్ శుక్రవారం ఈ కార్యక్రమాన్ని గ్రాండ్‌గా నిర్వహించింది. ఈ ఈవెంట్‌కు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, రోహిత్ తల్లిదండ్రులు గురునాథ్‌శర్మ, పూర్ణిమ హాజరయ్యారు. సీఎం ఫడణవీస్‌తో కలిసి రోహిత్ తల్లిదండ్రులు ఈ స్టాండ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రోహిత్ తల్లిదండ్రులు, భార్య రితిక ఎమోషన్ అయ్యారు.మరోవైపు, తన పేరుతో ఓ స్టాండ్ ఉన్న స్టేడియంలో మ్యాచ్‌లు ఆడబోతుండడం ప్రత్యేక అనుభూతి అని రోహిత్ అన్నాడు. క్రికెట్ స్టేడియంలో తన పేరిట ఓ స్టాండ్ పెడతారని కలలో కూడా ఊహించలేదని రోహిత్ పేర్కొన్నాడు.



**మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ #Mega157 లో హీరోయిన్ గా నయనతార-స్పెషల్ వీడియో రిలీజ్**

మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి మోస్ట్ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్ #Mega157 త్వరలో సెట్స్ పైకి వెళ్లనుంది. క్రేజీ కాంబినేషన్ లో వస్తున్న ఈ చిత్రం అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ గా ఉంటుందని హామీ ఇస్తుంది, చాలా కాలం తర్వాత చిరంజీవి కంప్లీట్ హ్యుమరస్ రోల్ లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ తో కలిసి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీమతి అర్చన సమర్పణలో ఈ చిత్రం రూపొందనుంది.

మ్యాసీవ్ ఎంటర్ టైనర్స్ ని క్రియేట్ చేయడంలో, వినూత్నమైన ప్రమోషన్లను రూపొందించడంలో పేరుపొందిన అనిల్ రావిపూడి మరోసారి తన మార్క్ చూపించారు. సంక్రాంతికి వస్తున్నాం విజయంతో దర్శకుడు #Mega157 ప్రమోషన్స్ కు తన సిగ్నేచర్ టచ్, ఒరిజినాలిటీని తీసుకువస్తున్నారు. ఈరోజు, చిరంజీవికి జోడిగా నయనతారను హీరోయిన్ గా పరిచయం చేయడానికి అనిల్ రావిపూడి న్యూ వీడియోను రిలీజ్ చేశారు.

ఈ వీడియోలో నయనతార తన టీంతో తెలుగులో మాట్లాడటం, కారు ప్రయాణంలో చిరంజీవి క్లాసిక్ పాటలు వినడం, స్క్రిప్ట్‌ను చదవడం, చిరు ఐకానిక్ డైలాగ్‌లలో ఒకదాన్ని చెప్పడం ఆకట్టుకుంది. ఫైనల్ గా, అనిల్ రావిపూడి ఆమెతో కలిసి న్యూస్ ని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు.

సైరా నరసింహారెడ్డి, గాడ్‌ఫాదర్ తర్వాత చిరంజీవితో నయనతార మూడవసారి కలిసి పనిచేస్తున్న చిత్రం మెగా157. ఈ యూనిక్ ప్రోమోలో ఆమె కనిపించడం రావిపూడి క్రియేటివిటీకి నిదర్శనం. ఈ వీడియో నయనతార పాత్ర యొక్క హిలేరియస్ నేచర్ ని సూచిస్తుంది. నయనతార కోసం అనిల్ రావిపూడి ఒక అద్భుతమైన పాత్రను రాశారు, ఇది రిఫ్రెషింగ్‌గా, మెమరబుల్ గా ఉంటుంది. చిరంజీవి, నయనతారల ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ అవుతుంది.

అనౌన్స్ మెంట్ నుండి సాంకేతిక బృందాన్ని పరిచయం చేయడం, నయనతారను లీడ్ యాక్ట్రెస్‌గా ప్రకటించడం వరకు జరిగిన ప్రతి ప్రమోషన్ వినూత్నంగా, ఆకట్టుకునేలా సాగుతోంది.ఈ చిత్రానికి సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్. రైటర్స్ ఎస్ కృష్ణ, జి ఆది నారాయణ స్క్రిప్ట్‌పై వర్క్ చేస్తున్నారు, ఎస్ కృష్ణ కూడా ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా పనిచేస్తున్నారు. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్. ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదల కావడానికి టార్గెట్ గా పెట్టుకున్నారు. దర్శకుడు కొత్త ప్రమోషనల్ వీడియో ద్వారా "సంక్రాంతికి రఫ్ఫాడించేద్దాం"అని చెప్పడంతో మరోసారి కన్ ఫర్మ్ చేశారు.



## మధ్య ప్రదేశ్ షెడ్యూల్ పూర్తి చేసుకున్న సరికొత్త హారర్ థ్రిల్లర్ అమరావతికి ఆహ్వానం

ప్రజెంట్ హారర్ సినిమాల ట్రెండ్ నడుస్తోంది...మంచి కథాబలంతో తెరకెక్కిన హారర్, థ్రిల్లర్ చిత్రాలకు థియేటర్స్‌లోనే కాకుండా ఓటీటీల్లోనూ మంచి డిమాండ్ ఉంది. ఆ కోవలోనే ఉత్కంఠభరితమైన కథ, కథనంతో తెరకెక్కుతోన్న హారర్ థ్రిల్లర్ అమరావతికి ఆహ్వానం. శివ కంఠంనేని, ఎస్తర్, ధన్య బాలకృష్ణ, సుప్రిత, హరీష్ ప్రధాన పాత్రలతో తెరకెక్కుతోన్న ఈ మూవీలో సీనియర్ నటులు అశోక్ కుమార్, భద్రమ్, జెమిని సురేష్, నాగేంద్ర ప్రసాద్ కీలకపాత్రలు పోషించారు. టాలెంటెడ్ డైరెక్టర్ జివికె ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బేనర్‌పై కేఎస్ శంకర్‌రావు, ఆర్ వెంకటేశ్వర రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటికే ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలో షూటింగ్ పూర్తి చేసుకున్న చిత్ర యూనిట్ తాజాగా మధ్య ప్రదేశ్ షెడ్యూల్ కంప్లీట్ చేశారు. మధ్య ప్రదేశ్ చింద్వార జిల్లాలోని తామ్య హిల్స్, పాతాళ్ కోట్, బిజోరి, చిమ్‌తీపూర్ వంటి పలు అందమైన లొకేషన్స్‌లో దాదాపు 20 రోజుల పాటు చిత్రీకరణ జరిపారు. ఈ సందర్భంగా...

హీరో శివ కంఠంనేని మాట్లాడుతూ – అమరావతికి ఆహ్వానం టైటిల్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రజెంట్ ట్రెండ్‌ని దృష్టిలో పెట్టుకుని దర్శకుడు జీవీకే ఒక మంచి హారర్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. టెక్నికల్‌గా కూడా ఈ సినిమా చాలా బాగుంటుంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు లొకేషన్స్‌లో షూటింగ్ పూర్తి అయింది. తాజాగా మధ్య ప్రదేశ్‌లో చిత్రీకరణ పూర్తి చేశాం. ఔట్ పుట్ చాలా బాగా వచ్చింది`` అన్నారు

దర్శకుడు జివికె మాట్లాడుతూ – సరికొత్త హారర్ థ్రిల్లర్ కథాశంతో వస్తోన్న చిత్రం అమరావతికి ఆహ్వానం. వీ ఎఫ్ ఎక్స్‌కి కూడా మంచి ప్రాధాన్యత ఉంటుంది. జె ప్రభాకర్ రెడ్డి గారి విజువల్స్, హనుమాన్ ఫేమ్ సాయిబాబు తలారి ఎడిటింగ్ ఈ సినిమాకు ప్లస్ అవుతాయి. పద్మనాబ్ బరద్వాజ్ గారి సంగీతం, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ హారర్ మూడ్ ని క్యారీ చేస్తుంది. ఏపి, తెలంగాణ, మధ్య ప్రదేశ్ ఇలా మూడు రాష్ట్రాల్లో మేజర్ షెడ్యూల్స్ పూర్తి చేశాం అన్నారు.

చిత్ర నిర్మాతలు మాట్లాడుతూ – మధ్య ప్రదేశ్ షెడ్యూల్‌లో మాకు పూర్తి సహకారం అందించిన శ్రీ శీలంధర్ (IAS)గారికి, శ్రీ అజయ్ పాండే (SP) గారికి, శ్రీ ఎజి కుమార్ (DISTRICT CEO) గారికి మా ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.

## మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి 'ఏస్' తెలుగు హక్కుల్ని సొంతం చేసుకున్న శ్రీ పద్మిణి సినిమాస్



మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి చిత్రాలపై ఆడియెన్స్ దృష్టి ఎక్కువగా ఉంటుంది. విజయ్ సేతుపతి నుంచి సినిమా వస్తుందంటే అందులో మంచి కాన్సెప్ట్, ఎమోషనల్ కంటెంట్ ఉంటుందని అంతా ఫిక్స్ అవుతారు. అలాంటి విజయ్ సేతుపతి హీరోగా, రుక్మిణి వసంత్ హీరోయిన్ గా అరుముగ కుమార్ తెరకెక్కించిన చిత్రం 'ఏస్'. ఈ మూవీని 7CS ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద అరుముగ కుమార్ నిర్మించారు. ఈ మూవీ తెలుగు హక్కుల్ని శ్రీ పద్మిణి సినిమాస్ దక్కించుకుంది. శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ 'ఏస్' సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేయబోతున్నారు. విజయ్ సేతుపతి 'ఏస్' కోసం ప్రముఖ ప్రొడక్షన్ కంపెనీలు పోటీ పడినా కూడా మంచి రేటుకి శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ చేజిక్కించుకుంది. బి. శివ ప్రసాద్ దర్శక, నిర్మాణంలో ఇది వరకు 'రా రాజా' అనే సినిమా ఆడియెన్స్ ముందుకు వచ్చి మెప్పించిన సంగతి తెలిసిందే. విజయ్ సేతుపతి 'ఏస్' సినిమాను తమిళం, తెలుగు భాషల్లో మే 23న రిలీజ్ చేయబోతున్నారు. ఇక ఈ చిత్రానికి జస్టిన్ ప్రభాకరణ్ సంగీతాన్ని అందించగా.. సామ్ సీఎస్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌ను సమకూర్చారు.

### మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా మే 18న 'యమదొంగ' రీ రిలీజ్

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, మోహన్ బాబు, ప్రియమణి, మమత మోహన్‌దాస్ కాంబినేషన్‌లో వచ్చిన ఐకానిక్ సోషియో ఫాంటసీ 'యమదొంగ' బ్లాక్ బస్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా 'యమదొంగ' చిత్రాన్ని రీ రిలీజ్ చేయబోతోన్నారు. పుట్టిన రోజు మే 20 కాగా.. అంతకు ముందు నుంచే సంబరాలు ప్రారంభం అవ్వాలని మే 18వ తేదీన 'యమదొంగ' చిత్రాన్ని రీ రిలీజ్ చేయబోతోన్నారు.రీ రిలీజ్ కోసం టీం చాలానే కష్టపడింది. యమదొంగ 8Kలో స్కాన్ చేసి 4Kకి కుదించి మునుపెన్నడూ లేని విధంగా అద్భుతమైన దృశ్య అనుభవాన్ని కలిగించేలా రెడీ చేశారు. అభిమానులు ఇప్పుడు ఈ సినిమాటిక్ అద్భుతాన్ని మరింత నాణ్యతతో వీక్షించవచ్చు. ప్రస్తుతం ఉన్న టెక్నాలజీతో 'యమదొంగ' రీ రిలీజ్‌ను మరింత స్పెషల్‌గా మార్చారు. 'యమదొంగ' రీ రిలీజ్ సందడి సోషల్ మీడియాలో కనిపిస్తూనే ఉంది. రీ రిలీజ్‌లో భాగంగా ప్రధాన నటీమణులు ప్రియమణి, మమతా మోహన్‌దాస్ ఇటీవల తమ ఆలోచనలను, షూటింగ్ చేసిన రోజుల్ని తలుచుకుంటూ, ఆ జ్ఞాపకాలను పంచుకుంటూ వదిలిన వీడియోలు అందరినీ ఆకట్టుకున్నాయి. 'యమదొంగ' రీ రిలీజ్‌తో రాజమౌళి విజన్, ఎంఎం కీరవాణి సంగీతాన్ని మరోసారి తెరపై అందరూ వీక్షించనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 'యమదొంగ'ను భారీ ఎత్తున రీ రిలీజ్ చేస్తున్నారు.

## ప్రముఖ కమెడియన్ ప్రవీణ్ 'బకాసుర రెస్టారెంట్' ట్రైలర్ విడుదల

పలు విజయవంతమైన చిత్రాలతో మంచి నటుడిగా, కమెడియన్‌గా అందరికి సుపరిచితుడైన ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్', ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం ట్రైలర్‌ను శుక్రవారం విడుదల చేశారు మేకర్స్. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు మారుతి ముఖ్య అతిథిగా విచ్చేసి ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ "భకాసుర రెస్టారెంట్ త్వరలో మీ ముందుకు రాబోతుంది. మా ట్రైలర్ మారుతి గారి చేతుల మీదుగా విడుదల కావడం హ్యాపీగా ఉంది. ఆయన దర్శకత్వంలో వచ్చిన ప్రేమకథా చిత్రం నా కెరీర్ సెట్ కావడానికి ఎంతో ఉపయోగపడింది. ఈ రోజు మరోసారి ఆయన నా సినిమా ట్రైలర్‌కు రావడం ఆనందంగా ఉంది. ఆయనకు నా కృతజ్ఞతలు.' అన్నారు. మారుతి మాట్లాడుతూ " ఈ సినిమాకు టైటిల్‌తోనే విజయం సాధించారు. మంచి టైటిల్ పెట్టారు. సినిమా కూడా బాగుంటుందనే ఫీల్ కలుగుతుంది. మంచి టైటిల్ ఈ సినిమాకు పెట్టడంతో మంచి పాజిటివ్ వైబ్ ఉంది. చాలా రోజుల నుంచి ప్రవీణ్‌ను హీరోగా చూడాలనుకుంటున్నాను. ఈ రోజుకు కుదిరింది. డెఫినెట్‌గా ఈ సినిమా ప్రవీణ్ కెరీర్‌కు మరో మైలురాయిగా నిలుస్తుంది. తప్పకుండా ఈ సినిమా ఆడియన్స్ అందరికి నచ్చుతుందనే నమ్మకం ఉంది. ఈ సినిమా తప్పకుండా విజయం సాధించి ఈ సినిమా యూనిట్ అందరికి మంచి పేరు తీసుకరావాలని అని కోరుకుంటున్నాను' అన్నారు. నిర్మాత జనార్థన్ ఆచారి మాట్లాడుతూ " శివ ఈ లైన్ చెప్పగానే బాగా నచ్చింది. వెంటనే ఈ పాత్రకు ప్రవీణ్ అనుకున్నాం. పాత్రకు తగ్గ ఆర్టిస్టులు ఈ సినిమాకు కుదిరారు. ఆర్టిస్టులు అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. కేజీఎఫ్ గరుడ రామ్ పాత్ర అందరికి నచ్చుతుంది. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుంది' అన్నారు. దర్శకుడు ఎస్‌జే శివ మాట్లాడుతూ "మా చిత్రం ద్వారా బకాసుర రెస్టారెంట్ చిత్రంతో ప్రవీణ్‌ను హీరోగా పరిచయం చేయడం ఆనందంగా ఉంది. ఈ చిత్రం ఆయనకు బిగ్ సక్సెస్‌ను ఇస్తుంది. వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఇలాంటి కథతో ఇప్పటి వరకు తెలుగులో సినిమా రాలేదు. సినిమాలో ప్రతి పాత్ర ఎంతో బాగా డిజైన్ చేసుకున్నాం. మా టెక్నిషియన్స్ ఎంతో సపోర్ట్ చేశారు. తప్పకుండా చిత్రం అందర్ని అలరిస్తుందనే నమ్మకం వుంది' అన్నారు. వైవా హర్ష మాట్లాడుతూ " ఈ సినిమా అందరికి బెంచ్ మార్క్ ఫిల్మ్ అవుతుంది. దర్శకుడు ఎంతో అనుభవం ఉన్న దర్శకుడిలా సినిమాను హ్యాండిల్ చేశాడు. కుటుంబంతో కలిసి అందరూ చూడదగ్గ చిత్రమిది. ప్రవీణ్ ఈ సినిమాతో హీరోగా మారినందుకు హ్యాపీగా వుంది. ఇది ట్రెండింగ్ జానర్ అయిన హారర్ జోనర్ సినిమా కాబట్టి తప్పకుండా విజయం సాధిస్తుంది. అందరూ థియేటర్‌లో ఎంజాయ్ చేయల్సిన సినిమా ఇది' అన్నారు.



### బ్యూటిఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ' ఓ భామ అయ్యో రామ' నుంచి రామచంద్రుడే.. లిరికల్ సాంగ్ విడుదల

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. వేసవిలో ఈ చిత్రం థియేటర్‌లో సందడి చేయనుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టీజర్‌కు, పాటలకు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి 'రామచంద్రుడే' అంటూ కొనసాగే ఓ బ్యూటిఫుల్ పెళ్లి సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. హీరో, హీరోయిన్‌పై అందమైన విజువల్స్‌తో మోస్ట్ బ్యూటిఫుల్‌గా చిత్రీకరించిన ఈ పెళ్లి సాంగ్‌కు శ్రీ హర్ష ఈమని, పార్థు సన్నిధిరాజు సాహిత్యం అందించగా, టిప్పు అండ్ హరిణి టిప్పు ఈ సాంగ్‌ను పాడారు. రథన్ ఈ పాటకు ఎంతో ప్లెజెంట్ సంగీతాన్నిఅందించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ " ఈ పెళ్లి పాట తప్పకుండా అందరి హృదయాలకు హత్తుకుంటుంది. ఇప్పటి వరకు తెలుగు సినిమాల్లో వచ్చిన ఉత్తమమైన పెళ్లి పాటల్లో తప్పకుండా మా రామచంద్రుడే సాంగ్ కూడా ముందు వరుసలో ఉంటుంది..రథన్ ఈ లవ్‌స్టోరీకి చాలా మంచి సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలో ఉన్న ఆరుపాటలు వేటికవే అనే విధంగా బ్యూటిఫుల్‌గా ఉంటాయి. ముఖ్యంగా ఈ పెళ్లి పాట అందరికి ఎంతగానో నచ్చుతుంది అన్నారు. నిర్మాత హరీష్ మాట్లాడుతూ " ఈ సినిమా చేసిన నా టెక్నిషియన్స్, ఆర్టిస్టులు ఎంతో సపోర్ట్ చేసి మంచి ప్రొడక్ట్‌ను తీసుకొచ్చారు. బెస్ట్ క్వాలిటీ సినిమా ఇవ్వబోతున్నాం. పూర్తి ఎంటర్‌టైనింగ్‌గా రాబోతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకుంటుంది. తప్పకుండా నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉంది. త్వరలో విడుదల తేదిని ప్రకటిస్తాం' అన్నారు.





## భైరవం' అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ వున్న మంచి యాక్షన్ థ్రిల్లర్. ఆడియన్స్ ఖచ్చితంగా థ్రిల్ ఫీలౌతారు: డైరెక్టర్ విజయ్ కనకమేడల

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ హీరోలుగా నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం. విజయ్ కనకమేడల దర్శకత్వంలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై పెన్ స్టూడియోస్ అధినేత డా. జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్స్ గా అదితి శంకర్, ఆనంది, దివ్యా పిళ్ళై నటిస్తున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ ఈ సినిమాపై భారీ బజ్ క్రియేట్ చేశాయి. భైరవం ఈ సమ్మర్ బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా మే 30న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ విజయ్ కనకమేడల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**గరుడన్ కథని రిమేక్ చేయడానికి కారణం? ఒరిజినల్ కథకి తెలుగులో తీసుకొచ్చినప్పుడు ఎలాంటి మార్పులు చేశారు?**

– కథ కమర్షియల్ గా నాకు చాలా నచ్చింది. అలాగే ముగ్గురు హీరోలతో వర్క్ చేసే ఛాన్స్ కూడా ఉంది. అందుకే ఓకే చేశాను. ఒరిజినల్ లో ఉన్న ఆర్గానిక్ ఎమోషన్ ఇందులో వుంటుంది. క్యారెక్టరైజేషన్ ప్రజెంటేషన్ నా స్టైల్ లో ఉంటుంది. తెలుగు సినిమాకి కావాల్సిన కమర్షియల్ వాల్యూస్ అన్నీ ఉంటాయి. ఒరిజినల్ చూసిన వరకు కూడా డెఫినెట్ గా కొత్తగా ఉందని ఫీల్ అవుతారు. ఒరిజినల్ కంటే ఇది బావుందనే ఫీలింగ్ కలిగిస్తుంది. ఆడియన్స్ థ్రిల్ ఫీలౌతారు.

**బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మనోజ్ మంచు ఈ ముగ్గురితో కలిసి పనిచేయడం ఎలా అనిపించింది?**

–ఫస్ట్ ఈ కథ అనుకున్నప్పుడు సాయి గారిని ఫైనల్ చేసుకున్నాం. తర్వాత రోహిత్ గారిని మనోజ్ గారిని కలిసాం. ఇద్దరు ఒకే చెప్పారు. మనోజ్ గారు రోహిత్ గారు చాలా మంచి పర్ఫార్మర్స్. అలాగే వాళ్ళు స్క్రీన్ మీదకి వచ్చి కూడా కొంత గ్యాప్ వచ్చింది. ఒక మంచి యాక్టర్స్ నుంచి మంచి సినిమా వచ్చినప్పుడు డెఫినెట్ గా ఆడియన్స్ థియేటర్ కి వస్తారని నమ్మకం ఉంది.

–ఒరిజినల్ లో ఉన్న కాన్ఫ్లిక్ట్ ఎమోషన్స్ అన్నీ ఉంటాయి. అలాగే తెలుగు ఆడియన్స్ కి కావలసిన ఎమోషన్స్ వుంటాయి.

**ముగ్గురు హీరోలతో సెట్స్ లో వర్క్ చేయడం ఎలా అనిపించింది? చాలెంజింగ్ మూమెంట్ ఏమిటి?**

–బిగినింగ్ లో ముగ్గురు హీరోలను హ్యాండిల్ చేయడం కష్టమవుతుందేమో అనుకున్నాను. అయితే ఈ ముగ్గురు కూడా ఆఫ్ స్క్రీన్ చాలా మంచి ఫ్రెండ్స్. చాలా సపోర్ట్ చేశారు. 14 రోజులు పాటు ఫుల్ నైట్స్ వర్క్ చేసాం. దాదాపు 900 మంది సెట్స్ లో ఉండేవారు. అ అపోర్షన్ షూట్ చేయడం చాలెంజింగ్ గా అనిపించింది.

**అతిధి శంకర్ గురించి?**

–తను కార్తీతో చేసిన సినిమా చూశాను. పెర్ఫామెన్స్ నాకు చాలా నచ్చింది. ఇందులో కూడా సాయి శ్రీనివాస్ తో తనకి చాలా మంచి కెమిస్ట్రీ ఉంటుంది. తన క్యారెక్టర్ లో చాలా ఎనర్జీ ఉంటుంది. పర్ఫెక్ట్ గా చేసింది.

–నా గత సినిమాలతో పోల్చుకుంటే ఈ సినిమా ఇంకొంచెం జాయ్ ఫుల్ గా ఉంటుంది. ఇది ఫ్రెండ్స్ ఫ్యామిలీ మధ్య జరుగుతున్న డ్రామా. ఇందులో ఎంటర్టైన్మెంట్ ఎంత కావాలో అంతే పెట్టాం. ముగ్గురి క్యారెక్టర్లు అద్భుతంగా ఉంటాయి. మనోజ్ గారు సెట్స్ లో వుంటే చాలా జాయ్ ఫుల్ గా ఉంటుంది.

**శ్రీ చరణ్ మ్యూజిక్ గురించి?**

–శ్రీ చరణ్ తో నాకు ఇది రెండో సినిమా. తన పర్ఫెక్ట్ గా మ్యూజిక్ చేశాడు. చాలా మంచి ఆల్బమ్ ఇచ్చాడు. ఇప్పటికే రిలీజ్ చేసిన మూడు పాటలు కూడా చాలా పెద్ద హిట్ అయ్యాయి. మరో సాంగ్ 21న రిలీజ్ చేస్తున్నాం. చాలా కమర్షియల్ గా ఉంటది. బ్యాగ్రౌండ్ స్కోర్ చాలా అద్భుతంగా చేసాడు. రెగ్యులర్ సౌండ్ కాకుండా కొత్తగా ట్రై చేసాడు.

**మీకు చాలెంజింగ్ అనిపించే జానెర్ ఏది?**

–డ్రామా, యాక్షన్ థ్రిల్లర్స్ హారర్.. ఇవన్నీ ఈజీగా చేయొచ్చు కానీ కామెడీ మాత్రం చాలా కష్టం.

**ఈ సినిమాకి భైరవ అనే టైటిల్ పెట్టడానికి కారణం?**

–కథ నుంచి వచ్చిన టైటిల్ ఇది. సినిమాలో చిన్న డివోషనల్ టచింగ్ ఉంటుంది. ఒక గ్రామంలో ఒక గుడి ఉంటుంది. ఆ గుడికి క్షేత్రపాలకుడు భైరవుడు. ఆ భైరవుడి రూపం నుంచి సినిమాకి భైరవం అని టైటిల్ పెట్టాం.

**ఇందులో కనిపించిన టెంపుల్ రియల్ లోకేషనా?**

–ముందుగా మేము మైసూర్ లో రియల్ లొకేషన్ లో సూట్ చేయాలనుకున్నాను. కానీ కొన్ని కారణాల వల్ల కుదరలేదు. తర్వాత మా ప్రొడ్యూసర్ గారు సపోర్ట్ చేయడం వల్ల అల్యూమినియం ఫ్యాక్టరీలో ఒక భారీ సెట్ వేసి సూట్ చేసాము. చాలా అద్భుతంగా వచ్చింది.

**నెక్స్ట్ సినిమా ఏంటి?**

–కొన్ని స్క్రిప్ట్స్ ఉన్నాయి. ఇంకా ఏమీ అనుకోలేదు, భైరవం ఇచ్చే సక్సెస్ బట్టి నెక్స్ట్ ప్రాజెక్ట్ ఉంటుంది.

**ఎలాంటి కథలు సిద్ధం చేసుకున్నారు?**

–చిరంజీవి గారి కోసం ఒక కథని సిద్ధం చేసుకున్నా. అలాగే బాలకృష్ణ గారు, వెంకటేష్ గారి కోసం కూడా ఒక కథను సిద్ధం చేశాం. చిరంజీవి గారిని ఈ సినిమా గ్యాప్ లో ఒకసారి కలవడం జరిగింది. ఆయన టైం ఇస్తామని చెప్పారు.



# ఈ పుట్టిన రోజు నాకు చాలా ప్రత్యేకమైనది...

### 'డియర్ ఉమ' ఫేమ్ సుమయా రెడ్డి

తెలుగమ్మాయి హీరోయిన్‌గా, రచయితగా, నిర్మాతగా మొదటి చిత్రంతోనే మంచి గుర్తింపును సంపాదించడం అంటే మామూలు విషయం కాదు. కానీ అనంతపురం అమ్మాయి సుమయా రెడ్డి మాత్రం 'డియర్ ఉమ' అంటూ మొదటి ప్రాజెక్ట్‌తోనే హీరోయిన్‌గా, కథా రచయితగా, నిర్మాతగా ప్రశంసల్ని అందుకున్నారు. 'డియర్ ఉమ' చిత్రానికి థియేటర్లో ఎంత మంచి రెస్పాన్స్ దక్కిందో అందరికీ తెలిసిందే. వైద్య వ్యవస్థలోని లోపాల్ని ఎత్తి చూపుతూ తీసిన 'డియర్ ఉమ' సినిమా అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. ఇక హీరోయిన్‌గా తొలి చిత్రంతోనే సుమయా రెడ్డి అందరినీ మెప్పించారు. ఆమెలో మంచి రైటర్ ఉన్నారని ప్రశంసలు దక్కాయి. తాను నమ్మిన కథ కోసం నిర్మాతగా మారి సినిమాను తీసి సక్సెస్ కొట్టిన తెగువను అందరూ మెచ్చుకున్నారు. సుమయా రెడ్డి తన పుట్టిన రోజు (మే 18) వేడుకల్ని ఫ్యామిలీతో ఘనంగా జరుపుకున్నారు. ప్రస్తుతం ఆమె వరుస ప్రాజెక్టులతో ఆడియెన్స్ ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. సుమ చిత్రా ఆర్ట్స్ బ్యానర్‌లో కొన్ని చిత్రాలు, హీరోయిన్‌గా మరి కొన్ని ప్రాజెక్టుల్ని ఆమె ఆడియెన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నారు. త్వరలోనే అన్ని ప్రాజెక్టుల వివరాల్ని ప్రకటించనున్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756